www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

సోమవారం 7- 4 - 2025 | సంపుటి : 21 | సంచిక : 200 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

స్కూల్‌ను ఆకస్మికంగా పరిశీలించిన

## డిప్యూటీ సీఎం భట్టి

విద్యార్థినిలతో ప్రత్యేకంగా సమావేశం

భోజనం చేసిన డిప్యూటీ సీఎం



➤ 2వ పేజిలో..


**ప్రాజెక్ట్‌ను నిర్లక్ష్యం చేశారు**

2లో.

రామా...

# ఏంటీ ధీమా?

## ఆగని బూడిద ఓవర్ లోడ్



రాత్రి 7 గంటల ప్రాంతంలో నేషనల్ హైవేకు వెళ్తున్న ఓ అధిక లోడ్ లారీ

- **నేషనల్ హైవే లారీల బరితెగింపు**
- **అందరికీ మామూళ్లతో ఆరగింపు**
- **ఉన్నతాధికాల తీరుపై అనేక విమర్శలు**

**గోదావరిఖని, ఏప్రిల్ 6(నినాదం):** అవినీతి అక్రమార్కులు తమ కార్యకలాపాల విషయంలో పవిత్ర పండగలకు కూడా మినహాయింపివ్వటంలేదు. పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీకి చెందిన నేషనల్ హైవే బూడిద లారీల అక్రమ రవాణా విధ్వంసం మళ్లీ మొదలైంది. శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం అంతా పండుగ బిజీలో ఉంటే ఈ బూడిద రవాణాదారులు మాత్రం తమ అక్రమ దందాను మళ్లీ మొదలెట్టారు. ఇష్టానుసారం ఓవర్‌లోడ్‌తో వెళ్తూ యధాతధంగా రాజీవ్ రహదారిని పాడుచేయటమే కాకుండా, అటుగా వెళ్లే ప్రయాణీకుల్ని సైతం ప్రమాదంలో పడేసాయి. సదరు దందాపై నినాదం దినపత్రిక గత రెండు నెలలుగా పలు కథనాలు ప్రచురించింది. ఈ మేరకు అధికారులు చేపట్టిన కంటితుడుపు చర్యలు వీరిని కాస్త కంట్రోల్ చేసినా, రెండు రోజులక్రితం అదేతంతు మళ్లీ మొదలైంది. చిన్న జిల్లా అయిఉండి కలెక్టర్ సహా జిల్లా రవాణాధికారి కార్యాలయాలు కూతవేటు దూరంలోనే ఉన్నా, రాత్రీ పగలు తేడా లేకుండా ధర్జాగా ఈ దందా కొనసాగటంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారం అందరికీ తెలిసే జరుగుతోందనే విమర్శలు పెద్ద ఎత్తున ఉత్పన్నమవుతున్నాయి. కాగా ఇదంతా తెలిసిన రామభక్తులు ఓ రామా ఏంటీ అక్రమార్కుల ధీమా అని ప్రశ్నిస్తున్నారు.



అదే దారిన వెళ్తున్న మరో లారీ

**సదరు ఈ అక్రమార్కుల ధీమాలో ఎవరెవరి హామీ దాగిఉంది, ఒక్కో ట్రిప్పుకు రూ. 500/-ల చొప్పున వసూలు చేస్తున్న కోట్లాది రూపాయలు ఎవరి జేబుల్లోకి వెల్తున్నాయనే భారీ అధికారిక కుంభకోణంపై పూర్తి వివరాలు నినాదం తర్వాతి సంచికలో .....**

## రబ్బర్ స్టాంప్ సీఎం రేవంత్ రెడ్డి



- మంత్రివర్గ విస్తరణ ఏఐసీసీదే తుది నిర్ణయమని పీసీసీ చెప్పడం సిగ్గుచేటు
- సచివాలయంలో ఏఐసీసీ ఇంఛార్జ్ రివ్యూ చేయడమా
- తెలంగాణ సొమ్మును దోచుకుని ఢిల్లీకి కప్పం కడుతున్నారు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

02

ట్రంప్ నిర్ణయాలపై

## నిరసనలు..

- 20,000 మంది ఉద్యోగులను తొలగించాలని ట్రంప్ ప్రభుత్వం నిర్ణయించింది.
- ఆందోళనకారుల్లో ప్రతినిధులు, కార్మిక సంఘాలు, న్యాయవాదులు, నిపుణులు
- నిరసనలపై స్పందించిన శ్వేతసౌధం




## కన్నుల పండువగా

# శ్రీ సీతారాముల కల్యాణం

### 2 లక్షల లడ్డూలు, 200 క్వింటాళ్ల తలంబ్రాలు పంపిణీ



- కల్యాణోత్సవంలో పాల్గొన్న సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం, మంత్రి పొంగులేటి దంపతులు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికిన అర్చకులు
- స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సీఎం దంపతులు



**భద్రాచల పుణ్య క్షేత్రంలో శ్రీరామ నవమి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. మిథిలా స్టేడియంలోని శిల్పకళాశోభితమైన కల్యాణ మండపంలో ఉదయం 10.30 గంటలకు తిరుకల్యాణ మహోత్సవం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం అనంతరం సీతారాముల కల్యాణం కన్నుల పండువగా జరిగింది. ఈ కల్యాణాన్ని తిలకించేందుకు చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అభిజిత్ లగ్నంలో సీతారాముల కల్యాణం జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో దేవస్థానం అధికారులు భక్తుల కోసం 2 లక్షల లడ్డూలు, 200 క్వింటాళ్ల తలంబ్రాలను పంపిణీకి సిద్ధం చేశారు. ఆర్టీసీ ఖమ్మం రీజియన్ పరిధిలో భద్రాచలానికి 197 ప్రత్యేక బస్సులను నడుపుతోంది. సోమవారం నిర్వహించే పట్టాభిషేక మహోత్సవానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ విచ్చేయనున్నారు.** - భద్రాద్రి, (నినాదం)

భద్రాద్రి సీతారాముల కల్యాణం తిలకించేందుకు లక్షలాది భక్తులు దక్షిణ అయోధ్య బాట పట్టారు. శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో సీతారాముల కల్యాణం.. అంగరంగ వైభవంగా జరిగింది. ఇందుకోసం మిథిలా స్టేడియం అందంగా ముస్తాబైంది. సీతారాముల కల్యాణోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ దంపతులు, డిప్యూటీ సీఎం దంపతులు, మంత్రి పొంగులేటి దంపతులు, ముఖ్యనేతలు, స్థానిక నేతలు, సీఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.



**సీఎం రేవంత్ రెడ్డికి పూర్ణ కుంభంతో స్వాగతం**

భద్రాచలం చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులకు రామాలయంలో అర్చకులు, అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సీతారామ చంద్ర స్వామి వార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దంపతులు స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అధికారులు మిథిలా స్టేడియం ప్రాంగణాన్ని 24 సెక్టార్లుగా విభజించారు. శ్రీరాముని కల్యాణోత్స వాన్ని అందరూ వీక్షించేందుకు అన్ని సెక్టార్లలో ఎల్ఈడీ స్క్రీన్లు

➤ 2వ పేజిలో..

సామాన్యుడి ఇంట్లో

## సీఎం రేవంత్ భోజనం..

బూర్గంపాడు మండలం సారపాకలో పర్యటించారు. అక్కడ సన్నబియ్యం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లారు సీఎం రేవంత్ రెడ్డి. భూరం శ్రీనివాస రావు అనే లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన భోజనం చేశారు.



కంచె గచ్చిబౌలిలోనే

## ఏఐ పుట్టిందా..!

వాస్తవాలను ఏఐకి ముడిపెట్టడం హాస్యాస్పదం

మూగజీవాల అరుపులు, చావులు,బుల్డోజర్లు ఏఐ సృష్టేనా.?

సీఎం రివ్యూపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి వ్యాఖ్య

2



దీక్షను విరమించిన

## రైతునేత దల్లేవాల్



**న్యూఢిల్లీ, (నినాదం):** పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో సహా వివిధ రైతు డిమాండ్లపై నిరవధిక దీక్ష కొనసాగిస్తున్న రైతునేత జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఎట్టకేలకు ఆదివారం దీక్ష విరమించారు. గత ఏడాది నవంబర్ 26 నుంచి ఆయన నిరవధిక నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు.

2

# నీటి పంచాయతీ..

### అధికారులతో ఉత్తమ్ కీలక భేటీ

**15, 16, 17 తేదీల్లో సుప్రీంకోర్టులో విచారణ**

**హైదరాబాద్,(నినాదం):** తెలుగు రాష్ట్రాల మధ్య జల జగడం రోజూ రోజుకు తీవ్రతరమవుతోంది. అలాంటి తరుణంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. అందులోభాగంగా తెలంగాణకు నీటి విషయంలో జరుగుతోన్న అన్యాయంపై కృష్ణా ట్రిబ్యునల్‌లో వాదనలు వినిపించాలని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌కు భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ఆదివారం హైదరాబాద్‌లోని జలసౌధలో న్యాయ నిపుణులు, నీటి పారుదల శాఖ ఉన్నతాధికా రులతో సమావేశమై.. ఆయా అంశాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చర్చించారు.




2

అభివృద్ధి మాటున...

# అక్రమాలు...?



సరస్వతి పుష్కర పనుల్లో ఇసుక దందా

### ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్

చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వర క్షేత్రంలో నిర్వహించనున్న సరస్వతి పుష్కరాల అభివృద్ధి పనుల్లో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. పుష్కర అభివృద్ధి పనుల మాటున గోదావరి నదిలో నుండి ఇసుకను తోడి దంపు చేస్తున్నారు. ఆ తరువాత ఇసుకను ఇతర కాంట్రాక్టర్లకు అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.**



గోదావరిలో యంత్రాలతో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. కాంట్రాక్టర్ ఇసుక వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు కాళేశ్వరంలో జోరుగా చర్చ సాగుతుంది. ఇష్టారాజ్యాంగ ఇసుకను తవ్వి అభివృద్ధి పనులకని చెప్పుకుంటూ వ్యాపారం చేస్తున్నారు.

**మే 15 నుంచి పుష్కరాలు**

కాళేశ్వరంలో మే15 నుంచి సరస్వతీ పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వం అభివృద్ధి పనుల కోసం టెండర్లకు ఆహ్వానించి పనులను నిర్వహిస్తుంది. అయితే కాంట్రాక్టర్లు ఇసుక క్వారీల నుండి ఇసుకను కొనుగోలు చేసుకుని అభివృద్ధి పనులకు వాడుకోవాల్సి ఉండగా అక్రమంగా నది నుండి ఇసుకను తోడి అభివృద్ధి పేరిట అక్రమాల పాల్పడుతున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు సైతం తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం పట్ల అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు చేపడుతున్న కాళేశ్వరంలో మాత్రం అవేవి పట్టనట్లు అధికారులు వ్యవహరిస్తుండటంతో కాంట్రాక్టర్ లు ఇష్టారాజ్యాంగ అక్రమాలకు పాల్పడుతున్నారు.

**- జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మహాదేవపూర్ ( నినాదం న్యూస్)**

02

కంచె గచ్చిబౌలి భూములపై

## కేటీఆర్ సంచలన లేఖ..

కాంగ్రెస్‌కు మాస్ వార్నింగ్..



**హైదరాబాద్, (నినాదం):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థుల అపూర్వ పోరాటాన్ని తక్కువచేసి చూపించే కుట్ర చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. విద్యార్థుల పోరాటంపై కాంగ్రెస్ ప్రభుత్వం అపవాదులు వేస్తోందని మండిపడ్డారు. కంచె గచ్చిబౌలి భూములను శాశ్వతంగా కాపాడుకుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు. యూనివర్శిటీ తరలింపు, ఏకో పార్క్ అంటూ ప్రభుత్వం కుట్రలు చేస్తోందంటూ మండిపడ్డారు.

02



## మోదీ అనుమతి లేకుండా సంజయ్ టిఫిన్ కూడా చెయ్యరు

**హైదరాబాద్, (నినాదం):** ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అనుమతి లేకుండా కేంద్ర మంత్రి బండి సంజయ్ కనీసం టిఫిన్ కూడా చెయ్యరని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నా రు. కేంద్రమంత్రనే విషయం మర్చిపోయి దిగజారి మాట్లాడుతున్నారని, అమిత్ షా చెప్పులు మోసిన చరిత్ర బండి సంజయ్‌దంటూ మండిపడ్డారు. ఆదివారం ఉదయం బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు మహేశ్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

పాంబన్ బ్రిడ్జితో శరవేగంగా వాణిజ్యం,

# పర్యాటకాభివృద్ధి

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



**న్యూఢిల్లీ, (నినాదం):** భారత ప్రధాన భూభాగాన్ని రామేశ్వరంతో కలుపుతూ అత్యాధునిక సాంకేతికతతో నిర్మించిన పాంబన్ వంతెన దేశవ్యాప్తంగా వాణిజ్యం, ఆర్థిక వృద్ధి పెరగడానికి దోహదపడుతుందని, తమిళనాడులో పర్యటకాభివృద్ధి జరుగుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ సందర్భంగా కోస్తాతీరం రామేశ్వరంలో రూ. 8.300 కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులకు శంకుస్థాపన, పూర్తయిన పనులను ప్రధాని ఆదివారంనాడు ప్రారంభించారు.


"ఇది చాలా ప్రత్యేకమైన రోజు. రూ. 8,300 కోట్ల అభివృద్ధి ప్రాజక్టులను ప్రారంభించే అవకాశం నాకు లభించింది. రైలు, రోడ్డు ప్రాజెక్టులతో తమిళనాడుకు మరింత అనుసంధానం పెరుగుతుంది. తమిళనాడు సోదర సోదరీమణులకు ఈ సందర్భంగా నా అభినందనలు తెలియజేస్తున్నను" అని మోదీ అన్నారు. అభివృద్ధి భారతం (వికసిత్ భారత్)లో తమిళనాడు కీలక పాత్ర పోషిస్తోందని, పంబన్ రైల్వే వంతెనపై కొత్త రైలు సర్వీసుతో రామేశ్వరం, చెన్నై, దేశంలోని ఇతర ప్రాంతాలకు అనుసంధానం పెరుగుతుందని చెప్పారు. ఇందువల్ల తమిళనాడులో వాణిజ్యంతో పాటు పర్యాటకరంగం అభివృద్ధి చెందుతుందని, యువతకు కొత్త ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. తమిళనాడు అభివృద్ధితో దేశ సర్వతో ముఖాభివృద్ధి సాకారమవుతుందని, 2014 కంటే ముందుతో పోల్చుకుంటే గత దశాబ్ద కాలంలో కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు మూడు రెట్లు అధికంగా నిధులు కేటాయించిందని తెలిపారు.

2లో..

అక్కడ రామతిలకం..

## ఇక్కడ రామసేతు..

ఇదంతా దైవేచ్ఛ : మోదీ



# కంచె గచ్చిబౌలి భూములపై కేటీఆర్ సంచలన లేఖ.. కాంగ్రెస్‌కు మాస్ వార్నింగ్..

నిస్వార్థంగా చేసే ఉద్యమాలు ఎప్పుడూ విజయం సాధిస్తా యన్నారు. భూముల కోసం పోరాటం చేసిన విద్యార్థులు, పర్యావరణ కార్యకర్తలు, వివిధ రంగాల ప్రముఖులు, మీడియాకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పర్యావరణ ప్రేమికులు, ప్రజలకు కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.

**కేటీఆర్ లేఖ ఇదే..**

విద్యార్థుల పోరాటాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చేసి చూపాలన్న కుట్రతో అనేక అపవాదులు వేస్తోందని కేటీఆర్ అన్నారు. నిస్వార్థమైన విద్యార్థి-ప్రజా పోరాటాలు ఎప్పటికైనా విజయం సాధిస్తాయని చెప్పారు. వందల రకాల జంతుజాలం, వృక్షజాతులతో ఉన్న ప్రాంతాన్ని కాపాడేందుకు, భవిష్యత్ తరాలకు అందించేందుకు వారు చేసిన పోరాటానికి దేశవ్యాప్తంగా మద్దతు లభించిందని చెప్పుకొచ్చారు. విద్యార్థులతో పాటు దేశంలోని వివిధ రంగాల ప్రముఖులు కలిసి రావడం ఇందుకు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ దళారి మాదిరిగా ఆర్థిక ప్రయోజనాల కోసం ఆలోచించకుండా, భవిష్యత్ ప్రయోజనాల కోసం కంచె గచ్చిబౌలి వేలాన్ని పూర్తిగా విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అటెన్షన్ డైవర్షన్ కోసం బెదిరింపు ధోరణితో ఎకో పార్క్ ఏర్పాటు, ఫోర్త్ సిటీకి సెంట్రల్ యూనివర్సిటీ తరలింపు అంటూ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మొదలుకుని ప్రతి కాంగ్రెస్ నాయకుడి వరకు పక్కా కుట్రతో మాట్లాడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. 50 సంవత్సరాలకు పైగా సెంట్రల్ యూనివర్సిటీ పర్యావరణ పరిరక్షణకు, విజ్ఞానానికి కేంద్రంగా నిలిచిందని చెప్పారు. కాంగ్రెస్ చెప్తున్న ఎకో పార్క్ కన్నా గొప్పగా పర్యావరణ సమతుల్యత కలిగిన క్యాంపస్‌గా హెచ్‌సీయూ నిలిచిందని వెల్లడించారు. విద్యార్థుల పోరాటం ఫలించి ప్రభుత్వం చేసిన పర్యావరణ హత్యను సుప్రీంకోర్టు అడ్డుకుందని, అయితే కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న



కుట్రలు నేపథ్యంలో ఈ పోరాటం పూర్తిగా అయిపోలేదని లేఖలో పేర్కొన్నారు. 400 ఎకరాల పర్యావరణాన్ని కాపాడేందుకు పోరాటం ఇంకా మిగిలే ఉందని.. ప్రభుత్వ కుట్రలను, బెదిరింపులను, దుష్ప్రచారాన్ని దాటుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని కేటీఆర్ తెలియజేశారు. ఈ పోరాటానికి విద్యార్థులు, పర్యావరణవేత్తలు, ప్రముఖులు, తెలంగాణ ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున 400 ఎకరాల పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. ప్రకృతికి విఘాతం కలగకుండా, యూనివర్సిటీకి ప్రమాదం రాకుండా బీఆర్ఎస్ పార్టీ.. విద్యార్థులకు అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల స్ఫూర్తిని, విద్యార్థుల ఆందోళనను దృష్టిలో ఉంచుకుని భూముల వేలం వేసే ప్రయత్నాన్ని విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అప్పటిదాకా ప్రస్తుత పోరాటాన్ని కొనసాగిద్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## ప్రాజెక్ట్‌ను నిర్లక్ష్యం చేశారు

**సిద్దిపేట, (నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాల్వల భూ సేకరణ కోసం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆరోపణలు చేశారు. ఆదివారం చిన్నకోడూర్ మండలం చౌడారం వద్ద బిక్కిబండకు వెళ్లే కాల్వకు నీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని హరీశ్‌రావు విమర్శించారు. ప్రాజెక్టులో నీళ్లు ఉన్న కూడా ఉద్దేశ పూర్వకంగా కావాలనే నీటిని రేవంత్ ప్రభుత్వం విడుదల చేయలేదని హరీశ్‌రావు చెప్పారు. రైతులు సొంత డబ్బులతో స్వచ్ఛందంగా కాల్వలు తవ్వుకొని నీళ్లు తీసుకుపోతున్నారని అన్నారు. రైతులపై ప్రేమతో పనిచేయాలి కానీ రేవంత్ ప్రభుత్వం పగతో పనిచేస్తుందని ధ్వజమెత్తారు. భూ సేకరణ కోసం రూ. 20కోట్లు విడుదల చేస్తే.. రైతులకు ఆయకట్టు పెరుగుతుందని హరీశ్‌రావు చెప్పారు. కాళేశ్వరం ఉత్తర తెలంగాణకు అద్భుతమైన ప్రాజెక్ట్ అని హరీశ్‌రావు తెలిపారు. కాళేశ్వరం వల్లనే తెలంగాణకు కంపెనీలు వస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నాలుగు ప్రాజెక్టులు కూలిపోయాయని దానికి రేవంత్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట నియోజక వర్గంలో 52వేల ఎకరాలకు నీరు అందిస్తున్నామని తెలిపారు. రేవంత్ ప్రభుత్వం రాద్ధాంతం వదిలి భూసేకరణ చేసి పిల్ల కాలువలు తవ్వాలని హరీశ్‌రావు కోరారు.

# నీటి పంచాయతీ..

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటా, ఏపీతో వివాదాలపై సుప్రీంకోర్టులో వినిపించాల్సిన వాదనలపై ఈ సమావేశం వేదికగా చర్చ జరిగింది. ఈ సమావేశానికి నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ తదితరులు హాజరయ్యారు. మరోవైపు ఈ అంశంపై ఏప్రిల్ 15, 16, 17 తేదీల్లో సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ఈవిచారణలో ప్రస్తావించాల్సిన అంశాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌కు వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. రెండుగా విడిపోయి దశాబ్దంగాదాటింది. విభజన సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదు. వాటి పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది. నీటి వివాదాలు మాత్రం ఇరురాష్ట్రాల మధ్యతరచూ చోటు చేసుకొంటూ న్నాయి. కృష్ణా, గోదావరి జలాలు.. వాడుకోవాల్సిన వాటా కంటే.. అధికంగా ఏపీ వాడేసుకుంటోందంటూ తెలంగాణ ఆరోపిస్తుంది. ఈఅంశంపైనే పలు మార్లు ఇరురాష్ట్రాల ఉన్నతాధికారులు వివిధదశల్లో సమావేశాలు నిర్వహించి.. చర్చలు జరిపినా ఫలితం మాత్రం శూన్యం. ఈనేపథ్యంలో ఈ రెండురాష్ట్రాల మధ్య నీటివాటా కోసం.. కోర్టు ను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఈ అం శంపై ఈ ఏడాది మూడో వారంలో సుప్రీం కోర్టులో విచారణ జరగనుంది. దీంతో కృష్ణా ట్రిబ్యునల్ ఎదుట వినిపించాల్సిన వాద నలపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ చర్చలో పలు కీలక విషయాలను చర్చించినట్లు తెలుస్తోంది.

## ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలి: సబిత ఇంద్రారెడ్డి



**కందుకూరు, (నినాదం):** ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. నియోజకవర్గం పరిధిలోని కందుకూరు మండలం ముచ్చర్ల గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం ఉట్లపల్లిలో సీతారామలక్ష్మణ, ఆంజనేయ, శ్రీ శివపార్వతీ, నందీ గణపతి, సుబ్రహ్మణ్య, నాగ, నవగ్రహ, ధ్వజస్తంభ, శిఖర దేవతా విగ్రహప్రతిష్ఠా కార్యక్రమంలో ఆదివారం పాల్గొన్నారు. సబితా ఇంద్రారెడ్డికి వేద పండితులతో పాటు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. దర్శనం అనంతరం సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలనీ, భగవంతుని కృపకటాక్షాలు ఉట్లపల్లి గ్రామం, నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. సీతారామలక్ష్మణ, ఆంజనేయ, శ్రీ శివపార్వతీ, నందీ గణపతి, సుబ్రహ్మణ్య, నాగ, నవగ్రహ, ధ్వజస్తంభ, శిఖర దేవతా విగ్రహప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. భగవంతుని కృప ప్రజలపై ఉండాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పురాతన దేవాలయ అభివృద్ధి కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు తమకు తీరిన సమయంలో దేవాలయాలకు వెళ్లాలని సూచించారు.

# మోదీ అనుమతి లేకుండా సంజయ్ టిఫిన్ కూడా చెయ్యరు

### మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీఎన్నికలు, సన్న బియ్యం, హెచ్‌సీయూ భూములు, తెలంగాణ క్యాబినెట్ విస్తరణ సంబంధించిన అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి ఆరోపణలు గుప్పించారు. ఈ మేరకు కౌంటర్ ఇస్తూ మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. "బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా, చట్టబద్ధత కోసం పార్లమెంటులో రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చేలా ప్రధాని మోదీ ఒప్పించే దమ్ము బండి సంజయ్‌కు ఉందా?..ఢిల్లీ పెద్దలకు భయపడే తెలంగాణ బీజేపీ నేతలుబీసీల ద్రోహులు మొహం చాటేశారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా ఢిల్లీ పెద్దలకు గులాం గిరి చేసిన పనులు మర్చిపోయావా బండి సంజయ్?. రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండి కేంద్ర మంత్రి చెప్పులు మోసిన చరిత్ర నీది. నోటికొచ్చింది మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు. కాంగ్రెస్.. జాతీయ పార్టీ. ఏదైనా సమష్టి నిర్ణయాలు ఉంటాయి. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల మాదిరిగానే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌తో బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకుంది. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే.. ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేకనే రహస్య మిత్రులు బీఆర్ఎస్‌తో చీకటి ఒప్పందం చేసుకున్నారు. బండి సంజయ్‌లో రోజు రోజుకూ అభద్రతాభావం పెరిగిపోతోంది. మోదీ,అమిత్ షా అనుమతి లేకుండా బండి సంజయ్ కనీసం టిఫిన్ కూడా చెయ్యరు. సొంత పార్టీ కార్యకర్తలే ఆయన వైఖరిపై గుర్రుగా ఉన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి రాదని తెలిసి సంజయ్ ఆగమాగం అయిపోతున్నారు. గుర్తింపు కోసమేతాను కేంద్రమంత్రినని మర్చిపోయి దిగజారి మాట్లాడుతున్నారు. బీజేపీ లో ఉనికి కోసం ఆయన ఆరాట పడుతు న్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి కేంద్రమంత్రికి కనిపించకపోవడం విడ్డూరం. సుదీర్ఘ కాలం గడిచినా బీజేపీ జాతీయ అధ్యక్షుడిని నియమించు కోలేని బీజేపీకి కాంగ్రెస్ హైకమాండ్ గురించి మాట్లాడే హక్కు లేదు.

**రేవంత్ రెడ్డికి పూర్తి పట్టుంది..**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి పూర్తి పట్టు సాధించారు కాబట్టే బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులకుఆమోదం లభించిందని విషయంతెలుసుకోవాలి. బండి సంజయ్ మాట్లాడుతున్నారు. హెచ్‌సీయూ అంశం ఉన్నత న్యాయస్థానం పరిధిలో ఉంది. ప్రభుత్వం కమిటీ సైతం వేసింది. రాజకీయ అవసరాల కోసం ఆయన మాట్లాడడం సమంజసం కాదు. మైనార్టీ హక్కుల కోసం నిలబడి వక్ఫ్ బోర్డు బిల్లుపై కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. కార్పొరేట్ సంస్థలను బెదిరించి నిధులు రాబట్టుకున్న బీజేపీ నంబర్ వన్‌గా నిలిచింది. సన్న బియ్యం కోసం ప్రభుత్వం కేంద్రం ఇస్తోందని బండి సంజయ్ ప్రచారం చేస్తున్నారు. అలా అయితే దేశం మొత్తం ఇవ్వొచ్చు కదా?. సన్న బియ్యంతో తెలంగాణలో నిరుపేదలకు అసలైన పండగను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. దేశ చరిత్రలో నిలిచిపోయే కులగణన, బీసీ బిల్లు, ఎస్సీ వర్గీకరణ, సన్న బియ్యంను కాంగ్రెస్ హయంలో అమలు అయ్యాయని" చెప్పారు.

# పాంబన్ బ్రిడ్జితో శరవేగంగా వాణిజ్యం, పర్యాటకాభివృద్ధి: మోదీ



ఇందువల్ల పారిశ్రామిక, ఆర్థిక వృద్ధి సాధ్యమైందని చెప్పారు. గత పదేళ్లలో రైల్వే, రోడ్డు, విమానాశ్రయాలు, వాటర్, పోర్టుల,విద్యుత్,గ్యాస్ పైపులైన్ల వంటి మౌలిక సదుపాయాల కల్పనకు దాదాపు 6రెట్ల బడ్జెట్ పెంచామని తెలి పారు.వేలాది సంవత్సరాల చరిత్ర ఉన్న రామేశ్వరం పట్టణంలో నిర్మించిన పాంబన్ వంతెన 21వ శతాబ్దపు ఇంజనీరింగ్ అద్భుతంగా ప్రధాని అభివర్ణించారు. ఇందుకోసం అహరం శ్రమించిన ఇంజనీర్లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నని అన్నారు. ఈ వెర్టికల్ లిఫ్ట్ రైల్వే సీ బ్రిడ్జి దేశంలోనే మొదటిదని, వంతెన కింద నుంచి పెద్దపెద్ద నౌకలు కూడా వెళ్తాయని తెలిపారు. రైళ్లు శరవేగంగా వంతెనపై దూసుకెళ్తాయని, కొత్త రైలు, ఒక నౌకను కొద్ది నిమిషాల క్రితమే ప్రారంభించానని చెప్పారు. కాగా, మోదీ తన పర్యటనలో భాగంగా రామేశ్వరంలోని ప్రఖ్యాత రంగనాథ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

## సామాన్యుడి ఇంట్లో సీఎం రేవంత్ భోజనం..

**భద్రాద్రి, (నినాదం):** జిల్లాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారు. శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం భద్రాద్రి రామయ్య కల్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. కల్యాణ మహోత్సవానికి హాజరైన ముఖ్యమంత్రి. స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. వేడుక అనంతరం బూర్గంపాడు మండలం సారపాకలో పర్యటించారు. అక్కడ సన్నబియ్యం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లారు సీఎం రేవంత్ రెడ్డి. భూరం శ్రీనివాస రావు అనే లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులతో కలిసి ఆయన భోజనం చేశారు. ముందుగా రేవంత్ రెడ్డికి స్థానిక మహిళలు మంగళహారతులు ఇచ్చి ఇంట్లోకి ఆహ్వానించారు. అనంతరం సదరు కుటుంబంతో కలిసి భోజనం చేశారు సీఎం. ఈ సందర్భంగా శ్రీనివాసరావు కుటుంబ యోగక్షేమాలను ఆయ న అడిగి తెలుసుకున్నారు. సన్న బియ్యం ఎలా ఉన్నాయంటూ ఆరా తీశారు. దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు తీసుకునేందుకు ఆసక్తి చూపేవాళ్లం కాదని, ఇప్పుడు సన్న బియ్యం ఇస్తుండడంతో కుటుంబానికి ఉపయోగకరంగా ఉందని సీఎం ఎదుట శ్రీనివాసరావు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వారితో ఫొటోలు దిగిన రేవంత్ రెడ్డి అక్కడ్నుంచి వెళ్లిపోయారు.కాగా, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు,నేతలు, అభిమానులు పెద్దఎత్తున సారపాక గ్రామానికి చేరుకున్నారు. తమఅభిమాన నేతనుచూసి సంతోషం వ్యక్తం చేశారు.

## కన్నుల పండువగా శ్రీ సీతారాముల కల్యాణం

ఏర్పాటు చేశారు. కాగా సోమవారం శ్రీరామ పట్టాభిషేకం జరగనుంది. వేసవి కావడంతో చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. భక్తులకు మంచినీరు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు.కాగా కల్యాణం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి బూర్గంపాడు మండలం సారపాకకు చెందిన బూరం శ్రీనివాసరావు అనే సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సన్న బియ్యం పంపిణీని ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన నేపథ్యంలో సన్న బియ్యం అందుకున్న లబ్ధిదారుల ఇళ్లలో ప్రజాప్రతినిధులు భోజనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఆదివారం భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామ కల్యాణానికి విచ్చేసిన సీఎం లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# రబ్బర్ స్టాంప్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- మంత్రివర్గ విస్తరణ ఏఐసీసీదే తుది నిర్ణయమని పీసీసీ చెప్పడం సిగ్గుచేటు
- సచివాలయంలో ఏఐసీసీ ఇంఛార్జీ రివ్యూ చేయడమా
- తెలంగాణ సొమ్మును దోచుకుని ఢిల్లీకి కప్పం కడుతున్నారు
- కాంగ్రెస్ సర్కార్ పై నిప్పులు చెరిగిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**కరీంనగర్, ఏప్రిల్ 6(నినాదం న్యూస్)**

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రబ్బర్ స్టాంప్‌లా మారారని మండిపడ్డారు. సచివాలయం నుండి ఏఐసీసీ ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ మంత్రుల కమిటీతో రివ్యూ చేయడమేందని ప్రశ్నించారు. మంత్రివర్గ విస్తరణ విషయంలో ఏఐసీసీ అధిష్టానానిదే తుది నిర్ణయమని పీసీసీ అధ్యక్షులు చెప్పడం సిగ్గు చేటన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో ఎవరుండాలి ఎవరు వద్దు ఎవరికి చోటు కల్పించాలనేది ముఖ్యమంత్రి విచక్షణాధికారం. కానీ ఏఐసీసీ నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించడమేంది?సచివాలయంలో కాంగ్రెస్ నేత రివ్యూ చేయడమేంది తెలంగాణలో పాలన భ్రష్టు పట్టిందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి మండపడ్డారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బండి సంజయ్ తొలుత తన నివాసంలో, ఆ తరువాత కరీంనగర్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ సునీల్ రావు, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు.

దేశ ప్రజలకు, కార్యకర్తలందరికీ బీజేపీ ఆవి ర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. 45 ఏళ్లుగా బీజేపీ అనేక ఒడిదొడుకులు, అవమా నాలను అధిగమించిన పార్టీ బీజేపీ. వేలాదిమంది కార్యకర్తల బలిదానాలు, లక్షలాది మంది పోరాటాలతో అధికారం లోకి వచ్చిన పార్టీ బీజేపీ. జాతీయ భావజాలం, సిద్ధాంత బలమే బీజేపీ ఈ స్థాయికి చేరింది. 2019లోనే బీజేపీ 18 కోట్ల సభ్యత్వంతో ప్రపంచంలోనే నెంబర్ వన్ పార్టీగా అవతరించింది. 16 రాష్ట్రాల్లో సొంతంగా, 6 రాష్ట్రాల్లో కూటమి ద్వారా ప్రభుత్వాలను కొనసాగి స్తున్నం.వాజ్ పేయి ఆధ్వర్యంలో ప్రోక్రాన్ అణుపరీక్షలతో దేశ సత్తా చాటినం.స్వర్ణ చతుర్భుజీ పేరుతో జాతీయ రహదారు లను విస్తరించిన ఘనత బీజేపీదే. చిట్టచివరి వ్యక్తులకు సంక్షేమ ఫలాలు అందించాలన్న దీన్ దయాళ్ ఆశయాలను కొనసాగిస్తున్నాం.మోదీ పాలనలో భారత్ ఆర్థిక ప్రగతిలో అద్భుత ఫలితాలను కనబరుస్తోంది. అభివృద్ధి, సంక్షేమంలో దేశం దూసుకుపోతోంది. కేంద్ర సంక్షేమ పథకాలను పూర్తిగా తెలంగాణలో అమలు చేయడం లేదు. అన్ని రాష్ట్రాలను సమాన దృక్పథంతో చూస్తూ అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం మోదీదే.కారణం. కాంగ్రెస్ అవినీతి పాలనను అంతం చేయాల్సిన సమయం ఆసన్నమైంది. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటై మజ్లిస్ ను గెలిపించాలను కుంటున్నయ్. హైదరాబాద్ ను మజ్లిస్ కు అప్పగించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీపడుతున్నాయి. దేశ ద్రోహ పార్టీ మజ్లిస్ దేశభక్తి పార్టీ బీజేపీ. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో దేశద్రోహ పార్టీకి, దేశభక్తి పార్టీకి మధ్య జరుగుతున్న ఎన్నికలివి. ఎవరి పక్షాన నిలబడి ఓటేస్తారో. హైదరాబాద్ కార్పొరేటర్లు, ఓటర్లు ఆలోచించాలి. సిద్ధాంతం కోసం పనిచేసే బీజేపీ అభ్యర్థి గౌతంరావు గెలుస్తారనే నమ్మకం ఉంది. బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్నడో కుమ్మక్కైనయ్. చెన్నయ్ లో డీలిమిటేషన్ మీటింగ్ కు రెండు పార్టీలు కలిసే హాజరైనయ్. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రెండు పార్టీలు కలిసే ఓటేసినయ్. అన్నారు.

# ట్రంప్ నిర్ణయాలపై అమెరికాలో పెద్దఎత్తున నిరసనలు

**వాషింగ్టన్.:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్య నిర్ణయాలపై ఆ దేశంలో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాల కోత, ఆర్థిక వ్యవస్థపై పడుతున్న ప్రభావం, మానవ హక్కులు, ఇతర అంశాలపై ట్రంప్‌తో పాటు బిలియనీర్ మస్క్ చర్యలపై అమెరికన్‌లు మండిపడుతున్నారు. ట్రంప్ తీరును వ్యతిరేకిస్తూ శనివారం వేల మంది నిరసనకారులు నార్త్ కరోలినాలోని షాలెట్, మస్సాచుసెట్స్‌లోని బోస్టన్, వాషింగ్టన్ డీసీ సహా పలుచోట్ల భారీ నిరసనలు చేపట్టారు. 'హ్యాండ్స్ ఆఫ్' పేరిట నిర్వహించిన ఈ నిరసనల్లో 150కి పైగా గ్రూపులుగా 1200 మంది పాల్గొన్నారు. ఆందోళనకారుల్లో పౌరహక్కుల సంస్థల ప్రతినిధులు, కార్మిక సంఘాలు, ట్రాన్స్‌జెండర్లు, న్యాయవాదులు, దివ్యాంగులు, నిపుణులు ఉన్నారు. ట్రంప్ ప్రభుత్వం నిర్ణయాలు సరిగా లేవని, ప్రజల అవసరాలతో పనిలేకుండా వ్యవహరిస్తోందని నిరసనకారులు మండపడ్డారు. ట్రంప్ ప్రభుత్వం సరైన దిశలో నడవట్లేదని, భారీగా ఉద్యోగాల కోత వల్ల అమెరికాలో సేవలు, వనరులపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య, సామాజిక భద్రత, మెడిక్ ఎయిడ్, మెడికేర్, మాజీ సైనికుల హక్కులు, LGBTQ సమాజం ఇలా ప్రతి ఒక్కటి సవ్యంగా లేవని మండిపడ్డారు. ఈ నిరసనలపై శ్వేతసౌధం స్పందించింది. సామాజిక భద్రత, మెడిక్ ఎయిడ్‌లను ట్రంప్ ఎల్లప్పుడూ రక్షిస్తారని ఒక ప్రకటనలో తెలిపింది. మరోవైపు ట్రంప్ పరస్పర టారిఫ్‌ల నిర్ణయం వేళ ప్రపంచ




కుబేరుడు, డోజ్ అధిపతి ఎలాన్ మస్క్ కీలక విషయాలను వెల్లడించారు. భవిష్యత్తులో అమెరికా, ఐరోపా చాలా సన్నిహితమైన, బలమైన భాగస్వామ్యాన్ని సృష్టించగలవని పేర్కొన్నారు. ఎలాంటి పరస్పర పన్నులు లేని జీరో టారిఫ్ జోన్‌కు చేరుకోగలవని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటలీ లీగ్ పార్టీ ప్రతినిధులను ఉద్దేశించి ఓ వీడియోలింక్ ద్వారా మాట్లాడిన మస్క్ ఈ వ్యాఖ్యలు చేశారు. మరో వైపు అమెరికాలో ఉద్యోగాల కుదింపు కొనసాగుతోంది. తాజాగా ఇంటర్నల్ రెవెన్యూ సర్వీసెస్‌కు (ఐఆర్ఎస్) చెందిన 20,000 మంది ఉద్యోగులను తొలగించాలని ట్రంప్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇది దాదాపుగా 25 శాతంతో సమానం. శుక్రవారం నుంచే పౌర హక్కుల కార్యాలయం నుంచి ఈ తొలగింపును అధికారులు ప్రారంభించారు. ఆ కార్యాలయాన్ని మూసివేసి అక్కడి ఉద్యోగులను చీఫ్ కౌన్సెల్ కార్యాలయానికి బదిలీ చేయాలని నిర్ణయించారు. గత ఫిబ్రవరిలో కూడా 7,000 మంది తాత్కాలిక ఉద్యోగులను ఈ విభాగం నుంచి తొలగించారు.

### స్కూల్‌ను ఆకస్మికంగా పరిశీలించిన

# డిప్యూటీ సీఎం భట్టి




**వైరా ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)** ఆదివారం భద్రాచలం శ్రీ సీతారామస్వామి కళ్యాణానికి హాజరై తిరుగు ప్రయాణంలో సాయంత్రం 6 గంటల సమయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆకస్మికంగా వైరా మండల కేంద్రంలోని మహిళా రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించారు. మొదట విద్యార్థిని ల అందరితో స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌తో కలిసి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. సుమారు 500 మంది విద్యార్థినీలతో వారు సమావేశం అయ్యారు. రాత్రివేళ హాస్టల్లో డ్యూటీలో ఎవరు ఉంటారు? వారు ఎక్కడ పడుకుంటారు? డిన్నర్ టైమింగ్స్ ఏంటి?ఇప్పుడు భోజనం చేద్దామా? హాస్టల్లో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా? అంటూ విద్యార్థినీల నుంచి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ రెసిడెన్షియల్ పాఠశాలలో ఇంటర్ వరకు ఉంది కదా? రిజల్ట్స్ ఎలా వస్తున్నాయి?ఇంటర్ పూర్తి చేసిన వారు ఎటువైపు వెళుతున్నారు? మెడిసిన్ వైపు ఎంతమందివెళ్లారు? ఇంజనీరింగ్ సైడ్ ఎంత మంది వెళ్లారు అని సిబ్బందిని ప్రశ్నించారు. ఈ సంవత్సరం నలుగురు మెడిసిన్ కు ఎంపికైనట్టు సిబ్బంది వివరించారు. మిగిలినవారు ఇంజనీరింగ్ వైపు వెళ్లినట్టు తెలిపారు. మీ కళాశాల నుంచి బయటికి వెళ్లిన విద్యార్థుల వివరాలు నమోదు చేస్తున్నారా? విద్యార్థినిల సంఖ్యకు అనుగుణంగా క్లాస్ రూమ్స్ ఉన్నాయా? ప్రతి క్లాస్కు ఎన్ని సెక్షన్లు ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత ఎవరైనా మాట్లాడుతారా అంటూ, విద్యార్థినిలను ఒక్కొక్కరుగా పిలిచి వారు భవిష్యత్తులో ఏవృత్తిలో స్థిరపడాలనుకుంటున్నారు.వారి తరగతి. తల్లిదండ్రుల వివరాలను, వారి ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీలతో పాఠశాల ఆవరణలో ప్రత్యేకంగా సమావేశం అయిన తర్వాత. డిన్నర్ రెడీగా ఉందా? అంతా కలిసి భోజనం చేద్దాం, పదండి అంటూ పిల్లలను వెంటపెట్టుకొని డిప్యూటీ సీఎం భోజనం చేశారు. మెనూ పాటిస్తున్నారా? భోజనాల్లో నాణ్యత ఎలా ఉంటుంది. ఈరోజు మెనూ ఏమిటి? మీకు తెలుసా? మెనూ పాటిస్తున్నారా అంటూ విద్యార్థినీలను ప్రశ్నించారు. భోజనం నాణ్యత బాగుంటుంది, మెనూ పాటిస్తున్నారంటూ విద్యార్థిని సమాధానం ఇచ్చారు. మెనూ ఫ్లెక్సీ ఎక్కడ పెట్టారు అంటూ ఆరా తీసి, ఫ్లెక్సీ దగ్గరకు వెళ్లి మెనూ చార్ట్ ను పరిశీలించారు. వసతులు, ఇబ్బందుల గురించి టీచింగ్ స్టాఫ్ ను అడిగి తెలుసుకున్నారు. ఎంత మంది స్టాఫ్ ఉండాలి? ప్రస్తుతం ఎంతమంది ఉన్నారు అడిగి తెలుసుకున్నారు.

# దీక్షను విరమించిన రైతునేత దల్లేవాల్

**న్యూఢిల్లీ, (నినాదం):** పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో సహా వివిధ రైతు డిమాండ్లపై నిరవధిక దీక్ష కొనసాగిస్తున్న రైతునేత జగీత్ సింగ్ దల్లేవాల్ ఎట్టకేలకు ఆదివారం దీక్ష విరమించారు. గత ఏడాది నవంబర్ 26 నుంచి ఆయన నిరవధిక నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. అయితే దీక్షను విరమించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు శనివారంనాడు విజ్ఞప్తి చేయడంతో దల్లేవాల్ తాజా నిర్ణయం తీసుకున్నారు. పంజాబ్‌లోని ఫతేగఢ్ సాహిబ్ జిల్లాలోని సిర్హింద్‌లో నిర్వహించిన 'కిసాన్ మహా పంచాయత్'లో నిరవధిక నిరాహార దీక్షను విరమిస్తున్నట్టు దల్లేవాల్ ప్రకటించారు. "ఆమరణ నిరాహార దీక్షను విరమించాలని మీరంతా (రైతులు) కోరారు. ఈ ఉద్యమాన్ని జాగ్రత్తగా నడిపినందుకు మీఅందరికీ రుణపడి ఉంటాను. మీ మనోభావాలను గౌరవిస్తున్నాను. మీఆదేశాలను పాటిస్తున్నాను" అని ఈ సందర్భంగా దల్లేవాల్ వ్యాఖ్యానించారు.సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర), కిసాన్ మజ్దూర్ మోర్చా (కేఎంఎం) సంయుక్త ఫోరం సీనియర్ నేత అయిన దల్లేవాల్ గత ఏడాది నవంబర్ 26న రైతు డిమాండ్లపై కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు నిరవధిక నిరాహార దీక్షకు దిగారు.గత జనవరిలో రైతులతో చర్చలకు కేంద్రం అంగీకరించడంతో ఖనౌరి నిరసన దీక్షా శిబిరం వద్దే వైద్యచికిత్స తీసుకునేందుకు అంగీకరించారు. అయితే దీక్షను మాత్రం విరమించ లేదు. ఈ నేపథ్యంలో శివరాజ్ సింగ్ చౌహాన్ శనివారం మరోసారి దల్లేవాల్‌ను దీక్ష విరమించాల్సింది గా కోరారు. రైతు ప్రతినిధులతో ప్రభుత్వం జరుపుతున్న చర్చలు కొనసాగుతున్నాయని, ముందుగా నిర్ణయించిన ప్రకారం మే 4వ తేదీ ఉదయం11 గంటలకు రైతు ప్రతినిధులతో చర్చలు జరుపుతామని హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రి బిట్టు సైతం ఇదే తరహా విజ్ఞప్తి చేశారు.

# సిద్దిపేటలో సీతారాముల కల్యాణం..

### పట్టువస్త్రాలు సమర్పించిన హరీశ్‌రావు

**సిద్దిపేట, (నినాదం):** సిద్దిపేట రామాలయంలో సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు పట్టు వస్త్రాలు సమర్పించారు. అర్చకులు హరీశ్‌రావుకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడతూ.. రాష్ట్ర ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు. ఈ రోజు దేశ వ్యాప్తంగా కూడా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం అత్యంత అంగరంగ వైభవంగా జరుగుతున్నది. సిద్దిపేటలోని రాముల వారి ఆలయంలో కల్యాణానికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగింది. ఆ సీతారామచంద్ర ఆశీస్సులతో ఈ దేశం, రాష్ట్రం అభివృద్ధి వైపు పయనించి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని.. సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, పాలకులకు మంచి భక్తిని ముక్తిని కలిగిస్తూ.. వారికి మంచి పాలన అందించే విధంగా రాముల వారి ఆశీస్సులు ఉండాలని కోరుతున్నాను అని హరీశ్‌రావు పేర్కొన్నారు.




# అక్కడ రామతిలకం.. ఇక్కడ రామసేతు..

**న్యూఢిల్లీ, (నినాదం):** రామేశ్వరంలో పాంబన్ వంతెన ప్రారంభించడానికి శ్రీలంక నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారంనాడు తిరిగివస్తూ ఏరియల్ వ్యూలో "రామసేతు"ను ను దర్శించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను సామాజిక మాధ్యమం "ఎక్స్"లో ప్రధాని షేర్ చేస్తూ, రామసేతు దర్శన భాగ్యం కలగడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు తెలి పారు. తాను రామసేతును దర్శించిన సమయంలోనేఅయోధ్యలో బాలరామునికి సూర్యుడు తనకిరణాలతో తిలకం దిద్దారని అన్నారు. ఇది "దైవిక యాదృచ్ఛికం" అని సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలే దేశాన్ని నడిపించేరాముడి అద్భుత శక్తిని పునరుద్ఘాటిస్తాయని అన్నారు."కొద్ది సమయం కిందటే శ్రీలంక నుంచి తిరిగివస్తుండగా రామసేతు దర్శన భాగ్యం లభించింది. ఇదే సమయంలో దైవిక యాదృచ్ఛికంగా అయోధ్యలో సూర్య కిరణాలు బాలరాముని నుదట తిలకం దిద్దాయి. రెండింటిని దర్శించే భాగ్యం దక్కింది. శ్రీరామచంద్ర ప్రభువు మనందరి సంఘటిత శక్తి. ఆయన ఆశీస్సులు ఎప్పటికీ మనందరిపై ఉండాలని కోరుకుంటు న్నాను" అని మోదీ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. రావణాసురుని వధించి, సీతమ్మ చెరను విడ పించేందుకు శ్రీరాముడు తన సేనతో కలిసి లంకకు నిర్మించినవంతెనే 'రామసేతు'. రామ నవమి సందర్భంగా వివిధ అభివృద్ధి ప్రాజెక్టు లతో పాటు పాంబన్ సముద్ర వంతె నను ప్రారంభించేందుకు ప్రధానిమోదీరామే శ్వరం వచ్చారు. కొత్తగా రామేశ్వరం–తాంబ రం రైలు సర్వీసును మోదీ ఆదివారం ప్రారంభించారు. బ్రిడ్జి కింద నుంచి కోస్ట్‌గార్డ్ నౌక ప్రయాణించేందుకు కూడా పచ్చజెండా ఊపారు.

# కంచె గచ్చిబౌలిలోనే ఏఐ పుట్టిందా..!

**నల్లగొండ బ్యూరో, నినాదం:** సీఎంరేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రివ్యూలో ఆయన మాట్లాడినట్టు వచ్చిన ప్రకటన ఆస్థా యిలో జరగాల్సిన రివ్యూలా లేదనీ,సీఎం తీరు రాష్ట్ర ప్రతిష్ఠను దిగజార్చేలా ఉందని మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. సీఎం వ్యాఖ్యలపై జగదీష్‌రెడ్డి సూర్యాపేటజిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన సీఎంపై వ్యంగ్యాస్త్రాలు చేశారు. సీఎం కంచె గచ్చిబౌలి వాస్తవాలను ఏఐకి ముడి పెట్టడం హాస్యాస్పందంగా ఉందని, అందుకు సంబంధిత శాఖల అధికారులు,ఆయన అనుచ రులు ఇస్తున్న సలహాలపై పునరాలోచన చేసి మాట్లాడితే బాగుండేది అన్నారు. అందుకు సీఎం తీరుపై సామాన్య ప్రజలు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నట్లు వెల్లడించారు. సుప్రింకోర్టు ఆదేశాలను సైట్ దిక్కరించడమే రేవంత్ ఓ పనిగా పెట్టుకున్నాడని విమర్శించారు. ఏఐ యూనివర్సిటీ పెడతానన్న రేవంత్ ఆ విషయంలో ముందుకు సాగుతాడా అని అనుమానం వ్యక్తం చేశారు.ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ అనే పేరుకన్నా మీ అనుముల ఇంటెలిజెన్స్ నీ నమ్ముకోవడమే మంచిదనీ ఆయన భావిస్తున్నట్లు ఉందని విమర్శించారు. నెమలుల అరుపులు, జింకలు,ఊర కుక్కలు చావులు,బుల్డోజర్లు కూడా ఏఐ సృష్టేనా అని ప్రశ్నించారు. లేనివి సృష్టించడం, తప్పుడు ప్రచారాలు చేయడం కాంగ్రెస్ కి,రేవంత్ కు అలవాటే కానీ తమకి లేదన్నారు.అసలు కంచె గచ్చిబౌలి విషయంలో రాజకీయాలు మాట్లాడలేదని,ఒకవైపు రాష్ట్రం నష్టపోతుందనీ,జరిగినఅభివృద్ధి అంతా వెనక్కి పోతుందనే బాధతో తామూ మాట్లాడిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.దీనికి తోడు జాతీయంగా రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటుందనే ఆవేదనే తమకి ఉందన్నారు.చైనా,పాకిస్తాన్ యుద్ధాలకు ఇక్కడ ఏఐకిసంబంధం ఏమిటన్నారు.దీనిపై సుప్రీంకోర్టు



సుమోటోగా తీసుకున్నప్పుడే వాళ్ళ ఆలోచన మార్చుకోవాల్సిందన్నారు.యూనివర్సిటీనే మార్చుతామన్నా రేవంత్ లీకులు కూడా వారి అనాలోచితంగా తాము భావిస్తున్నట్లు చెప్పారు.కొత్తగాయూనివర్సిటీ అనుకుంటున్న ఆదగ్గరే 400 ఎకరాలుఎందుకు ఇచ్చుకోలేక పోతున్నారని వాపోయారు. విద్యార్థులు,ప్రజలమధ్య పెట్టడం,వారిని ఆలోచనలను తక్కువ అంచనా వేయడం సీఎంకి సరికాదన్నారు. ఇప్పటికైనా సీఎం తనఅనాలోచిన పనులు మానుకుని రాష్ట్ర అభివృద్ధిపై దృష్టిపెడితే ప్రజలు దేవిస్తారని,లేకుంటే వారిశాపనార్థాలు వూరికే పోవన్నారు.ఆయనవెంట మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్,నాయకులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్,మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్,పుట్టకిషోర్ తదితరులు ఉన్నారు.

IN THE COURT OF HON'BLE SENIOR CIVIL JUDGE - CUM - CHIF JUDICIAL MAGISTRATTE: MEDCHAL-MALKAJGIRI DIST AT: KUKATPALLY
O.S. No. 45 OF 2025

BETWEEN:
Yaada @ Yadda Ramulamma and 6 others ..Plaintiffs

AND

The Tahsildar / Mandal Revenue Officer Kukatpally, Kukatpally Mandal, M.M District and another ...Defendants

To,
All Concerned
Take Notice that the plaintiffs have filed the suit bearing O.S. No.45 of 2025 for declaring the plaintiffs are the legal heirs of the deceased Sri. Yadda Srisailam and his scheduled property of House bearing No.5-6-137/6/1D/3 having GHMC PTIN No.1140503873 situated at plot No. 47/1 in Sy. No. 168/A for the land admeasuring 200 Sq. Yds or equivalent to 167.2 Sq. Mts, with built up area 1080 Sq.ft at Moosapet Village, Kukatpally Municipality, Balanagar Mandal, having registered document no. 10437/1991 registered at SRO Ranga Reddy (RO) bounded by North: Plot No. 58, South: Plot No. 47, East: Plot No.39, West: 30'0 Feet Wide Road.
The above said case is posted on 10-04-2025 for appearance in the said Court at 10.30 AM. If any person has objection he may appear in person or with their counsel before the Hon'ble court. In default, the matter will be taken up, heard and decided exparte in your absenee. This Notice is issued as per the direction of the Hon'ble Court.

// BY ORDER OF THE COURT//

Sd/-
G. Chandra Sekhar,
Advocate
Flat No:201, Ravi Teja Apartments,
Near Almas Hotel, S.R. Nagar
Hyderabad - 500038:
Ph. No: 8639131906/9059101914


## శ్రీ రాముడి ఆశీస్సులతో..

# ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి





• డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):** సికింద్రాబాద్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలలో డిప్యూటీ మేయర్ దంపతులు శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయుసీ రాష్ట్ర అధ్యక్షుడుమోతే శోభన్ రెడ్డి పాల్గొన్నారు. సీతా రాముళ్ళ ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని.. శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ పరిధిలోని తార్నాక డివిజన్‌లోని భజన సమాజం లాలాపేట, సిరిపురి కాలనీ, హనుమాన్ నగర, చిలకలగూడ లోని చింతబవి శ్రీ సీతారామ ఆంజనేయ సాయిబాబా శివాలయంలో జరిగిన సీతారాముల కళ్యాణోత్సవాలలో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం లాలాపేటలోని శ్రీ సీత రామాంజనేయ భజన సమాజం వద్ద భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ధర్మానికి, నీతికి, విలువలకు, సుపరిపాలనకు నిలువుటద్దం శ్రీ రాముడు అన్నారు.

తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాముడి లాగా సుపరిపాలన అందిస్తూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం దేశం అబ్బురపడేలా పాలన కొనసాగిస్తూ దశాబ్దాల సమస్యలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఆ జగదాబి రాముడి అనుగ్రహంతో ప్రజలంతా కష్టాలు తొలిగి, ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ లాల్, రాజు, పోచయ్య , ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE
కార్పొరేట్ కార్యాలయం 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015, తమిళనాడు, భారతదేశం. బ్రాంచ్ చిరునామా: డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ -520008
www.hindujahousingfinanace.com.

డిమాండ్ నోటీసు

క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తిని HHFL నుండి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందారు. మీరు తిరిగి చెల్లించడంలో విఫలమైనారు, కావున మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. బకాయిల రికవరీ కోసం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద చివరిగా తెలిసిన చిరునామాలకు డిమాండ్ నోటీసు పంపడమైనది. కానీ అవి అందజేయబడకుండా తిరిగి వచ్చాయి. అందువల్ల దీనిలోని విషయాన్ని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా ప్రచురించబడుతున్నాయి. రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, హామీదారు, సెక్యూరిటీలు, బకాయిలు, సెక్షన్ 13(2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు దాని కింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ ఎల్ఎఎన్/రుణ మొత్తం | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీస్ తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | శ్రీ షేక్ ఖాజా వాలి (రుణగ్రహీత), 2. శ్రీమతి షేక్ సూరియా బేగం (సహ-రుణగ్రహీత) నివాసం: 7-2-298-3 మొలకల్మూరు రోడ్, మొలకల్మూరు రోడ్, గాంధీ, రాయదురగ&ం, రూరల్, రాయదుర్గం, ఆంధ్ర ప్రదేశ్, భారతదేశం - 515865. లోన్-నం. KA/BLY/RYDM/A000000013 & రూ. 3,260,0000. | 05-12-2024 | 22.03.2025 & Rs-32,07,079 (రూపాయలు ముప్పై రెండు లక్షల ఏడు వేల డెబ్బై తొమ్మిది) |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ:- అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు రాయదుర్గం సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో, అనంతపురం జిల్లాలోని రాయదుర్గం పట్టణ మునిసిపాలిటీ పరిధిలో, రాయదుర్గం పట్టణంలోని మొలకల్మూరు రోడ్డులోని డోర్ నెం.7-4-493/12 ఇంటి సమీపంలో ఉన్న 6.30 ఎకరాల విస్తీర్ణము గల భూమిలోని సర్వే నెం. 269-2లో ఉన్న ఆర్ఎస్ భూమిలో ఏర్పడిన ఓపెన్ సైట్. ఈ క్రింది కొలతలు మరియు సరిహద్దులతో: తూర్పు - పడమర: 125 అడుగులు లేదా 37.92 మీటర్లు మరియు ఉత్తరం - దక్షిణం: 10 అడుగులు లేదా 3.03 మీటర్లు, మొత్తం కొలతలలో తూర్పు - పడమర: 12 అడుగులు మరియు ఉత్తరం - దక్షిణం: 30 అడుగులు. సరిహద్దులు :- తూర్పు : చిందనూరు శ్రీనివాసులు, నాగరాజు, బదరీనారాయణ మరియు ఇతరుల ఆస్తి, పశ్చిమం : రాయదుర్గం నుండి మొలకాల్మూరు రోడ్డు, ఉత్తరం : తాటిచర్లఖమరున్నిస్సా ఆస్తి, దక్షిణం : శ్రీమతి. షేక్ సూర్యా బేగం మిగిలిన ఆస్తి. | | |
| 2. | శ్రీ వరికూటి సాయి చరణ్ తేజ రెడ్డి (రుణగ్రహీత), 2. శ్రీ వరికూటి హనుమంతరెడ్డి వి (సహ-రుణగ్రహీత) నివాసం: 4-1131-బి-1 శ్రీనిలయ అపార్ట్‌మెంట్, కళ్యాణదుర్గ రోడ్, జొన్నా బరన్ మార్ట్ లేన్ ఎదురుగా, పాపంపేట, అనంతపురం, రూరల్, ఆంధ్రప్రదేశ్, భారతదేశం. లోన్-నం. KA/BLY/SIRU/A000000001 & రూ. 1,230,000. | 05-12-2024 | 22.03.2025 & Rs. 12,15,309 (రూపాయలు పన్నెండు లక్షల పదిహేను వేల మూడు వందల తొమ్మిది) |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ:- రాయదుర్గం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని అనంతపురం జిల్లా, రాయదుర్గం తాలూక, డి.హీరేహాల్ మండలం, దొడగట్ట పంచాయతీ పరిధిలోని సంజీవరాయుని కోట గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 212-ఎ, వార్డు నెం. 2, అస్సెస్‌మెంట్ నెం. 7, డోర్ నెం. 2-22 గల ఖాళీ స్థలముతో ఇల్లు యావదాస్తి. ఈ క్రింది కొలతలు మరియు సరిహద్దులతో: కొలతలు. తూర్పు - పడమర: 21 అడుగులు లేదా 6.37 మీటర్లు మరియు ఉత్తరం - దక్షిణం: 53 అడుగులు లేదా 16.07 మీటర్లు, ఇందులో నిర్మించబడిన ఏరియా కొలతలు తూర్పు - పడమర: 21 అడుగులు లేదా 6.37 మీటర్లు మరియు ఉత్తరం - దక్షిణం: 53 అడుగులు లేదా 16.07 మీటర్లు, మొత్తం విస్తీర్ణము 1113 చదరపు అడుగులు లేదా 123.66 చదరపు గజాలు. సరిహద్దులు:- తూర్పు: ఆంజినేయరెడ్డి ఆస్తి, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: రోడ్డు. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీతలు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడుతున్నారు. విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ గల నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేదీ: 07.04.2025, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.,


# ఎస్ఆర్ఎస్ తిప్పలు.. చుక్కలు చూపిస్తున్న అధికారులు.?

• మూడు శాఖల మధ్య నలిగిపోతున్న ప్రజలు
• వచ్చిన దరఖాస్తులు 65,209.. పరిష్కరించినవి 18,831 మాత్రమే
• ఈనెల 30 వరకు గడువు పెంచిన ప్రభుత్వం




**కోదాడ(నినాదం):** నాన్ లేఅవుట్, ఇంటి జాగల రెగ్యులైజేషన్ కు ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు గడువు పొడిగించింది. దరఖాస్తుదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సరిచేయకుండా నిర్లక్ష్యం చేస్తే గడువు పెంచినా లాభముండదు. 25 శాతం రిబేట్తో గవర్నమెంట్ ప్రకటించిన రెగ్యులైజేషన్ సక్సెస్ కావడానికి కలెక్టర్ లేక మరో ఉన్నతాధికారి ఆధ్వరంలో రోజువారీగా రివ్యూ చేయాలి. మున్సిపాలిటీలలో కంప్లైంట్ బాక్సు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామాల్లో నత్తనడకన సాగుతున్న ఎల్ఆర్ఎస్పై ప్రత్యేక ఫోకస్ పెడితేనే ఫలితం ఉంటుందనా పలువురు అభిప్రాయపడుతున్నారు. ఖజానా నింపుకోవాలనే క్రమంలో అధికారుల తొందరపాటుతో దరఖాస్తుదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. మూడు దశల్లో జరగాల్సిన ప్రక్రియను తొందరగా పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు దరఖాస్తుల తీరు మారుతున్నదన్న విమర్శలూ వినిపిస్తున్నాయి. ఒకే సర్వే నంబర్లో ఒకరికి ఎల్ఆర్ఎస్ అప్రూవ్ రాగా, మరో దరఖాస్తుదారుడికి అదే సర్వే నంబర్లోని స్థలం ప్రొహిబిటెడ్ జాబితాలో ఉన్నదని ఆన్లైన్లో కనిపిస్తున్నది. దీంతో కొందరు తమ విలువైన స్థలాలను ప్రొహిబిటెడ్ జాబితా నుంచి తొలగించుకునేందుకు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. సరైన సర్వే చేయకుండానే చాలా మంది స్థలాలను నిషేధిత జాబితాలో చేర్చారని ఆరోపణలు వస్తున్నాయి. సమీపంలో లేని ప్రభుత్వ భూములు, చెరువు స్థలాలకు సంబంధించిన సర్వే నంబర్లను పట్టా భూముల్లో చేర్చడంతో అవి కాస్త ప్రొహిబిటెడ్ జాబితాలో చేరిపోయాయి. వీటిపై ముందుగా పరిశీలించకుండానే ఫీజులు చెల్లించాలని దరఖాస్తుదారులపై ఒత్తిడి చేస్తుండడంతో వారు ఆందోళనకు గురవుతున్నారు.

ఒకవేళ ఫీజు కట్టిన తర్వాత రెండు, మూడో దశ పరిశీలనలో స్థలంపై ఏదైనా వివాదం ఉంటే అప్పటికే ప్రభుత్వానికి చెల్లించిన ఫీజు తిరిగి వాపసు వస్తుందో లేదోనన్న అయోమయంలో దరఖాస్తుదారులు ఉన్నారు.

**డబ్బులు చెల్లించినా ఎల్-1 దశలోనే..**

ఖాళీ స్థలాలను కొన్ని ఏండ్ల కింద కొనుగోలు చేశారు. అయితే ఆ వెంచర్ జీపీ లేఅవుట్లలో ఉందని చెప్పడంతో గత ప్రభుత్వం ఎల్ఎర్ఎస్. కట్టుకునే వెసులుబాటు కల్పించింది. దీంతో 19-10-2020లో ఫీజు చెల్లించి నమోదు చేసుకున్నారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు పూర్తి ఫీజు చెల్లించి తమ స్థలాలను రెగ్యులరైజ్ చేసుకోవాలని సూచించి, గత నెల 30 వరకు గడువు విధించింది. దీంతో పలువురు లక్షలను ప్రభుత్వానికి చెల్లించారు. అయితే ఇందుకు సంబంధించి స్థలం రెగ్యులరైజ్ అయినట్లు ప్రొసిడింగ్ కాపీ ఇంతవరకు పలువురికి అందలేదు. దీనిపై ఆ పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాల్లో సంప్రదించగా.. మీ అప్లికేషన్ ఇంకా ఎల్-1 దశలోనే ఉన్నదని, ఎల్-1, ఎల్-2, ఎల్-3 స్థాయిలో పరిశీలన పూర్తయిన తర్వాతనే క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తయినట్లని చెబుతున్నారు. మరి ఆయా దశల్లో ఏవైనా అవాంతరాలు ఏర్పడితే కట్టిన ఫీజు వాపసు చేస్తారా ? అని సదరు ఎవరైనా అడిగితే.. ఆ విషయం తమకు తెలియదని అధికారులు సమాధానం చెబుతున్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ఫోన్ చేసి డబ్బులు కట్టించడం వరకే మా పని అని, మిగతా వివరాలపై తమకు స్పష్టత లేదని చెబుతున్నారు. లక్షలకు పైగా ప్రభుత్వానికి ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించి ప్రొసీడింగ్ కాపీ కోసం ఎదురు చూడాల్సి వస్తున్నదని పలువురు బాధితులు వాపోతున్నారు.

**గందరగోళంగా ప్రక్రియ..**

జిల్లా వ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ కోసం 65,209 మంది దరఖాస్తు చేసుకోగా ఇందులో పరిష్కరించినవి 18,831 మాత్రమే, ఇంకా మిగిలిన 46378 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. ఇందులో కూడా సరైన పత్రాలు లేని కారణంగా కొన్ని దరఖాస్తులను తిరస్కరించారు. అలాగే కొన్ని స్థలాలు ఎన్టీఎల్, బఫర్ జోన్ల పరిధిలో ఉన్నాయంటూ మరో కొన్నింటిని దరఖాస్తులను ప్రొహిబిటెడ్ జాబితాలో పెట్టారు. ఫీజు చెల్లించినప్పటికీ ఇంకా వివిధ దశల్లో సదరు స్థలాలపై విచారణ జరుపాల్సి ఉంటుందని, ఆ తర్వాతే సంబంధిత స్థలం పూర్తిగా రెగ్యులరైజ్ అయినట్లు అని అధికారులు చెబుతున్నారు.

**మూడు శాఖల మధ్య నలిగిపోతున్న ప్రజలు..**

ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగా ఎల్ఆర్ఎస్ అమలులో అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఈ మూడు శాఖల అధికారులు వివిధ కారణాలతో దరఖాస్తుదారులకు చుక్కలు చూపిస్తున్నారు. ఒక శాఖకు వెళ్లి క్లారిటీ కోరితే, మరో శాఖకు వెళ్లాలని సూచించడం, అవసరమైన ధ్రువపత్రాలు సమర్పించినప్పటికీ మరిన్ని డాక్యుమెంట్లు కావాలని నిర్దేశించడం వంటి పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని కేసుల్లో, ఒక శాఖ నిర్దేశించిన నిబంధనలను మరో శాఖ పట్టించుకోకపోవడం, దరఖాస్తుదారులకు క్లారిటీ లేకపోవడం వల్ల అనుమతుల ప్రక్రియ నెమ్మదిస్తోంది. ముఖ్యంగా మొబైల్ యాప్ ద్వారా దరఖాస్తు వ్యవస్థ రూపొందించినప్పటికీ, యాప్లో తరచూ టెక్నికల్ సమస్యలు వస్తున్నాయి. అప్లికేషన్ లోడ్ అవ్వకపోవడం, డేటా అప్లోడ్ కాని సమస్యలు దరఖాస్తు దారులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలపై సంబంధిత అధికార యంత్రాంగం తక్షణం స్పందించి, యాప్ పనితీరును మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలి. అలాగే, వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటుచేయడం ద్వారా, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించవచ్చు. డిజిటల్ వ్యవస్థను ప్రభావవంతంగా అమలు చేయడంలో ప్రభుత్వం మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

## మహిళల అభ్యున్నతికి..

# కాంగ్రెస్ పెద్దపీట





• రంగారెడ్డి జిల్లా మహిళ అధ్యక్షురాలు పామేన జ్యోతి భీమ్ భరత్

**చేవెళ్ల, ఏప్రిల్ 06(నినాదం న్యూస్):** ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకాన్ని ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేయాలని,ప్రతి మహిళా కార్యకర్త ముందుకు రావాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షు రాలు మతి.శ్రీజ్యోతి భీమ్ భరత్ పామేన పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మతి.శ్రీజ్యోతి భీమ్ భరత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మహిళా విభాగం సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళాలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని,నేడు స్త్రీలు బయటకు వచ్చి పురుషులతో పోటీగా చదువుతూ,రాజకీయం చేస్తూ తమ విజయాన్ని సొంతం చేసుకుంటున్నారు అని,ఆధునిక కాలంలో ఆడది అబల కాదు సభల అనగా పురుషులతో సమాన స్థాయికి చేరుకోగలరని ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ప్రతి పథకాన్ని ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేయాలని,పార్టీ పిలుపును స్వీకరించి ప్రతి మహిళా కార్యకర్త ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు,జనరల్ సెక్రటరీ,సెక్రటరీ,జిల్లా నాయకులు,శేరిలింగంపల్లి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు,బ్లాక్ ప్రెసిడెంట్లు, మండల్ ప్రెసిడెంట్లు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం



**కొడంగల్, ఏప్రిల్ 06 (నినాదం న్యూస్):** సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా ఆలయాల్లో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం జరిగింది. కిక్కిరిసిన భక్త జన సందోహం, అర్చకుల వేద మంత్రోచ్చారణలతో ఆలయాలు కిటకిటలాడాయి. భద్రాద్రి రాముడి కళ్యాణ మహోత్సవం భక్తి పారవశ్యంతో జరుపుకున్నారు.బొంరాస్ పేట్ మండల కేంద్రం లోనీ భక్త సమాజం ప్రాంగణంలో శ్రీ సీతారామచంద్రుల కళ్యాణ మహోత్సవాన్ని భద్రాచలంను తలపించేలా అత్యంత వైభవోపేతంగా జరిపారు.గ్రామ పురోహితులు జోషీ శ్రీనివాస్, జోషీ సత్య నారాయణ, జోషీ భరద్వాజ్ లు లోక కళ్యాణ రాముడి కళ్యాణం లోనీ ఒక్కో ఘట్టాన్ని అద్భుతంగా విశదీకరించారు. సీతా రాముల కళ్యాణ వీక్షణం వల్ల కలిగే శుభ ఫలితాలను భక్తులకు తెలియజేశారు. సీతారామచంద్రుల వలె ఆదర్శ ప్రాయంగా ప్రతి కుటుంభం మెలగాలని అర్చకులు ఆకాంక్షించారు. భద్రాచలంలో వలె 11.55 నిమిషాలకు జోషీ శ్రీనివాస్ వేద మంత్రోచ్చారణలు చేస్తుండగా జోషీ సత్యనారాయణ అమ్మవారి అత్యంత పవిత్రమైన మంగళ సూత్రాలు భక్తులకు ప్రదర్శింప జేసి,కళ్యాణోత్సవం లో కూర్చున్న జంటలచే మాంగల్య ధారణ గావించారు. అనంతరం భక్త సమాజ ప్రాంగణంలో విచ్చేసిన భక్తులకు ఉత్సవ కమిటి ఆధ్వ ర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి, పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు.

## ఘనంగా సీతారాముల కల్యాణం





**శేరిలింగంపల్లి ప్రతినిధి(నినాదంన్యూస్):** శ్రీరామ నవమి పురస్కరించుకొని హఫీజ్ పేట్ డివిజన్ లో ఓల్డ్ హఫీజ్ పేట్ గ్రామంలో లో కాంగ్రెస్ సీనియర్ నేత బాలింగ్ గౌతమ్ గౌడ్ గారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా రాములు వారీ కళ్యాణ కార్యక్రమం నిర్వహించారు ఇందులో బాగంగా గ్రామ పెద్దలు మహిళలు యువకుల పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది కార్యక్రమంలో గౌ పీఏసీ ఛైర్మన్ అరెకెపూడి గాంధీ మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాస్ చైర్మన్ జెరిపేటి జైపాల్ మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ హఫీజ్ పేట్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి



• బీజేవైఎం జిల్లా నాయకులు కరుణాకర్ రెడ్డి

**చేవెళ్ళ, ఏప్రిల్ 06(నినాదం న్యూస్):** ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని బీజేవైఎం రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం చేవెళ్ల మండల పరిధి గుండాల గ్రామంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా బీజేవైఎం సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి హాజరై పార్టీ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జన సంఘ్ నుంచి 1980 ఏప్రిల్ 6న శ్యాం ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్ పేయి, ఎల్ కే అద్వానీ ఆధ్వర్యంలో బిజెపి అవతరించిందన్నారు. ఇద్దరూ ఎంపీలతో మొదలైన బిజెపి వరుసగా మూడోసారి అధికారంలోకి రావడం జరిగిందని, ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అభివృద్ధి చెందని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మడం లేదని.. భారతీయ జనతా పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్, మల్లారెడ్డి, కృష్ణ, బాబు, రాజేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, సత్తయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో..

# శ్రీ సీతారాముల కల్యాణోత్సవం



**అల్వాల్, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిధి మచ్చ బొల్లారం మార్కెట్లో ఆదివారం సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణం కనుల పండుగ జరిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు రాజశేఖర్ రెడ్డి సతీమణి మమతా రెడ్డి, అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వేదిక వద్ద భక్తి గీతాలు ఆలపించిన చిన్నారులకు వారి చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సురేష్ సేవా సమితి అధ్యక్షుడు నార్ల సురేష్ అతిధులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నార్ల సురేష్ మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం ప్రజల సుఖ సంతోషంగా ఉండాలని సీతారాముల కళ్యాణం వాడవాడల చేస్తారని, లోకానికి వారు ఆదర్శ దంపతులని, ప్రజలకు కష్టం లేకుండా పాలన చేసే రామరాజ్య పాలనగా పేరు తెచ్చుకున్నాడని వెల్లడించారు.

## కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం





• దర్శించుకున్న సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా

**జిన్నారం/ పటాన్‌చెరు, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):** శ్రీరామనవమి పురస్కరించుకొని పటాన్‌చెరు నియోజకవర్గంలోని అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమీన్‌పూర్ గ్రామం, రాఘవేంద్ర కాలనీ, లింగమయ్య కాలనీ, టైలర్స్ కాలనీ, సెంథన్ గ్రీన్ హోమ్స్, పటేల్‌గూడ గ్రామం, హరివిల్లు టౌన్‌షిప్ తదితర ప్రాంతాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ మహోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ , సీతారాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీతారాముల దివ్య కల్యాణాన్ని తిలకించడం అదృష్టంగా భావిస్తున్నాను. పుణ్యదంపతులైన సీతా రాముల ఆశీస్సులతో అందరి జీవితాల్లో శాంతి, సంపత్తి, సంతోషం వెల్లివిరియాలని కోరుకుంటు న్నాను. ప్రతి ఇంటిలోనూ సత్సంగం, సద్బుద్ధి కలగాలని కోరుకుంటూ, ప్రతి ఒక్కరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కామ్రేడ్ బిటి రణదీవే స్ఫూర్తితో..

# కార్మిక హక్కుల కోసం పోరాడాలి


• సిఐటియు మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):** బీటీ రణధీవే వర్ధంతి సందర్భంగా షాపూర్ నగర్ సిఐటియు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్ సిఐటియు, సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు పసుల అంజయ్య పాల్గొని మాట్లాడుతూ భారత కార్మిక ఉద్యమ నిర్మాత కామ్రేడ్ బిటి రణదీవే స్వాతంత్ర పోరాటంలో పాల్గొంటూ కార్మిక కష్టజీవుల హక్కుల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించారని అన్నారు.ఈ దేశంలో కార్మిక సంఘాలకు కేంద్రబిందువుగా ఉన్న విప్లవకర ట్రేడ్ యూనియన్ సీఐటీయూ ని స్థాపించడంలో కామ్రేడ్ రణదీవే ప్రముఖ పాత్ర వహించారని పేర్కొన్నారు. ఆర్థిక పోరాటాలతో పాటు సామాజిక సాధన కోసం కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాల నిర్వహించాలని తెలిపారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితో కార్మిక హక్కుల సాధన కోసం, కనీస వేతనాల కోసం పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు డి కరుణాకర్ కే శీను మధు, మల్లారెడ్డి యాదవ రెడ్డి ,భాషా వీరేష్, దుర్గానాయక్ పాల్గొన్నారు.

# యువతలో సామాజిక బాధ్యత పెంపొందించాలి

• బాలయ్యనగర్ అధ్యక్షులు నగేష్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ మహాదేవపురం బాలయ్య బస్తీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కుత్బుల్లాపూర్ ఇంచార్జి బొర్రం బాబు, బాలయ్య బస్తీ అధ్యక్షులు ఈ. నగేష్ ఆధ్వర్యం లో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంస్థ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ జాతీయ ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ ద్వారా యువతను చైతన్య పరచి, వారిలో సామాజిక బాధ్యతను పెంపొందింప చేయాలని సూచించారు. ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారానికి నేషనల్ ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ ముందుండి పని చేయాలని పేర్కొన్నారు. అనంతరం ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ స్టేట్ చైర్మన్ నవోదయ సిద్దు సలహాలు, సూచనలు తీసుకుంటూ విద్యార్థులు, యువత, ప్రజలు అన్యాయానికి గురవుతున్న ప్రతి ఒక్కరి కోసం సంస్థ ముందుండి వారి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పనిచేయాలని తెలిపారు. ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ రాజ్యాంగాన్ని కాపాడుతూ, రాజ్యాంగ హక్కులను గౌరవిస్తూ ప్రతి పౌరుడికి చట్టాలపై, సమాజంలో అవగాహన కలిగిస్తూ సంస్థ అభివృద్ధికి పాటుపడదామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ. పార్వతి, చిన్న, కృష్ణ, హనుమంత్, శేఖర్, మానయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య 'భారతం'




నానాటికి దేశ వ్యాప్తంగా కోట్లాది ప్రజల ఆరోగ్య హక్కుకు ముప్పు పెరుగుతోంది. కాలుష్యం వాతావరణ సంక్షోభానికి, స్వచ్ఛమైన గాలిని పీల్చుకునే హక్కును దూరం చేస్తోంది. వాయు కాలుష్యం ప్రతి ఐదు సెకన్లకు ఒక ప్రాణాన్ని తీస్తోంది. ప్రపంచంలో 140 దేశాలు తమ రాజ్యాంగంలో ఆరోగ్యాన్ని మానవ హక్కుగా గుర్తించాయి. అయినా కూడా చాలా దేశాలు తమ ప్రజలు ఆరోగ్య సేవలను పొందేందుకు అర్హులని నిర్ధారించడానికి చట్టాలను ఆమోదించడం లేదా ఆచరణలో పెట్టడం గానీ లేదు. నాణ్యమైన ఆరోగ్య సేవలు, సురక్షితమైన తాగునీరు, స్వచ్ఛమైన గాలి, మంచి పోషకాహారం, నాణ్యమైన నివాసం, మంచి పని పర్యావరణ పరిస్థితులు, స్వేచ్ఛను పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది.

**మన దేశంలో హక్కులు:**
మనదేశంలో రాజస్థాన్ ప్రభుత్వం ఆరోగ్య హక్కు బిల్లును ఆమోదించిన తొలి రాష్ట్రంగా నిలిచింది. ఇది రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఒక్కరికీ అన్ని ప్రజారోగ్య సౌకర్యాలలో ఉచిత సేవలను పొందే హక్కును కల్పిస్తుంది. పశ్చిమ్ బంగా ఖేత్ మజ్దూర్ సమితీ కేసులో సుప్రీంకోర్టు 'సంక్షేమ రాజ్యంలో ప్రజల సంక్షేమాన్ని కాపాడటం ప్రభుత్వ ప్రాథమిక కర్తవ్యమని, ప్రజలకు తగిన వైద్య సదుపాయాలను అందించడం ప్రభుత్వ బాధ్యత' అని పేర్కొంది. అలాగే పర్మానంద్ కటారా వెర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో ' బాధితుడు అమాయకుడైనా, నేరస్థుడైనా సరే తగిన నైపుణ్యంతో ప్రాణాలను రక్షించడం వైద్యుని వృత్తి పరమైన బాధ్యత అని తెలిపింది. రాజ్యాంగంలో ఆర్టికల్ 21 జీవించే హక్కును కల్పించింది. అలాగే ఆర్టికల్స్ 38, 39, 42, 43, 47 లలో రాష్ట్రాలు ప్రజలకు కల్పించవలసిన ఆరోగ్యానికి సంబంధించిన బాధ్యతలను తెలుపుతున్నాయి.

**మన దేశంలో ఆరోగ్య పరిస్థితి:**
భారత్‌లో దాదాపుగా దేశ జనాభాలో 11.4 శాతం మధుమేహంతో జీవిస్తున్నారని 'లాన్సెట్' తెలిపింది. దాదాపు 13.6 కోట్ల మందికి ప్రీడయాబెటిస్ ఉందని కేంద్ర ఆరోగ్య శాఖ అధ్యయనాలు తెలుపుతున్నాయి. వీటికి సాధారణ డయాబెటిస్ అదనం. గ్రామీణ ప్రాంతాలతో పోల్చితే పట్టణ ప్రాంతాల్లోనే మధుమేహం ఎక్కువ. దేశంలో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. పౌష్టికాహార లోపం మరో సవాలు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం 5 సంవత్సరాలు లోపు వయస్సు

> దేశాభివృద్ధి ప్రజల ఆరోగ్యంమీద ఆధారపడి ఉంటుంది. ఆదాయ అసమానతలు, పేదరికం, విద్య, సామాజిక చైతన్యం, వైద్యుల అందుబాటు, నివసించే ప్రదేశం, భౌతిక వాతావరణం, పర్యావరణం, కాలుష్యం, సామాజిక పరిస్థితులు, ప్రకృతి విపత్తుల్లాంటి అనేక అంశాలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ఆరోగ్యం అంటే కేవలం ఏటువంటి ఆరోగ్య సమస్యలు లేకపోవడమే కాదు. మనిషి శారీరకంగాను, మానసికంగాను, సామాజికంగాను, ఆర్థికంగాను, తను ఉన్న పరిసరాలలో హాయిగా జీవించడాన్ని ఆరోగ్యం అంటారు.



ఉన్న పిల్లలలో 35.5 శాతం మంది వయసుకు తగ్గ ఎత్తు లేరు. 19.3 శాతం మంది ఎత్తుకు తగిన బరువు లేరు. 32.1 శాతం మంది వారి వయస్సుకు తగ్గ బరువు లేరు. 3 శాతం మంది అధిక బరువుతో బాధ పడుతున్నారు. 15 నుండి 49 మధ్య వయస్సు గల వారిలో 18.7 శాతం మందిలో పోషకాహారలోపం ఉంది. రక్తహీనత కూడా ఎక్కువ మందిలో ఉంది. ప్రపంచంలో తలసరి పడకల సంఖ్య తక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశం ఒకటి. ప్రతీ పదివేల జనాభాకు 15 పడకలు అందుబాటులో ఉన్నాయి. 'ఆరోగ్యంపై పెట్టుబడి పెట్టడం, వ్యాధులను నివారించడం, మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం, సాంకేతికతను మరింత అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచాలి ' అని జాతీయ ఆరోగ్య విధానం 2017 తెలిపింది. ఇది 2025 నాటికి క్యాన్సర్, హృదయ సంబంధ వ్యాధులు, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, మధుమేహ అకాల మరణాలను 25 శాతం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 'భారతదేశ వృద్ధాప్య జనాభా 2050 నాటికి మొత్తం జనాభాలో 20.8%కి రెట్టింపు అవుతుందని ఇండియా ఏజింగ్ రిపోర్ట్ 2023 అంచనా వేసింది. పెరుగుతున్న వృద్ధాప్య జనాభా వయస్సు సంబంధిత ఆరోగ్య సవాళ్లలో .పెరుగుదలతో కూడి ఉంటుంది.

**అనుకూలంశాలు:**
2025-26 లో ఆరోగ్య సంరక్షణ రంగానికి 99,858.56 కోట్లు కేటాయించారు. గత ఏడాది కంటే ఇది దాదాపు 11 శాతం పెరుగుదల. 2024-25 ఆర్థిక సర్వే ప్రకారం దేశ ఆరోగ్య సంరక్షణ వ్యయం 2025లో 2.5%గా ఉండగా 2026 ఆర్థిక సంవత్సరంలో జిడిపిలో 1.9%గా ఉంటుందని అంచనా. ఆయుష్మాన్ భారత్ 2024-25 నుండి 29% పెరుగుదలతో 9,406 కోట్లు. కేటాయించింది. బేసిక్ కస్టమ్స్ డ్యూటీ నుండి కొత్తగా 36 రకాల ప్రాణాలను రక్షించే మందులకు రాయితీలు ఇచ్చారు. 2025-26 నాటికి ప్రభుత్వ ఆసుపత్రులలో 200 కొత్త క్యాన్సర్ డే-కేర్ కేంద్రాలు ప్రారంభిస్తారు. వచ్చే మూడేళ్లలో జిల్లా స్థాయి కేన్సర్ చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. ఈ ఏడాది కొత్తగా 10 వేల మెడికల్ సీట్లు, ఐదేళ్లలో 75,000 సీట్లు సాధించాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నారు. రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన నమూనా రిజిస్ట్రేషన్ వ్యవస్థ ప్రకారం , దేశంలో ప్రసూతి మరణాల నిష్పత్తి 2014-16లో 130 నుండి 2018-20లో లక్ష సజీవ జననాలకు 97 కి 33 పాయింట్లు గణనీయంగా తగ్గింది. శిశు మరణాల రేటు2014 లో 1000 సజీవ జననాలకు 39 నుండి 2020 సంవత్సరంలో 1000 సజీవ జననాలకు 28 కి తగ్గింది. 2014 లో ప్రతి 1000 జననాలకు 26గా ఉన్న నవజాత శిశు మరణాల రేటు 2020 నాటికి ప్రతి 1000 జననాలకు 20 కి తగ్గింది. 2014 లో 1000 జననాలకు 45 గా ఉన్న 5 ఏళ్లలోపు పిల్లల మరణాల రేటు 2020లో 1000 జననాలకు 32 కి తగ్గింది. జాతీయ ఆరోగ్య ఖాతాల అంచనాల ప్రకారం మొత్తం ఆరోగ్య వ్యయం లో ఒక శాతంగా, జేబు నుండి ఖర్చు 2013%-%14లో 64.2% నుండి 2021%-%22లో 39.4% కి తగ్గింది.

**సవాళ్లు:**
ప్రతి 1,000 మందికి 1.3 ఆసుపత్రి పడకలు మాత్రమే ఉన్నాయి. ఇది డబ్ల్యూహెచ్ఓ సూచించిన 1,000 మందికి 3.5 కంటే చాలా తక్కువ. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యుల కొరత తీవ్రంగా ఉంది. 7.7 కోట్ల మంది మధుమేహ వ్యాధిగ్రస్తులు. చైనా తర్వాత ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్నారు. 2045 నాటికి ఈ సంఖ్య 13.5 కోట్లకు పెరుగుతుందని అంచనా. ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో అనారోగ్యాలతో బాధపడుతున్న వారిలో అత్యధిక సంఖ్యలో మన దేశంలోనే ఉన్నారు. '15 నుండి 49 ఏళ్ళ మహిళలలో 6.4 శాతం, పురుషులలో 4.0 శాతం ఊబకాయంతో ఉన్నారు ' అని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఐదవ రౌండ్ నివేదిక తెలిపింది. దేశంలో క్యాన్సర్ కేసుల సంఖ్య 2022లో 14.6 లక్షల నుంచి 2025 నాటికి 15.7 లక్షలకు పెరుగుతుందని అంచనా. హృదయ సంబంధ వ్యాధులు మన దేశంలో ప్రధాన ఆరోగ్య సమస్య. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 1.79 కోట్ల గుండెపోటు మరణాలలో ఐదోవంతు మనదేశంలోనే సంభవిస్తున్నాయి. ఇంకా రక్తపోటు, అవయవాల జబ్బులు , మొదలైనవి అదనం. ముఖ్యంగా యువతలో నిత్యం పొగాకు, మద్యం సేవించే వారి సంఖ్య పెరుగుతూ ఉంది. వీటి వినియోగం వలన ఊపిరితిత్తులు, కాలేయం, కిడ్నీలు పాడైపోతాయి. అంతే కాక వివిధ కేన్సర్లు రావడానికి ఎక్కువ అవకాశం ఉంది. ఇంకా, నిర్మాణ కార్యకలాపాలు పెరుగుదల, ఎక్కువవుతున్న కర్మాగారాలు, వాహనాల సంఖ్య కారణంగా గాలి కాలుష్యం వలన ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాసకోశ వ్యాధులు పెరుగుతున్నాయి. నీటి కాలుష్యము వలన , శుద్ధి చేయని నీరు త్రాగడం వలన పొట్టకు సంబందించిన వ్యాధులు కూడా పెరుగుతున్నాయి.

**కారణాలు:**
మారుతున్న జీవనశైలి, మెరుగైన జీవన ప్రమాణాలు, నగరాలకు వలసలు, అస్తవ్యస్తమైన పని గంటలు, కూర్చునే అలవాట్లు, ఒత్తిడి, కాలుష్యం, ఆహారపు అలవాట్లలో మార్పు, ఫాస్ట్ ఫుడ్ సులభంగా అందుబాటులో ఉండటం వంటివి దేశంలో మధుమేహం పెరగడానికి కొన్ని కారణాలు. అనారోగ్యకరమైన ఆహారం, శారీరక శ్రమ లేకపోవడం పొగాకు, మద్యం వినియోగం లాంటివి క్యాన్సర్ రోగులు పెరగడానికి కారణాలు. వీటికి కారణం క్రమరహిత ఆహారపు అలవాట్లు, మాంసాహారం ఎక్కువగా తీసుకోవడం, జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం వ్యాయామం లేకపోవడం, రాత్రులు ఆలస్యంగా నిద్రపోవడం, ఎక్కువసేపు ఒకే దగ్గర కూర్చొని పనిచేసే ఉద్యోగాలు చేయడం వంటివి ఉన్నాయి.

**పరిష్కారాలు:**
ఎదురవుతున్న సవాళ్ళను జాప్యం లేకుండా పరిష్కరించాలి. వైద్యుల సంఖ్య పెంచాలి. ఔషధాలపై అసలు సుంకమే విధించకూడదు. ఇక ప్రజలు కూడా వ్యక్తిగత శ్రద్ధపై దృష్టి పెట్టాలి. మాతా శిశు మరణాల రేటును ఇంకా తగ్గించాలి. గిరిజన ప్రాంతాలలో అధునాతన వైద్య సౌకర్యాలు కల్పించాలి. ప్రజలందరికీ ఆరోగ్య బీమా పరిధిలోకి తేవాలి. సార్వత్రిక ఆరోగ్య కవరేజీని సాధించడానికి మరియు మొత్తం ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడానికి మౌలిక సదుపాయాల అంతరాలు, మానసిక ఆరోగ్య సమస్యలు, స్థోమత సవాళ్లను పరిష్కరించడం చాలా కీలకం.



జనక మోహన రావు దుంగ
ఫోన్: 8247045230

# ధర్మపురిని దర్శిస్తే యమపురి ఉండదు..

## ధర్మరాజ దశమి సందర్భంగా..

భారతీయ ప్రాచీన ఆర్ష విద్యా సభ్యతా సంస్కృతులకు పట్టుకొమ్మగా, హైందవ సనాతన సంప్రదాయాలకు నెలవుగా, అనాది కాలంగా హైందవ ధర్మ ప్రచార కేంద్ర బిందువుగా, పవిత్ర గోదావరి నదీ తీరాన వెలసి ఆస్తిక ప్రపంచానికి వరదాయిగా, భక్తి ముక్తి ప్రదాయినిగా విరాజిల్లుతున్నది... జగిత్యాల జిల్లాలోని గోదావరీ తీరస్థ సుప్రసిద్ధ తీర్థమైన ప్రాచీన ధర్మపురి పుణ్యక్షేత్రం. తెలుగు నేలపై సుప్రసిద్ధ పుణ్య క్షేత్రంగా, దక్షిణ కాశీగా, నవనారసింహ క్షేత్రాలలో ఉత్కృష్టమైనదిగా, హరిహర క్షేత్రంగా, పౌరాణిక ఐతిహాసిక, చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకున్నదీ క్షేత్ర రాజం. బ్రహ్మాండ, స్కందాది పురాణాలలో ధర్మపురి క్షేత్ర ప్రాశస్త్యం ప్రశంసించ బడినది. ఈక్షేత్ర దేవస్థాన అంతర్గతంగా ఉన్న యమ ధర్మరాజు మందిరం విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. భారతావని లోనే అరుదుగా, అపురూపంగా ధర్మపురి క్షేత్రంలో వెలసిన "యమ ధర్మరాజును దర్శిస్తే యమపురి ఉండబోదని" ప్రతీతి. హిరణ్యకశిపుని సంహారానంతరం, ఉగ్ర నారసింహుని శాంతింప జేసేందుకై బ్రహ్మాది దేవతలు పుణ్య తీర్థమూ, పవిత్ర క్షేత్రమూ అయిన ధర్మపురిలో తపో, యజ్ఞ, ధ్యానాది సత్కర్మల నొనరించినట్లు స్థల పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. ఒకానొక సమయాన యమ ధర్మరాజు, తన లోకమునందు అనేక నరక బాధలను అనుభవించు చున్న పాపులను గాంచి, నిట్టూర్పులు విడిచి, తనలో తను ఇట్లు విచారించెనని, పుణ్యాత్ములను దర్శించినచో పుణ్యము, పాపాత్ములను చూసినచో పాపమే లభించునని, నిత్యము పాపులను దర్శించుటచే తనకు పాప సంచయమే కలుగు చున్నదని, తన యందు స్వయంకృత పాప మనునది ఏమాత్రము లేకున్ననూ, పాపుల నిత్య దర్శనముతో మనశ్శాంతి కలుగడం లేదని తలంచి, మనశ్శాంతిని పొందుటకు పుణ్య క్షేత్ర దర్శన ప్రయాణ ఉన్ముఖుడై, సమస్త క్షేత్రముల తిరిగి చివరకు ధర్మపురికి ఏతెంచెనని, ఈ క్షేత్రమున గోదావరి నదీ స్నానమాచరించగనే యమునకు మనశ్శాంతి



కలుగెనని, పాపాత్ముల దర్శన దోషములు తొలగెనని, బ్రహ్మాండ, స్కాంద పురాణాంతర్గత ధర్మపురి క్షేత్ర మహాత్మ్యం ఆధారంగా నైమిశారణ్యంలో సూత పౌరాణికుడు, శౌనకాది మహర్షులకు వివరించినట్లు, నారదుడు పృథు మహారాజుకు క్షేత్ర మహిమను తెలిపినట్లు వివరించ బడింది. యమ ధర్మ రాజు నృసింహుని మందిరాని కేగి చేసిన పూజలకు ప్రసన్నుడైన నారసింహుడు, యమధర్మరాజును తన సన్నిధిలో నివసించుమని తెలిపెనని, యముడు గోదావరిలో స్నానమాచరించిన స్థలమునకు "యమకుండ"మని పేరు కలుగునట్లు, అచట స్నానమాచరించి నృసింహుని పూజించు వారికి యమలోక బాధలు కలుగ కుందునట్లు, సర్వపాప విముక్తి కలుగునట్లు నరసింహుడు వరమిచ్చినట్లు, యమ ధర్మరాజు తన అంశ రూపమును శ్రీనరసింహ మందిర పురోభాగమున నిలిపినట్లు పురా ణాలు విశదీకరిస్తున్నాయి. లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో యోగానంద నరసింహ ప్రధానాలయం ముందు భాగాన ఉంది యమ ధర్మరాజు మందిరం. కోరలతో, యమ దండాన్ని ధరించిన భీకరాకార ఆరు అడుగుల భారీ విగ్రహం ఇందుంది. 'దక్షిణాభి ముఖీగంగా, యత్ర దేవో నృకే సరీ, తత్రశ్రీర్విజయోర్భూతి:, కాశ్య యశ్శత గుణం భవేత్" అని దక్షిణాభి ముఖియై ప్రవహిస్తున్న గోదావరి తీరస్థమైన ధర్మపురి క్షేత్రం విశిష్టతను కలిగి యున్నది. వేరెచ్చటనూ కానరాని విధంగా, ధర్మపురి క్షేత్రం వద్ద గోదావరి దక్షిణ వాహినిగా ప్రవహిస్తున్నది. అష్ట దిక్పాలకులలో ఒకరైన యముడు దక్షిణ దిశాధిపతి. అంతేకాక గ్రహాల దృష్ట్యా కుజుడు దక్షిణ దిశాధిపతి. కుజ గ్రహానికి మూలాధిపతి నరసింహుడని పరాశరుడు "బృహత్ పరాశర హోరా శాస్త్రం" నందు నుడివి ఉన్నాడు. కనుక ధర్మపురిలో దక్షిణ వాహిని.యైన గౌతమి యందు దక్షిణాభిముఖులై, స్నానాలు ఆచరించి, నరసింహుని దర్శిస్తే నరక బాధలుండవని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఇంతటి ప్రాధాన్యతను సంతరించికున్న ధర్మపురిలో వెలసిన యమ ధర్మరాజునును దర్శించే భక్తుల సంఖ్య నానాటికీ అధిక మవుతున్నది. ఇటీవల సంభ విస్తున్న అనూహ్య ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా, అకాల మృత్యు నివారణకై అధర్వణ వేదంలో పేర్కొనబడిన "ఆయుష్య సూక్త" ప్రత్యేక పూజాదులలో అంతర్భాగంగా అభిషేకం, ఆయుష్య సూక్తం, యమ సూక్త మంత్రం, పురుష సూక్తం, శ్రీసూక్త పఠనాలు, జ్వరహర స్తోత్రం, రోగ నివారణ సూక్తాలు,యమాష్టకాది పూజలలో పాల్గొనేందుకై సుదూర ప్రాంతాల నుండి భక్తులు క్షేత్రానికి విచ్చేస్తున్న భక్తుల సంఖ్య నానాటికీ అధికమవుత్నుది.

**ఏప్రిల్ 7వ తేదీ...**
ధర్మరాజ దశమి లేదా యమ ధర్మరాజ దశమి మృత్యు సంబంధ హిందూ దేవుడు అయిన యమ భగవా నుడికి అంకితం చేయ బడింది. యమ ధర్మరాజు అని కూడా పిలువబడే యమ ధర్మరాజు కు అంకితం చేసిన పూజ ఆ రోజు జరుగుతుంది. ఈ వ్రతాన్ని 10 వ రోజు చైత్ర మాసం శుక్ల పక్షంలో పాటిస్తారు. ప్రాథమికంగా రోజున చేసే పూజలు భక్తుడి నుండి మరణ భయాన్ని తొలగించడానికి సహాయ పడుతాయి.

- రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# రాళ్ళకు జీవం పోసిన అసమాన శిల్పి గణపతి స్థపతి

## ఏప్రిల్ 7 గణపతి స్థపతి వర్ధంతి



శిలలపై శిల్పాలు చెక్కినారు.. మనవాళ్ళు సృష్టికే అందాలు తెచ్చినారు...1962లో విడుదలైన మంచి మనసులు చిత్రంలో, ఆచార్య ఆత్రేయ సాహిత్యం అందించిదిన, పాటకి కె.వి.మహదేవన్ అద్భుతమైన సంగీతం అందించిన, అమర గాయకుడు ఘంటసాల పాడిన పాట గుర్తుకు రాగానే విజయనగర సామ్రాజ్య శిల్పకళకు నెలవైన హంపిలో చిత్రీకరించిన చిత్రాలు కళ్లముందు సజీవంగా సాక్షాత్కారిస్తాయి. అలాగే అమర శిల్పి జక్కన్న కళ్ళముందు కదలడం అత్యంత సహజం. ఆధునిక కాలంలో పలు దేవాలయాలు, అపురూప నిర్మాణాలు చూసినపుడు శిల్ప కళ కు ప్రతిరూపం అయిన గణపతి స్థపతి వెంటనే స్ఫురణకు రాక మానరు. ఉలి చప్పుళ్ల మధ్య ప్రపంచంలో కళ్లు తెరిచి, ఉలి చప్పుళ్లకే జీవితాన్ని అంకితం చేసి, ఉలి చప్పుళ్ల మధ్యే కళ్లుమూసిన వందలాది దేవుళ్లకు వేలాది ఆలయాలను నిర్మించిన, శిల్పీకరించిన గణపతి స్థపతి అసమాన శిల్పి. దేశం గర్వించదగ్గ శిల్పకళా నిపుణులు.



గణపతి స్థపతి (26 ఏప్రిల్ 1931 - 7 ఏప్రిల్ 2017) ప్రముఖ స్థపతి, వాస్తు శిల్పి. పూర్తిపేరు సత్తయ్య ముత్తయ్య గణపతి. శ్రీశైలం దేవస్థాన పునరుద్ధరణ, భద్రాచలం రామాలయ మహామండప గోపురాల నిర్మాణంతో గణపతి స్థపతి పేరు తెర మీదకు వచ్చింది. దివంగత ప్రధాని ఇందిరా గాంధీ చేత బంగారు గొలుసు, 60 తులాల డాలర్‌ను బహూకరించప బడి, సత్కరింప బడిన గొప్పతనం ఆయనది. తిరుమలలో వసంతరాయ మంటపాన్ని పునర్నిర్మించి, ఆస్థాన స్థపతి పదవిని దక్కించుకొన్న ప్రతిభ ఆయనది. నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కోరిక మేరకు హైదరాబాద్‌లో హుస్సేన్ సాగర్‌లోని జిబ్రాల్టర్ రాక్‌పై 58 అడుగుల ఎత్తు, 350 టన్నుల బుద్ధుని విగ్రహాన్ని ప్రతిష్ఠింప చేసిన ఘనత ఆయనది. 1931, ఏప్రిల్ 26న ముత్తు స్థపతి, గౌరీ అమ్మన్ లకు సంతానంగా జన్మించిన గణపతి, ఆరేళ్ల చిరుత ప్రాయంలోనే ఉలిని చేతబట్టి అలవోకగా చెక్కడం అభ్యాసం చేశారు. సాంప్రదాయ ఆలయ, వాస్తు, శిల్ప శాస్త్రాలను, కుటుంబ పెద్దల దగ్గర 17 సంవత్సరాల పాటు శిక్షణ పొందారు. శిల్పాలు చెక్కడం లోనూ, ఆలయాలను నిర్మించటం లోనూ కొత్త ఒరవడిని సృష్టించి, ప్రతిభా పాటవాలను ప్రదర్శిస్తున్న గణపతి తమిళనాడు వదిలి, తెలుగునాట కాలు మోపారు. శ్రీశైలం దేవస్థాన పునరుద్ధరణ, భద్రాచలం రామాలయ మహామండప గోపురాల నిర్మాణంతో పేరు తెచ్చుకొన్న గణపతి స్థపతి నైపుణ్యం గురించి, విన్న నాటి దేశ ప్రధాని ఇందిరాగాంధీ, బద్రీనాథ్ దేవాలయ మహామండప పని అప్పగించారు. మండప భాగాలను హైదరాబాద్‌లో తీర్చిదిద్ది, బద్రీనాథ్‌కు తరలించి నిర్మించిన తీరుకు అచ్చెరువొందిన ఆమె, ఒక బంగారు గొలుసు, 60 తులాల డాలర్‌ను బహూకరించి సత్కరించారు. తిరుమల తిరుపతి దేవస్థానాల పిలుపునందుకొని, తిరుమలలో వసంతరాయ మంటపాన్ని పునర్నిర్మించి, ఆస్థాన స్థపతి పదవిని దక్కించుకొన్నారు.

దేవాదాయ, ధర్మాదాయ శాఖలో స్థపతిగా చేరిన గణపతి స్థపతి, ఉమ్మడి రాష్ట్రంలో వందల, వేల ఆలయాలను నిర్మించి, ప్రధాన స్థపతిగా ఎదిగారు. తరతరాల ప్రాచీన వాస్తుశిల్ప సంప్రదాయం, నిరంతరం కొనసాగాలన్న తపనతో, తన ఆధ్వర్యంలో దేవాదాయ శాఖలో ఒక శిల్ప కళాశాలను స్థాపించి, కొన్ని వందల మంది శిల్పుల్ని తయారుచేసి, కొరతను తీర్చారు. రాష్ట్ర వ్యాప్తంగా, శిథిలాలయాలను పదిలం చేస్తూ, లేనిచోట కొత్త వాటిని కడుతూ తలమునకలై ఉన్న గణపతి స్థపతికి శ్రీశైలం జలాశయ నీటి ముంపు దేవాలయాల తరలింపు ఒక సవాలుగా మారింది. కర్నూలు, మహబూబ్ నగర్ జిల్లాల్లోని 102 గ్రామాల్లో ముంపునకు గురైన దాదాపు 108 దేవాలయాలను ఊడదీసి ఎగువన1978%-%89 మధ్య చారిత్రక కార్యక్రమం చేపట్టి, పునర్నిర్మించిన ఘనతను దక్కించుకొన్నారు.

వాస్తు, శిల్ప విద్యను అందుబాటు లోకి తేవడానికి పూనుకుని, తమిళ, సంస్కృత భాషల్లోనున్న వాస్తు, శిల్ప, ఆగమ శాస్త్రాలను తెలుగులోకి అనువదించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పెదపాటి నాగేశ్వరరావు సహకారంతో రూపధ్యాన రత్నావళి, కాశ్యప శిల్ప శాస్త్రాలను వెలువరించారు. నిరంతర అధ్యయనంతో పాటు, పరిశోధనలపై దృష్టి సారించిన గణపతి స్థపతి, తెలుగు విశ్వవిద్యాలయం, సచివాలయం భవనాల్లో ఆధునికతకు, సాంప్రదాయ వాస్తును జోడించి, కొత్త ఒరవడిని సృష్టించారు. ఒకసారి అమెరికా వెళ్లిన అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకు, న్యూయార్క్‌లో గణపతి స్థపతి తారస పడిన సందర్భంలో, లిబర్టీ స్టాట్యూ లాంటి పెద్ద విగ్రహాన్ని హైదరాబాద్‌లో నెలకొల్పే ప్రయత్నం చేయాలి అన్న ఎన్టీఆర్ కోరికను సాకారం చేసి, హుస్సేన్ సాగర్‌లోని జిబ్రాల్టర్ రాక్‌పై 58 అడుగుల ఎత్తు, 350 టన్నుల బుద్ధుని విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆ విగ్రహం కోసం యాదగిరి గుట్టకు సమీపంలోని రాయగిరి నుంచి 100 అడుగుల రాయిని, 100 చక్రాల వాహనంపై హైదరాబాద్‌కు తరలించి, గణపతి స్థపతి ప్రపంచ ఖ్యాతిని సంపాదించారు. హైదరాబాద్‌లో బిర్లా మందిర్ రూప శిల్పి ఆయనే. సింహాచలం, కాళేశ్వరం, వేములవాడ లాంటి అనేక ప్రాంతాల్లో పలు ఆలయాలకు కొత్త సొగసులు అద్దారు. శ్రీశైలం, మహానంది ఆలయ గోపురాలను చోళ, విజయనగర శిల్పకళారీతుల కలయికతో నిర్మింప చేశారు.

విదేశాల్లో సైతం ఆలయాలను నిర్మించి, తెలుగు శిల్పుల కీర్తిని దశదిశలా విస్తరింప చేయటలో భాగంగా, పిట్స్‌బర్గ్‌లోని బాలాజీ దేవాలయాన్ని నిర్మించారు. ఈ ఆలయం అమెరికా తిరుపతిగా ప్రసిద్ధి చెంది, రోజూ వేల మంది భక్తులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. గణపతి స్థపతి శిల్పకళా చాతుర్యాన్ని గుర్తించిన భారత ప్రభుత్వం, 1990లో అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ ద్వారా గౌరవించింది. ఆయన ప్రతిభకు గుర్తింపుగా, శిల్పకళానిధి, కళైమామణి, శిల్పకళా రత్న వంటి బిరుదులెన్నో వరించాయి. వందలాది దేవుళ్లకు వేలాది ఆలయాలను నిర్మించిన గణపతి స్థపతి కంచి కామకోటి పీఠ పరంపరలోని 68వ పీఠాపతులైన శ్రీశ్రీశ్రీ చంద్రశేఖర సరస్వతి స్వామికి పరమ భక్తులు. శంకరాచార్య ఆకాంక్ష మేరకు, కంచి సమీపంలో నున్న ఒరుక్కై గ్రామంలో తన అద్భుత శిల్పకల్పనా చాతుర్యంతో మలచిన 100 స్తంభాలతో నిర్మించిన మణి మంటప నిర్మాణం, తన చిరకాల వాంఛగా తరచూ పేర్కొనేవారు గణపతి స్థపతి. శంకరాచార్య ప్రమాచార్య శుభాశీస్సులతో అక్కడే శంకర శిల్పశాలను స్థాపించి, వాస్తు, శిల్ప, ఆగమ శాస్త్రాల్లో విద్యార్థులకు శిక్షణనిస్తూ గణపతి స్థపతి, ఏప్రిల్ 7న, ఈ పార్థివ దేహాన్ని వదిలి వెళ్లారు. ఆ మహాశిల్పి ఈ నేలను వదిలినా, ఆయన సృష్టించిన అపురూప, అపూర్వ శిల్పాలు, నిర్మించిన ఆలయాలు, ఆయన శిల్పకళా ప్రతిబింబాలై కళ్లముందు సజీవంగా కదలాడుతూనే ఉన్నాయి.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## మాతాశిశు ఆరోగ్య పరిరక్షణే..

# ఉజ్వల భవిష్యత్తుకు అసలైన పెట్టుబడి

## ఏప్రిల్ 07 "ప్రపంచ ఆరోగ్య దినోత్సవం" సందర్భంగా..

ఆరోగ్యమే ప్రగతికి సోపానం. ఆరోగ్యమే ఆనంద మహాభాగ్యం. శారీరక మానసిక ఉల్లాసానికి ఊతం సణపూర్ణ ఆరోగ్యమే. దీర్ఘాయువు, మహదానంద హేతువు కేవలం మన ఆరోగ్యం మాత్రమే. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచనం ప్రకారం శారీరక, మానసిక, సామాజిక, భావోద్వేగ సమతుల్యత మాత్రమే సంపూర్ణ ఆరోగ్యమని, కేవలం జ్వరం లేకపోవడం ఆరోగ్యం కాదని వివరించడం జరిగింది. ఏవి లేకపోయినా ఆరోగ్యం వరంగా పొందిన వారు మాత్రమే భాగ్యవంతులని, అన్నీ ఉండి కూడా ఆరోగ్య సమస్యలు ఉన్న వారు నిరు పేదలుగానే పరిగణించాలి. కరోనా విపత్తు తర్వాత ప్రతి ఒక్కరికీ ఆరోగ్య ప్రాధాన్యత అవగతం అయ్యింది. నేటి అత్యాధునిక వేగవంతమైన డిజిటల్ యుగంలో పర్యావరణ కాలుష్యం, ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులు ఆరోగ్యాన్ని నిశ్శబ్దంగా హరిస్తూనే ఉన్నాయి, ఆసుపత్రుల గిరాకీలు పెరుగుతూనే ఉన్నాయి.

**ప్రపంచ ఆరోగ్య దినోత్సవం-2025 ఇతివృత్తం:**
ప్రపంచ ఆరోగ్య సంస్థను ఏర్పాటు చేసిన శుభ సందర్భానికి గుర్తుగా 1950 నుంచి ప్రతి ఏట 07 ఏప్రిల్‌న విశ్వవ్యాప్తంగా "ప్రపంచ ఆరోగ్య దినం" లేదా "వరల్డ్ హెల్త్ డే"ను పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రపంచ దేశాల ప్రభుత్వాలు, స్వచ్ఛంద




సంస్థలు, పలు ఇతర సంస్థలు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం-2025ను "ఆరోగ్యమే ప్రాధాన్యం, ఆరోగ్యమే భవిష్యత్తు ఆశ (హెల్దీ బిగినింగ్ : హోప్స్ ఫ్యూచర్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. నేటి మాతాశిశు ఆరోగ్యమే రేపటి సౌభాగ్య భవితకు పునాది అని ప్రచారం చేయడం తప్పనిసరి. మాతృ శిశు మరణాలను కట్టడి చేయడం, గర్భిణులకు పోషకాహారం అందించడం,నవజాత శిశువులను పూలలో పెట్టి కాపాడుకోవడం, మహిళాలోక ఆరోగ్యానికి ఊపిరులూదడం లాంటివి నిరంతరం విధిగా కొనసాగాలి. నేటి ఆధునిక యుగంలో సహితం సాలీనా 3 లక్షల గర్భిణి స్త్రీలు మరణించడం, 2 మిలియన్లకు పైగా శిశువులు తొలి మాసంలోనే ప్రాణాలు వదలడం, 2 మిలియన్స్ బిడ్డలు గర్భంలోనే ప్రాణాలోదలడం విచారకరం.

**సరళ జీవనశైలినా విధిగా పాటించడం:**
వేకువజామున నిద్ర లేవడం, నిత్యం శారీరక వ్యాయామం చేయడం, సరళ ఆహారపు అలవాట్లను పాటించడం, తగు సమయం నిద్ర పోవడం, సమయపాలన పాటిస్తూ దినచర్యను అనుసరించడం, ఆశావహ దృక్పథంతో ముందుకు సాగడం, దురలవాట్లకు దూరంగా ఉండడం, రాత్రి 9 గంటలకు నిద్రించే అలవాటు చేసుకోవడం, పోషకాహారం పరిమితంగా తీసుకోవడం లాంటివి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయని తెలుసుకొని అనుసరించే ప్రయత్నం చేద్దాం. ప్రజలకు ఆరోగ్యకర జీవనశైలి పట్ల అవగాహన కల్పించడం, వ్యాధుల వ్యాప్తి పట్ల వివరణలు, మానసిక ఆరోగ్య ప్రాధాన్యం, వైద్య ఆరోగ్య రంగానికి నిధుల కేటాయింపులో పెద్ద పీట వేయడం, మాతాశిశు ఆరోగ్యం గూర్చి ప్రచారం చేయడం, ఆరోగ్యాన్ని మింగజూస్తున్న దురలవాట్ల పట్ల హెచ్చరికలు చేయడం లాంటివి ఈ రోజున నిర్వహించడం జరుగుతుంది. ఆరోగ్యకర కుటుంబాలు, పౌర సమాజానికి పునాదులు మాతా శిశు ఆరోగ్య పరిరక్షణ మాత్రమే అని తెలుసుకుంటూ, నేటి వైద్య ఆరోగ్య పెట్టుబడి రేపు వందల రెట్ల అభివృద్ధికి పునాదులుగా మారతాయని తెలుసుకుందాం. సమోన్నత సంతోషం, కుటుంబ శ్రేయస్సు, శాంతియుత సమాజ నిర్మాణానికి ఆరోగ్యమే వరప్రసాదమని తెలుసుకుందాం. నేటి తల్లులు, రేపటి తరాలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని బహుమతిగా అందజేద్దాం.

- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

## ప్రస్తుత పాలకులు శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకోవాలి



**నెల్లూరు, ఏప్రిల్ 06 (నినాదం న్యూస్) :** శ్రీరామచంద్రుడు అవినీతి, అక్రమాలు, అసమానతలు లేని ఆదర్శ పాలన చేశారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. నెల్లూరు జిల్లాలోని చౌటపాళెంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో వెంకయ్యనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడారు. ప్రస్తుత పాలకులు శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకుని సుపరిపాలన అందివ్వాలని సూచించారు. ప్రజలు ప్రతిరోజూ రామాయణం, మహాభారతం చదవాలని చెప్పారు. అవి చదవకపోవడం వల్లే అశాంతి నెలకుందని అన్నారు. చిన్నపిల్లలు సైతం హత్యలు, అత్యాచారాలు, ఆత్మహత్యలకు పాల్పడటం చూస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రకృతిని ప్రేమిస్తూ, ఆరాధిస్తూ కాపాడుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని... అందరూ ఐకమత్యంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని వెంకయ్యనాయుడు సూచించారు.

## తిరుమల కల్తీ నెయ్యి కేసులో బిగ్ అప్డేట్



**తిరుమల, ఏప్రిల్ 06 (నినాదం న్యూస్) :** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో త్వరలో మొదటి చార్జిషీట్‌ను సీబీఐ అధికారులు వేయనున్నారు. రాబోయే వారం రోజుల్లో చార్జిషీట్ వేసేందుకు సీబీఐ అధికారులు రంగం సిద్ధం చేశారు. ఇప్పటికే ఈ వ్యవహారంలో ఆరుగురిని సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. తమిళనాడులోని ఏఆర్ డెయిరీ, బోలేబాబా డెయిరీ, వైష్ణవి డెయిరీకు చెందిన వారిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. మొదటి చార్జిషీట్ వేసిన తర్వాత రెండోదశ దర్యాప్తును సీబీఐ అధికారులు చేపట్టనున్నారు. మొదటి దశలో పాత్రధారులను సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. రెండో దశలో సూత్రధారులపై సీబీఐ అధికారులు ఫోకస్ పెట్టనున్నారు. తమిళనాడులోని ఏఆర్ డెయిరీకి టెండర్ దక్కేటట్లుగా టెండర్ నిబంధనలను మార్చిన సూత్రధారులపై దర్యాప్తు ప్రారంభం కానుంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో పాలకవర్గంలోని కొంతమంది సభ్యులు, టీటీడీలోని కొంతమంది అధికారులపై ఇప్పటికే సిట్‌కు సమాచారం అందింది. రెండో దశలో వీరిపైనే సీబీఐ ఆధ్వర్యంలోని సిట్ అధికారులు ఫోకస్ పెట్టనున్నారు.

## వైసీపీకి బిగ్ షాక్..

**- మాజీ మంత్రి తమ్ముడు అరెస్ట్**



**కడప, ఏప్రిల్ 06 (నినాదం న్యూస్) :**
కడప నగరంలో మాజీమంత్రి, వైసీపీ నేత అంజాద్ భాష తమ్ముడు అహ్మద్ భాష సృష్టించిన అరాచకాలు అన్ని ఇన్ని కావు. మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అండ చూసుకుని అహ్మద్ భాష ఎన్నో అక్రమాలు, అరాచకాలకు తెగబడ్డాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగానే అంజాద్ భాష, అతని తమ్ముడు అహ్మద్ భాషపై దృష్టి సారించింది. ఇవాళ(ఆదివారం) అహ్మద్ భాషను పోలీసులు అరెస్ట్ చేశారు. ముంబైలో కడప పోలీసు బృందం అహ్మద్ భాషను అదుపులోకి తీసుకున్నారు. కడప టీడీపీ ఎమ్మెల్యే మాధవి రెడ్డి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి దంపతులను, సీఎం చంద్రబాబును అసభ్యకరంగా అహ్మద్ భాష మాట్లాడాడు. గతంలో టీడీపీ నేత శ్రీనివాసుల రెడ్డిపై అహ్మద్ భాష పోలీస్టేషన్‌లోనే దాడి చేసేందుకు యత్నించాడు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి ఫిర్యాదు మేరకు అహ్మద్ భాషపై పోలీసులు కేసు నమోదు చేశారు. అహ్మద్ భాషపై మరో రెండు కేసులు కూడా నమోదైనట్లు సమాచారం. జగన్ ప్రభుత్వంలో అన్న మం త్రి అంజాద్ భాష అండచూసుకుని అహ్మద్ భాష కడపలో అరాచకాలు సృష్టించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అజ్ఞాతంలో అహ్మద్ భాష ఉన్నాడు.

## మోదీ టార్గెట్ ఇదే..

**- సుజనా చౌదరి కీలక వ్యాఖ్యలు**



**విజయవాడ, ఏప్రిల్ 06 (నినాదం న్యూస్) :** దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎంతగానో కృషి చేస్తున్నారని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి వ్యాఖ్యానించారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. బీజేపీ జెండాను ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆవిష్కరించారు. ఈ వేడుకల కోసం భారీగా బీజేపీ కార్యకర్తలు, నాయకులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మీడియాతో మాట్లాడారు. 1980లో జనసంఘ్ నుంచి చాలా ఒడిదుడుకులను తట్టుకుని భారతీయ జనతా పార్టీ నిలబడిందని తెలిపారు. ప్రపంచంలో ఎక్కువ మంది కార్యకర్తలు కలిగిన పార్టీ బీజేపీ అని చెప్పారు. రెండు సీట్ల నుంచి ప్రారంభమై మూడు వందలకుపైగా సీట్లు కమలం పార్టీకి రావడం చాలా గొప్ప విశేషమని సుజనా చౌదరి అభివర్ణించారు. పదేళ్ల నుంచి భారతదేశం కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ చాలా కష్టపడుతున్నామని సుజనా చౌదరి తెలిపారు. దేశాన్ని నరేంద్ర మోదీ నాయకత్వంలో మరింత ముందుకు తీసుకెళ్తామని ఉద్ఘాటించారు. వాజ్ పాయ్, అద్వానీ లాంటి నేతల నుంచి నేడు నరేంద్రమోదీ, అమిత్ షా లాంటి సమర్థవంతమైన నాయకులు కలిగిన పార్టీ బీజేపీ అని చెప్పారు. నేడు దేశ వ్యాప్తంగా ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు జరగటం గొప్ప విషయమని తెలిపారు. ఈ సందర్భంగా దేశ ప్రజలందరికి ఎమ్మెల్యే సుజనా చౌదరి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.

# రైతుల కోసం కేంద్రమంత్రికి లేఖ రాసిన సీఎం చంద్రబాబు

**అమరావతి, ఏప్రిల్ 06 (నినాదం న్యూస్) :** కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేఖ రాశారు. అమెరికా సుంకాల కారణంగా నష్టపోతున్న ఆక్వా రంగానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సుంకాల నుంచి ఆక్వా ఉత్పత్తులు మినహాయింపు పొందేలా ప్రయత్నాలు చేసి రైతులను ఆదుకోవాలని కేంద్రమంత్రిని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీడీపీలో మత్స్య రంగం కీలకమైన భూమిక పోషిస్తోందని, ఆక్వా రైతులకు సంక్షోభ సమయంలో అండగా నిలవాలని సీఎం చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు.

**సీఎం చంద్రబాబు లేఖలో ప్రస్తావించిన అంశాలివే..**
"భారతదేశం నుంచి వెళ్లే సముద్రపు ఆహార ఎగుమతులపై అమెరికా ప్రభుత్వం 27 శాతం దిగుమతి సుంకం విధిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి అమెరికాకు 2.55 బిలియన్ డాలర్ల విలువైన సముద్రపు ఆహార ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. వీటిలో రొయ్యలే 92 శాతం వాటా కలిగి ఉన్నాయి. అమెరికా దేశానికి రొయ్యల ఎగుమతిలో కీలకమైన భారత్‌పై 27 శాతం దిగుమతి సుంకం విధించడంతో ఆక్వా రైతాంగం నష్టపోతోంది. ఈక్వెడార్ వంటి ఎగుమతిదారులపై కేవలం 10 శాతం పన్ను మాత్రమే విధిస్తోంది అమెరికా. ఇది మన దేశానికి పరోక్షంగా నష్టం చేస్తూ.. వారికి అనుకూలంగా మారుతోంది. దీనికి తోడు మన దేశ ఎగుమతిదారులు ఇప్పటికే 5.77 శాతం కౌంటర్ వెయిలింగ్ డ్యూటీ భారాన్ని మోస్తున్నారు. అన్ని సుంకాలను కలుపుకుంటే ఈక్వెడార్‌కు భారతదేశానికి మధ్య సుంకాల వ్యత్యాసం దాదాపు 20 శాతం ఉంటోంది.ట్రంప్ సర్కార్ విధించిన కొత్త సుంకం ఏప్రిల్ 5, 2025 నుంచి అమల్లోకి వచ్చింది. దీని కారణంగా అమెరికా దేశానికి వెళ్లే అన్ని ఎగుమతులపైనా ఈ భారం పడుతోంది. గతంలో వచ్చిన ఆర్డర్లకు సంబంధించిన ఉత్పత్తులు ప్యాకింగ్ చేయబడి కోల్డ్ స్టోరేజ్‌లు, పోర్టుల్లో ఉన్నాయి. కొత్త నిబంధనల కారణంగా ఈ ఉత్పత్తులపై సుంకాల భారం పడుతోంది. యూరోపియన్ యూనియన్‌లో భారతీయ ఎగుమతిదారులు 50 శాతం తనిఖీ రేట్లు, 4



నుంచి 7 శాతం వరకూ దిగుమతి సుంకంతో సహా నాన్-టారిఫ్ అడ్డంకులను ఎదుర్కొంటున్నారు. కానీ, వియత్నాం వంటి దేశాలు ఈయూతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కింద జీరో డ్యూటీ పొందుతున్నాయి. ఈ కారణంగా వియత్నాం వంటి దేశాలు యూరోపియన్ మార్కెట్‌ను సమర్థవంతంగా ఆక్రమిస్తున్నాయి. వియత్నాం, థాయిలాండ్, జపాన్ దేశాలు భారతదేశం నుంచి సీఫుడ్ కొనుగోలు చేసి వాటిని ప్రాసెస్ చేసి అమెరికాకు ఎగుమతి చేస్తాయి. అయితే నేడు తుది ఉత్పత్తులపై విధించిన అధిక ట్యాక్సుల కారణంగా ఆ దేశాలూ మనకు ఇచ్చిన ఆర్డర్లను రద్దు చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో శీతల గిడ్డంగులూ నిండిపోవడంతో చేతికి వచ్చిన ఆక్వా పంట ఎక్కడ ఉంచాలో తెలియని గందరగోళ పరిస్థితిలో రైతాంగం ఉంది. మరోవైపు ఇంకా పంట సిద్ధంగా ఉంది. 27 శాతం సుంకాల కారణంగా రైతుల నుంచి పంట సేకరించడం ఎగుమతిదారులు నిలిపివేశారు. ఈ పరిణామాలు రాష్ట్ర ఆక్వా రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయి. ఆక్వా రైతులు, హేచరీలు, ఫీడ్ మిల్లులు, ప్రాసెసర్లు, ఎగుమతిదారులు ఇలా అందరికీ సమస్యలు ఎదురయ్యాయి. సుంకాల నుంచి రొయ్యలను మినహాయింపు జాబితాలో చేర్చేలా అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరపాలని కోరుతున్నా. సకాలంలో మీరు దీనిపై జోక్యం చేసుకుని సమస్య పరిష్కరిస్తే ఆక్వాపై ఆధారపడిన లక్షలాది మంది జీవనోపాధిని కాపాడవచ్చు" అంటూ లేఖ రాశారు.

## మరో రికార్డు సృష్టించిన చంద్రబాబు సర్కార్



**అమరావతి, ఏప్రిల్ 06 (నినాదం న్యూస్) :** దేశంలో గ్రోత్ రేట్ రాష్ట్రాల్లో టాప్ లిస్ట్‌లోకి ఆంధ్రప్రదేశ్ వచ్చింది. 2024-25 సంవత్సరానికి సంబంధించిన గ్రోత్ రేట్‌లో రెండో స్థానంలో ఏపీ ఉంది. కాన్‌స్టెంట్ ప్రైసెస్‌లో 8.21శాతం గ్రోత్ రేట్‌తో దేశంలో రెండో స్థానంలో ఏపీ నిలిచింది. 9.69 శాతం గ్రోత్ రేట్‌తో దేశంలో మొదటి స్థానంలో తమిళనాడు ఉంది. ఏపీ గ్రోత్ రేట్‌ను నిర్ధారిస్తూ సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ ఈ నివేదికలో ప్రస్తావించింది. వైసీపీ హయాంలో ఏపీలో కేవలం 6.19 శాతం గ్రోత్ రేట్ మాత్రమే ఉంది. ఏడాది కాలంలో 2.02 శాతం పెరిగి 8.21 శాతంగా నమోదైంది. కరెంట్ ప్రైసెస్ విభాగంలో 12.02 శాతంగా ఏపీ గ్రోత్ రేట్ నమోదైంది. ఏపీ వృద్ధిరేటు దేశంలో రెండో స్థానానికి చేరడంపై ఆంధ్రప్రదేశ్ ఈజ్ రైజింగ్ అంటూ సీఎం చంద్రబాబు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకున్నచర్యలతో రాష్ట్రం గాడిన పడటంతో పాటు కాన్ఫిడెన్స్ పెంచేలా వృద్ధి రేటు సాధించామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు, ఇంధన రంగం సహా పలు రంగాల్లో తీసుకువచ్చిన పాలసీలతో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. గ్రోత్ రేట్ వృద్ధి పెరగడం రాష్ట్ర ప్రజల సమష్టి విజయం అంటూ సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఏపీ బంగారు భవిష్యత్ కోసం కలిసి ప్రయాణాన్ని కొనసాగిద్దామని రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

## పాలకుడు ప్రజలకు ఆదర్శంగా ఉండాలి

**అమరావతి, ఏప్రిల్ 06 (నినాదం న్యూస్) :**
ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ట్విట్టర్ చేశారు. ప్రజల మాటకు విలువనిచ్చిన పాలనతో ఆనాడే ప్రజాస్వామ్య ప్రాధాన్యతను శ్రీ రామచంద్రుడు తెలియజేసారని సీఎం చంద్రబాబు అన్నారు. పాలకుడు ఎప్పుడూ ప్రజలకు ఆదర్శనీయుడుగా ఉండాలని తన పాలన ద్వారా తెలియజేసిన సుగుణాభిరాముని చరిత్రను ఈ సందర్భంగా మననం చేసుకుందామన్నారు. వాడవాడలా జరిగే నవమి వేడుకలు గ్రామాల్లో కొత్త శోభను ఆవిష్కరించాలని కోరుకుంటున్నానని, ఆ సీతారాముల దయతో మీ ఇంటిల్లిపాది ఆనంద ఆరోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుకుంటూ మరోసారి అందరికీ సీఎం చంద్రబాబు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

**మంత్రి లోకేష్ శుభాకాంక్షలు..**
ధర్మబద్ధ జీవనానికి నిలువెత్తు నిదర్శనం శ్రీరాముడు అని పట్టాభిషిక్తుడిగా ప్రజలకు ఆదర్శంగా నిలిచారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. ఈ సంర్భంగా మంత్రి సోషల్ మీడియా ట్విట్టర్ వేదిక పోస్టు చేశారు. ధర్మమార్గంలో నడిచిన వారికి శ్రీరాముడు ఎల్లప్పుడూ తోడుగా ఉంటారని, ఈ శ్రీరామ నవమి అందరికీ సుఖసంతోషాలను, ఆరోగ్యాన్ని అందించాలని.. శ్రీరామ చంద్రమూర్తి దయ మీ కుటుంబంపై ఉండాలని ఆకాంక్షిస్తూ.. మంత్రి లోకేష్ అందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఒంటిమిట్లలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు



**కడప, ఏప్రిల్ 06 (నినాదం న్యూస్) :** ఒంటిమిట్ట కోదండ రామాలయంలో శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. సీతారాములను దర్శించుకునేందుకు ప్రముఖులు, వేలాది మంది భక్తులు తరలివస్తున్నారు. ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా కీలకఘట్టమైన ధ్వజారోహణకార్యక్రమం ఈరోజు ఉదయం 9 గంటలకు జరగనుంది. ఈనెల 15 వరకు ఒంటిమిట్టలో బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. 11న సీతారాముల వారి కల్యాణోత్సవం జరుగుతుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. శ్రీరామనవమి రోజున కళ్యాణంలేని ఏకైక ఆలయం ఒంటిమిట్ట కోదండ రామ స్వామి ఆలయమే. కాగా దేశవ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు జరుగుతున్నాయి. హైదరాబాద్‌లో శోభాయాత్రకు పోలీసులు ఆంక్షలతో కూడిన అనుమతి ఇచ్చారు. శోభాయాత్రలో డీజేలు, డ్రోన్స్‌పై నిషేధం విధించారు. ట్రాఫిక్ ఆంక్షలు యథాతథంగా కొనసాగుతాయని వెల్లడించారు.

**శాస్త్రోక్తంగా అంకురార్పణ**
కాగా ఒంటిమిట్ట కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు శనివారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై కొలువుదీర్చారు. వేదపండితులు విష్వక్సేనారాధన, కలశ ప్రతిష్ఠ, కలశ పూజ, వాసుదేవ పుణ్యాహవాచనం, కనకధారణ చేశారు. అనంతరం ఆగమ పండితులు రాజేశ్‌కుమార్ ఆధ్వర్యంలో పుట్టమన్ను సేకరించి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో నటేషబాబు, భక్తులు పాల్గొన్నారు.

**ఆర్టీసీ ప్రత్యేక బస్సులు..**
ఒంటిమిట్ట కోదండ రామాలయంలో శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాలకు టీటీడీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. టీటీడీ పాంచరాత్ర ఆగమ సలహాదారు రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో పూజా కైంకర్యాలు నిర్వహించడానికి అవసరమైన సుగంధ ద్రవ్యాలు, పూజా సామగ్రిని తీసుకొచ్చారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం హోమాల నిర్వహణకు యాగశాలలో హోమగుండాలు నిర్మించారు. రామాలయం, పరిసర ప్రాంతాలను విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. జగదభిరాముడి కోవెల, మాడవీధులు, పరిసర ప్రాంతాల్లో చలువ పందిళ్లు వేశారు. వైద్యసేవలందించడానికి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారు. వీఐపీలు, భక్తుల భద్రత కోసం సీసీ కెమెరాలు అమర్చారు. పోలీస్ బందోబస్తుకు ప్రత్యేక బలగాలను రప్పించారు. ఉత్సవాల సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనుంది.

**ప్రతిరోజూ వాహనసేవలు...**
ఉదయం 7.30 గంటల నుంచి 9.30, తిరిగి రాత్రి 7 గంటల 9 గంటల వరకు వాహన సేవలు నిర్వహిస్తారు. ఊళ్లో గ్రామోత్సవాన్ని జరపాలని నిర్ణయించారు. కోలాటం, తాళ భజనలు, డప్పుల దరువుతో ఊరేగింపు కోలాహలంగా సాగనుంది. ప్రతిరోజూ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటలకు స్నపన తిరుమంజనం, ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. ఈ నెల 11న రాత్రి సీతారాముల కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ, జిల్లా అదికార యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది.

**11న సీఎం చంద్రబాబు రాక..**
శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించేందుకు శనివారం టీటీడీ ఈవో జె.శ్యామలరావు వచ్చారు. ఈనెల 11న సీతారాముల కల్యాణోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, ముత్యాలు సమర్పించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రానున్న నేపథ్యంలో టీటీడీ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించింది.

## రికార్డు స్థాయిలో బీజేపీ సభ్యత్వాలు..

• **ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు**



**తిరుపతి, ఏప్రిల్ 06 (నినాదం న్యూస్) :** ఏపీలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతున్న వేళ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో 25 లక్షల బీజేపీ సభ్యత్వాలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో నిర్వహించిన బీజేపీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ, ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విష్ణు కుమార్ మాట్లాడుతూ దేశంలోనే బలమైన పార్టీగా బీజేపీ ఎదిగిందని చెప్పారు. రాష్ట్ర జనాల్లో పార్టీపై నమ్మకం పెరిగిందన్నారు. ప్రధాని మోడీ నాయకత్వం భారత్‌కు సుపరిపాలన అధిస్తోందని విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు. బీజేపీ నాయక్వతానికి అధికార వ్యామోహం లేదని కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ తెలిపారు. ప్రపంచ దేశాల్లో భారత్ కీర్తిని ప్రధాని మోడీ పెంచారని చెప్పారు. ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ బీజేపీ అని శ్రీనివాసవర్మ తెలిపారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ దేశంలోనే బలమైన పార్టీగా బీజేపీ ఎదిగిందన్నారు. శాస్త్రవేత్త, దళిత నేత, గిరిజన నాయకురాలిని దేశ ప్రథమ పౌరురాలిగా చేసిన ఘనత బీజేపీదేనని సోము వీర్రాజు వ్యాఖ్యానించారు.

## పండగ వేళ ఘోర విషాదం..

**కృష్ణా జిల్లా, ఏప్రిల్ 06 (నినాదం న్యూస్) :** శ్రీరామ నవమి వేళ కృష్ణా జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. ముగ్గురు చిన్నారులు కృష్ణా నదిలో దిగి గల్లంతైన ఘటన అవనిగడ్డ మండలం కొత్తపేట గ్రామంలో చోటు చేసుకుంది. పండగ సందర్భంగా మోదుముడి గ్రామానికి చెందిన ముగ్గురు బాలురు స్నానాల కోసం కృష్ణ నదిలోకి దిగారు. మత్తి వర్ధన్(16), మత్తి కిరణ్(15), మత్తి దొరబాబు(15).. ఆదివారం మధ్యాహ్నం సరదాగా ఈత కొట్టేందుకు వెళ్లారు. అయితే వారితోపాటు పెద్దలెవ్వరూ లేకపోవడం, వీరంతా ఈత కొట్టుకుంటూ నది లోపలికి వెళ్లడంతో మునిగిపోయారు. వీరి ముగ్గురికీ పెద్దగా ఈత రాకపోవడం, లోతును అంచనా వేయలేకపోవడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. చిన్నారుల అరుపులు విని స్థానికులు కాపాడే ప్రయత్నం చేశారు. అయినా పరిస్థితి అప్పటికే చేయిదాటి పోయింది. దీంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు స్థానికులు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న పోలీసులు.. స్థానికులు, గజ ఈతగాళ్ల సహాయంతో ముగ్గురు చిన్నారుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అతి కష్టం మీద మత్తి కిరణ్ మృతదేహం లభ్యమైంది. దీంతో పోస్టుమార్టం నిమిత్తం అవనిగడ్డ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మరోవైపు మిగతా ఇద్దరి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. తమ కుమారులు నదిలో పడిపోడవంతో బాధిత కుటుంబాలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నాయి. ఘటనా స్థలానికి చేరుకుని చిన్నారుల తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు. మరోవైపు గ్రామానికి చెందిన ముగ్గురు ఒకే రోజు గల్లంతు కావడంతో మోదుముడిలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## రాష్ట్రానికి బిగ్ అలర్ట్..

**- ఐదు రోజులపాటు వర్షాలే..!**



**అమరావతి, ఏప్రిల్ 06 (నినాదం న్యూస్) :** దక్షిణ అండమాన్ సమీపంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటాయని, వెంటనే కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని, వీటికి తోడు పిడుగులు కూడా పడతాయని హెచ్చరించారు. రాష్ట్రంలో మరో ఐదు రోజుల పాటు కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మరికొన్ని జిల్లాల్లో ఎండకూడా ఎక్కువగా ఉంటుందని స్పష్టం చేశారు. గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. సోమవారం కొన్ని ప్రాంతాల్లో పిడుగులు పడతాయని చెప్పారు. వర్షాలు పడే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. భారీ వర్షాలు పడే సమయంలో సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు. రైతులు, ప్రజలు చెట్ల కింద నిల్చోవద్దని, పిడుగులు పడే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. మరోవైపు ఇప్పటికే కాకినాడ, అనకాపల్లి, శ్రీకాకుళం, పల్నాడు, బాపట్ల, గుంటూరు తదితర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసిందని అధికారులు వెల్లడించారు. అత్యధికంగా కాకినాడ జిల్లా వేలంకలో 56.25 మిల్లీ మీటర్ల వాన పడినట్లు తెలిపారు.

## ఆ పోలీసులను వదిలిపెట్టం

**- ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే స్ట్రాంగ్ వార్నింగ్**

**కడప, ఏప్రిల్ 06 (నినాదం న్యూస్) :** కడప జిల్లా ప్రొద్దుటూరులో రాజకీయం మరింత వేడెక్కింది. ఇటీవల గోపవరం ఉప సర్పంచ్ ఎన్నికలు జరిపేందుకు ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేశారు. కానీ ఉద్రిక్తతలు చోటు చేసుకోవడంతో ఎన్నికను వాయిదా వేశారు. ఎన్నిక తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. అయితే ఈ సందర్భంగా చోటు చేసుకున్న పరిణామాలు మాత్రం ప్రొద్దుటూరులో రాజకీయ చిచ్చుకు దారి తీశాయి. దీంతో టీడీపీ ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. గోపవరం ఉప సర్పంచ్ ఎన్నిక సమయంలో ఎమ్మెల్యే వరద రాజులు రెడ్డి దౌర్జన్యాలకు పాల్పడ్డారని రాచమల్లు మండిపడ్డారు. ఎమ్మెల్యే అనుచరులు సైతం హింసకు పాల్పడ్డారని ఆరోపించారు. అంతేకాదు వారికి పోలీసులు అనుకూలంగా వ్యవహరించారని శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు పోలీసులకు ఆయన స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. టీడీపీ నేతలకు వత్తాసు పలికిన పోలీసులను తాము మర్చిపోమని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి సీఎం అయిన తర్వాత ఆ పోలీసులను విధుల నుంచి తొలగిస్తామని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు హెచ్చరించారు.

## పేకాట శిబిరంపై మెరుపు దాడి : 19 మంది అరెస్ట్

**బాపట్ల, ఏప్రిల్ 06 (నినాదం న్యూస్) :** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ హెచ్చరించారు. కారంచేడు పోలీస్ స్టేషన్ పరిధి కుంకలమర్రు గ్రామంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఇంకొల్లు సర్కిల్ పోలీస్ అధికారులు, సిబ్బంది సంయుక్తంగా మెరుపు దాడి చేశారు. నగదును పందెంగా పెట్టి పొలాలలో పేకాట ఆడుతున్నారనే సమాచారం అందింది. దీంతో ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ మొయిన్ పర్యవేక్షణలో ఇంకొల్లు సీఐ రమణయ్య ఆధ్వర్యంలో కారంచేడు, ఇంకొల్లు, చిన్నగంజాం ఎస్ఐలు వెంకటరావు, సురేష్, రమేష్‌తో పాటు ఆయా స్టేషన్‌ల సిబ్బంది సంయుక్తంగా పేకాట శిబిరంపై మెరుపు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 19 మందిని అదుపులోకి తీసుకొన్నారు. వారి నుంచి స్వాధీనం చేసుకున్న లక్షా 80 వేల నగదు సీజ్ చేశారు. పేకాట ఇతర అసాంఘిక కార్యకలాపాల పట్ల పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100/112 లకు లేదా స్థానిక పోలీసు అధికారులకు ఫోన్ చేసి తెలపాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తి గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

## లక్కవరంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు...

### -ముఖ్యఅతిథిగా పాల్గొన్న కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి



**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):** అనంతగిరి మండలం లక్కవరం గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు ఆదివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. స్వామివారి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాముల వారి కళ్యాణం ముగిసిన అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని డిఎస్పి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా కులమతాలకు అతీతంగా పండుగలు నిర్వహించుకోవాలని సూచించారు. ప్రజల సంక్షేమం కోసమే పోలీసులు ఉన్నారని వారు గుర్తు చేశారు. అనంతరం గ్రామస్తులు డిఎస్పీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, మాజీ సింగల్ ఎండో చైర్మన్ బుర్రా నరసింహారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కొండపల్లి వాసు ,డేగ కొండయ్య ,బాబు నాయక్ ,మాజీ సర్పంచ్ కూరపాటి భూపతి , మాజీ ఉప సర్పంచ్ కబీర్ సాహెబ్, మాజీ ఎంపీటీసీ కర్ల అనూష భాస్కర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఒక ఎకరం... 54 బస్తాలు



**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 6(నినాదం న్యూస్):** ఎకరం పొలంలో వరి సాగుచేస్తే సాధారణంగా 25నుంచి 30 బస్తాల ధాన్యం దిగుబడి వస్తుంది. సూర్యాపేట జిల్లా రైతు ప్రయోగాత్మకంగా సాగుచేసి ఎకరానికి 54 బస్తాల వరకూ దిగుబడి సాధించారు. అనంతగిరి మండలం గొండ్రియల గ్రామానికి చెందిన బట్ట శ్రీను తన ఎకరం పొలంలో 54 బస్తాల ధాన్యాన్ని పండించాడు. హెచ్ఎంటి వరుణ్ విత్తన రకం సాగుచేసి, కలుపుతీత, పొట్ట దశ, వరి కోత దశల్లో జాగ్రత్తలు పాటించి ఈ ఘనత సాధించానని శ్రీను చెప్పారు. 'అవసరం మేరకే నీటిని వాడుతూ నీటి యాజమాన్య పద్ధతులు పాటించా. అవసరమైన మేరకే ఎరువులు వేశా. మంచి దిగుబడి సాధించా' అని తెలిపారు. ప్రతి పంటకు 50 బస్తాలకు తగ్గకుండా సాగు చేస్తాడని గ్రామస్తులు తెలిపారు.

## కన్నుల పండువగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

### -జైశ్రీరామ్ నామస్మరణతో మారుమోగిన కళ్యాణోత్సవ ప్రాంగణం

**కోదాడ,ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):**



కన్నుల పండుగగా కోదాడ పట్టణంలో సీతారాముల కల్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం ఉన్న కోదండ రామాలయ కళ్యాణం ప్రాంగణం నందు సీతారాముల కళ్యాణోత్సవంకు భారిస్థాయిలో భక్తులు హాజరయ్యారు. ఆలయ ప్రాంగణంలో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన ఉత్సవ విగ్రహాలను ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగయ్య నాలుగవతరమైన నాగు బండి రఘురామ్,సాయి ఆశ్రిత దంపతుల ఆధ్వర్యంలో స్వామివార్లను ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ అర్చకులు, వేద పండితులు స్వామివార్ల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ కమిషనర్ రమాదేవిలు స్వామివారి కల్యాణోత్సవం లో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. జై శ్రీరామ్, జై జై శ్రీరామ్ అంటూ శ్రీరాముడి నినాదాలతో కళ్యాణ ప్రాంగణం మారు మోగింది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త నాగు బండి రంగా వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి దేవాలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన పానకం, తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## జయపాఠశాలలో ఘనంగా కన్వోకేషన్ వేడుకలు ...

**కోదాడ,ఏప్రిల్ 6(నినాదం న్యూస్):**కోదాడలోని జయ పాఠశాలలో కన్వోకేషన్ వేడుక శనివారం రాత్రి ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు శ్రోత లను విశేషంగా ఆకర్షించాయి. ఈ సందర్భంగా జయ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువులతోపాటు అన్నిరంగాల్లో రానించాలని, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించేల విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. జయ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో, దేశ స్థాయిలో ఎంతో గౌరవం తీసుకొస్తున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి. జ్యోతి, ప్రదానోపాధ్యాయులు చిలువేరు వేణు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గోన్నారు.


## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**కోదాడ/రూరల్, ఏప్రిల్ 6( నినాదం న్యూస్):**



ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్విని యోగం చేసుకోగలరని ఎర్రవరం పి ఎ సి ఎస్ చైర్మన్ చైర్మన్ నల్లజల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం కోదాడ పిఏసిఎస్ పరిధిలోని ఎర్రవరం రామలక్ష్మి పురం బిఖ్య తండా, గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. దళారులను నమ్మి మోసపోవద్దు అని రైతులకు సూచించారు.వానకాలపంటలకు రైతులకు 500 రూపాయలుబోనస్ 100% రైతులు ఖాతాలో జమ అయినది,తెలిపారు, ప్రభుత్వ పథకాలను రైతులు వినియోగించుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలోవైస్ చైర్మన్ సుభాష్ భాషా బోయిన భాస్కర్ డైరెక్టర్లు గుగులోతు రవి, సుదర్శన్ మందారి శీను, అన్నం రవీందర్ రెడ్డి, వీరేపల్లి సత్యం వెంకటేశ్వర్లు నల్లజాల గోవర్ధన్ రామారావు సి ఓ లు తదితరులు పాల్గొన్నారు

## శ్రీరామనవమి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 6(నినాదం న్యూస్):** జిల్లాలో శ్రీరామనవమి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. శ్రీరామనవమి సందర్భం గా జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల లోని శ్రీ రామాలయ దేవస్థానంలో మాజీ ఎమ్మెల్యే దివా కర్ రావు సకుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం.. రమణీయం.. రాములోరి కళ్యాణం





చింతపల్లి, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్) మండలం లోని శ్రీ హరిహర క్షేత్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఆదివారం ఎంతో కమనీయంగా, రమణీయంగా, వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ముత్యాల పందిరి కింద వేద పండితుల వేదో మంత్రోచ్చారణల మధ్య మేళ తాళాల మధ్య భక్తుల గోవింద నామస్మరణతో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాములోరి కల్యాణ మహోత్సవాన్ని ఆలయ కమిటీ చైర్మన్ కావేటి శ్రీనివాసరావు, సుధ

దంపతులు, కటకం శ్రీనివాస చారి, గాయత్రీ దేవి దంపతులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం, ఆదిత్తుని సత్యనారాయణ శర్మ స్వగృహము, గోడకొండ్ల ,పోలేపల్లి రాంనగర్, తదితర గ్రామాల్లో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు యాదమ్మ పకీరా, బాబా ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ, ఆదిత్య సత్యనారాయణ శర్మ, తెరేటుపల్లి గురునాథం విద్యావతి దంపతులు, బాదం నరేందర్ శైలజా దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

**పాలవరంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు**

**కోదాడ/అనంతగిరి:** అనంతగిరి మండల పరిధిలోని పాలవరం గ్రామంలో గల అంకుమాంబ ఆలయ ప్రాంగణంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆదివారం ఆంజనేయ యూత్ ఆధ్వర్యంలో,భక్తజన సందోహం లో కన్నుల పండుగగా నిర్వహించారు. సీతారాములోరిని పల్లకిలో డీజే చప్పుల్లు,కోలాటాల కోలాహలం మధ్య స్టేజ్ మీదకు తీసుకొచ్చారు. కళ్యాణాన్ని తిలకించడానికి గ్రామంలోని భక్తులు పోటెత్తారు. వేద పండితులు వేదమంత్రోచ్చారణల నడుమ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు తిలకించి ధన్యులయ్యారు. గత 17 ఏళ్లుగా నిర్విరామంగా కానీ విని ఎరుగని రీతిలో శ్రీరామన వమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు దాతల సహకారంతో కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు,యువకులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా సీత రాముల కళ్యాణం





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 06(నినాదం న్యూస్)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంతో సహా జిల్లాలోని వివిధ పట్టణాలలో గ్రామాలలో ఆదివారం సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగింది. కౌటాల మండల కేంద్రంలోని కోదండ రామాలయంలో సీతారాముల వారి కళ్యాణం ఘనంగా జరిగింది. ఎమ్మెల్సీ దండేవిటల్ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వాములవారికి కానుకలు సమర్పించారు. కాగజ్ నగర్ పట్టణంలోనీ ఓల్డ్ కాలనీలో సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. విశ్వబ్రాహ్మణ కుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయములో మధ్యాహ్నం 12.20ని.లకు పుష్యమి నక్షత్ర యుక్త అభిజిత్ లగ్నం లో సీతా రాముల కళ్యాణం జరిగింది. ఉదయం 8.30 వివాహ వేడుకలు ప్రారంభం కాగా భక్తులందరు విచ్చేసి స్వామి వారి కళ్యాణం కనులారా వీక్షించి ,స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వివాహానంతరం అన్నప్రసాద వితరణ చేసినట్లు విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## ఘనంగా భాజపా ఆవిర్భావ దినోత్సవం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 06 (నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంతో సహా మండల కేంద్రాలలో భాజపా ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని భాజపా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కౌటాల మండల కేంద్రంలో భాజపా మండల అధ్యక్షుడు కుంచాల విజయ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా జిల్లాలోని ఆయా మండల కేంద్రాలలో మండల అధ్యక్షులు భాజపా జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాజపా కుటుంబ సభ్యులందరికి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 1980 ఏప్రిల్ 6వ తేదీన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం జరిగిందన్నారు. నాటి నుండి నేటి వరకు జాతీయ పార్టీగా ముందుకు వెళ్ళుతూ అంత్యోదయ సిద్ధాంతాన్ని ఆధారంగా చేసుకొని పని చేస్తుందన్నారు. పార్టీ 2 ఎంపీ సీట్లతో ప్రారంభమై, నేడు 15 రాష్ట్రాలలో అధికారంలో ఉన్నామంటే, కోట్లలాది మంది కార్యకర్తల నిబద్ధత, జాతీయభావం కారణమన్నారు. పార్టీకోసం తమ జీవితాలను త్యాగం చేసిన నాయకులు మరియు కార్యకర్తలందరినీ స్మరణ చేసుకుంటూ కార్యకర్తలందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ నెంబర్ వాను పటేల్, ప్రధాన కార్యదర్శి మురళి, కౌటాల మండల అధ్యక్షుడు కుంచాల విజయ్, ఉపాధ్యక్షుడు బూర్ల రవి, భూమయ్య, మధుకర్, మిథున్ కవిరాజ్, దుర్గం మోతిరాం, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ రామనవమి వేడుకలు



**గరిడేపల్లి,ఏప్రిల్ 06(నినాదం న్యూస్):** శ్రీ రామనవమి వేడుకలు ఆదివారం మండలంలో అన్ని గ్రామాల్లో ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో శ్రీసీతారాముల కల్యాణం, రామ పట్టాభిషేకం తదితర కార్యక్రమాలను కమనీయంగా నిర్వహించారు. పండితులు చతుర్వేదాలతో నూతన దంపతులకు ఆశీర్వచనం పలికారు. సాధారణంగా కల్యాణంలో రెండు సూత్రాలు ఉంటాయి. భక్త రామదాసు ఎంతో వాత్సల్యంతో తయారుచేసిన పతకాన్ని కూడా కలిపి మూడు సూత్రాలను సీతమ్మవారికి ధరింపజేయడం ఆనవాయితీ. కొన్ని గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్,ఓరుగంటి శ్రీనివాస్ దంపతులు,బండ నర్సిరెడ్డి, పాకాల పరమేష్,పగడాల లక్ష్మయ్య,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్యం మత్తులో టీచర్ మృతి



**కోదాడ/రూరల్, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):** మద్యం మత్తులో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రాణం కోల్పోయిన సంఘటన కోదాడ మండలం మంగళ తండ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. మంగళ తండా గ్రామానికి చెందిన ధరావత్ బాలాజీ నడిగూడెం మండలం చెన్నకేశవపురం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం అతని భార్య పిల్లలతో కలిసి తన తల్లి వాళ్ళ ఇంటికి వెళ్ళింది. తన ఇంటిలో ఒక్కడే ఉండటం వల్ల ఆదివారం పండుగ సందర్భంగా మద్యం సేవించాడు. ధూమపానం అలవాటు ఉండటం వల్ల మధ్యాహ్నం సమయంలో మద్యం మత్తులో స్పృహ తప్పి సిగరెట్ తాగుతున్న సందర్భంలో ప్రమాదవశాత్తు మంచానికి మంటలు అంటుకొని, మంటలు చెలరేగడం వలన అతనికి కూడా మంటలు అంటుకొని మంటల్లో కాలీ అక్కడక్కడ మృతి చెందాడు. మృతుడి బార్య ధరావతు శైలజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

## ఎన్ఎస్ఎస్‌తో విద్యార్థులలో సేవాగుణం పెరుగుతుంది

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 (నినాదం న్యూస్) :** జాతీయ సేవా పథకం ద్వారా విద్యార్థులలో సేవాగుణం పెరుగుతుందని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా. వి .వెంకటేశులు అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం ఎనుబాముల గ్రామంలో ఎన్ఎస్ఎస్ క్యాంపు ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏడు రోజుల ప్రత్యేక క్యాంపులో భాగంగా విద్యార్థులు గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించి మురికి కాలువలను పాఠశాల పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారని తెలిపారు. గ్రామంలోని ప్రజలకు మాదక ద్రవ్యాలు, ఎయిడ్స్ వ్యాధి, మద్యపానం, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారని అన్నారు. ప్రతి ఒక్కరూ అక్షరాస్యతను పెంపొందించుకోవాలని సూచించారు . సహాయ సహకారాలు అందించిన గ్రామ పెద్దలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అదే గ్రామంలో సంధ్య అనే మహిళ భర్త మృతి చెందడంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబానికి 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు వెయ్యి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మధుసూదన్, సృజన అధ్యాపకులు సుఖేష్, శరత్ అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా రాములోరి కళ్యాణం



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 6(నినాదం న్యూస్):** జిల్లాలో శ్రీరామనవమి సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆలయాల్లో సీతారామ లక్ష్మణులకు ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. సీతారాముల కళ్యాణం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. భక్తుల రామనామ స్మరణంతో మార్మోగింది. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు శ్రీరాంపూర్ లోని ఆర్కె-6 అభయాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన కల్యాణానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## అంగరంగ వైభవంగ సీతా రాముల కళ్యాణ వేడుక



**నేరేడుచర్ల ఏప్రిల్06(నినాదం న్యూస్):** నేరేడుచర్ల పట్టణం శివాజీ నగర్ నందు శ్రీ కోదండరామాలయం నందు శ్రీ సీతారామ దివ్య కల్యాణ మహోత్సవం ఘనంగా జరిపారు. ఉదయం నుంచి కాలనీ పెద్దలు యువకులు భక్తులు ఆలయాన్ని పూలు మామిడి తోరణాలు కట్టి సర్వాంగ సుందరంగా కళ్యాణ వేదిక సిద్ధం చేశారు. అనంతరం సీతారామచంద్రస్వామివారి విగ్రహాలకు భావి వద్ద మంగళ స్నానాలు భావించి పట్టు వస్త్రాలు సమర్పించి తిలకాలు దిద్ది మంగళ వాయిద్యాలతో కళ్యాణ వేదిక వద్దకు తీసుకువచ్చి వేదికపై లోక కళ్యాణర్థం వేదమంత్రాలనడుమ స్వామివారి దివ్య కళ్యాణాన్ని అత్యంత వైభవపేతంగా జరిపించారు. అనంతరం తీర్థప్రసాదాలు పానకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు,మల్లయ్య,శ్రీను,శ్రీకాంత్, వెంకట్,శ్రీనివాస్,జయరాజ్, అజయ్,సైదులు, నాగయ్య,అమరవరపు కార్తీక్,వెంకటేశ్వర్లు,మచ్చ నరేందర్,నందిపాటి మట్టయ్య మహిళలు పిల్లలు పాల్గొన్నారు.

## వాయిల సింగారంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...




**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 6(నినాదం న్యూస్):** అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామంలో బిజెపి 46 వ సంవత్సరం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బిజెపి నల్లగొండ పార్లమెంట్ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల మానిటరింగ్ కమిటీ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాస్ రావు బిజెపి జండా ఎగరవేశారు. గత 46 సంవత్సరాలుగా బిజెపి పార్టీ కోసం కార్యకర్తలు నాయకులు ఏనలేని కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో మరో ముఖ్యఅతిథిగా బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీజేపీ సీనియర్ నాయకుడు పగిడి రామారావు, మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, మల్లెబోయిన వెంకటేష్ ,శీలం సైదులు, పగిడి ఉపేందర్, కొరివి వెంకటేశ్వర్లు ,పగిడి వంశీ అంకర్ల వెంకటేశ్వర్లు ,మట్టపల్లి రంజిత్ కుమార్ ,సాగర్ల %శీ%వీరన్న నలమద లింగస్వామి తోకల మల్సూర్ పిట్టల రఘునాథం బొజ్జ గూడెం వెంకటి ,జిట్టబోయిన వెంకటేశ్వర్లు, శెట్టి శీను, చిప్పల వెంకటేశ్వర్లు, నంద్యాల వెంకటేశ్వర్లు ,అక్కినపల్లి వెంకటేశ్వర్లు ,మంగలి నారాయణ,చుండూరు సత్యనారాయణ పాల్గొన్నారు

## సన్నబియ్యం పంపిణీ ప్రారంభం



**మహాముత్తారం, ఏప్రిల్ 06(నినాదం న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్నబియ్యం పంపిణీని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం దొబ్బలపాడు దౌతిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఆయా గ్రామాల్లోని రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం లబ్దిదారులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహాముత్తారం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రుబ్బిన్ నాయక్, భరోత్, సోమ నాయక్, హాట్కర్ శంకర్ నాయక్, అజ్మీర కరుణాకర్, బాపు, తడన్ల దుర్గయ్య, అజ్మీరా రమేష్, లావుడియా సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ వైభోగమే..!
## శ్రీ సీతారాముల కళ్యాణమే..!



**మహాముత్తారం, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):**
ఆకాశమంత పందిరి..! భూదేవంత మండపం..! సకల దేవతల ఆశీర్వచనాలు..! కనుచూపు మేర భక్తుల జయజయధ్వానాలు..! వేదపండితుల మంత్రోచ్చరణలు..! దూప దీపాల ఘుమఘుమలు..! జన సంద్రంగా దేవాలయాలు..! తన్మయత్వంలో ఓలలాడే నీరా'జనం' ఎటు చూసినా.. ఎక్కడ చూసినా ఆనంద క్షణాలే.. కమనీయ దృశ్యాలే..! మధుర స్మృతులే..! వెరసి.. కళ్యాణ వైభోగమే..! శ్రీ సీతారాముల కళ్యాణమే..!! ఆదివారం అభిజిత్ లగ్నాన చూడచక్కని రామయ్యకు సిగ్గులొలికే సీతమ్మకిచ్చి అంగరంగ వైభవంగా వివాహం జరిపించారు. మహాముత్తారం మండల కేంద్రంలో ఆంజనేయ స్వామి దేవాలయం, మంహాముత్తారం లో జరిగిన సీతారాముల కళ్యాణంలో పట్టు వస్త్రాలు, తలంబ్రాలను వెంకటేష్ గౌడ్ సుజారాణి, మందల శ్రీధర్ రెడ్డి మాలతిలు సమర్పించారు.

## సీతారాముల దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి
### -పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
### -రాములోరి కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, ఎప్రిల్ 06 (నినాదం న్యూస్):**
శ్రీ సీతారాముల దీవెనలతో పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పెద్దప ల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కో రారు. ఆదివారం శ్రీరామ నవమి పర్వదినాన్ని పు రస్కరించుకొని సుల్తానాబాద్ మండలంలోని ఐ తరాజుపల్లి,గర్రెపల్లి, బొంతకుంటపల్లి గ్రామాల్లోని రామాలయాలల్లో సీతారాముల కళ్యాణ మహో త్సవానికి హాజరై,ప్రత్యేక పూజలునిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకి స్వామి వారి తీర్థప్రసా దాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అందజేసి ఘ నంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ స్థాయిలో శ్రీరామ నవమి వేడు కలను భక్తిశ్రద్ధలతో సీతారాముల కల్యాణ మహో త్సవాలను ప్రజలు ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో గొప్పతనం అని ప్రజలు నిండుగా అభి వృ ద్ధి చెందాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు, భక్తులు త దితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహనీయుల స్ఫూర్తితో సామాజిక అణిచివేతపై పోరాడాలి
### -సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య



**సుల్తానాబాద్, ఎప్రిల్ 06 (నినాదం న్యూస్):**
మహనీయుల స్ఫూర్తితో సామాజిక అణిచివేత పై పోరాడాలి అని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్యపిలుపునిచ్చారు. ఆదివా రం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పూసాల పెద్దమ్మ గుడి వద్ద సిఐటియు ఆధ్వర్యంలో బీటీ రణదీవే 35వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయ న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య మాట్లాడుతూ, బీటీ రణదీవే విద్యార్థి దశ నుండే జాతీయ ఉద్యమం లో చురుగ్గా పాల్గొన్నారని కొని ఆడారు. ఐక్యత పోరాటం అనే నినాదంతో ఏర్పడిన సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు గా దేశంలో కార్మిక వర్గ రాజ్య స్థాపన లక్ష్యంగా సమరశీల పోరాటాలకు నాయకత్వం వహించారని అన్నారు. ఆదివారం నుండి ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు సామాజిక న్యాయ సాధన క్యాం పెయిన్ నిర్వహిస్తున్నామని చెప్పారు.మండల, పట్టణ కేంద్రాల్లో సదస్సులు, సెమినార్లు నిర్వహి స్తామని, బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొ రేట్ విధానాల మూలంగా, కార్మికులు చీలికలు జరిగే ప్రమాదం ఉందని, చీలి పోకుండా మరింత ఐక్యపరచాలంటే సామాజిక న్యాయ సాధన కో సం కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అందుకే ఈ వారం రోజులపాటు జరిగే క్యాంపెయి న్ లో జిల్లాలోని కార్మికులు, ఉద్యోగులు పాల్గొని జయ ప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కా ర్యక్రమం లో సిఐటియు గుమస్తాల సంఘం అ ధ్యక్షులు మాతంగి రాజమల్లు, ఉపాధ్యక్షులు. వే గోళం శం కర్ గౌడ్,గౌరవ అధ్యక్షులు.పురం హరి కిషన్ రా వు, వేగోళం. అనిల్ గౌడ్, రాజేశం, స త్యం, ప్రశాంత్, కుమార్,అఖిల్,జై. వినయ్, భాష, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల ఆశీస్సులు అందరిపై ఉండాలి

**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** శ్రీ సీతారాముల ఆశీస్సులు అందరిపై ఉండాలని బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు అన్నారు. ఏటూరు నాగారం రామాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యానోత్సవంలో ఆయన కుటుంబ సమేతంగా పాల్గొని కళ్యాణ తంతును తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. దేశ వ్యాప్తంగా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం అత్యంత అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు. సీతారామచంద్ర ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం, మలుగు జిల్లా అభివృద్ధి వైపు పయనించి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని. సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, పాలకులకు మంచి భక్తిని ముక్తిని కలిగిస్తూ వారికి మంచి పాలన అందించే విధంగా రాముల వారి ఆశీస్సులు ఉండాలని కోరినట్లు తెలిపారు.నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రదీప్ రావు, తాడూరి రఘు, ఎండి వలీ బాబా, దన్నపునేని కిరణ్, కాకులమర్రి భాస్కర్ బాబు పాల్గొన్నారు.

# బెల్లం దుకాణం... గుడుంబా వ్యాపారం

**చెన్నూరు ఏప్రిల్ 6 (నినాదం న్యూస్) :**
మంచిర్యాల జిల్లా చెన్నూరు లోని ఓ బెల్లం వ్యాపారి నిర్వాకంతో పల్లెల్లో గుడుంబా గుప్పుమంటోంది.మద్యం ధరలకు రెక్కలు రావడంతో మందుబాబుల దృష్టి మొత్తం గుడుంబా వైపు వెళ్ళింది.తక్కువ ధరకే మత్తు రావడంతో మందు బాబులు తెగ తాగేస్తున్నారు. దీంతో దీని తయారు దారులకు వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది.ఎక్సైజ్ శాఖ తూతు మంత్రంగా తనిఖీలు చేయడంతో గుడుంబా తయారీ నిలువరించడం కష్టంగా మారుతోంది.దీంతో తనిఖీలో పట్టుబడని వారి దందా మాత్రం ధర్జాగా కొనసాగుతుంది. ఫలితంగా గుడుంబా పల్లెల్లో రోజు రోజుకూ విస్తరిస్తోంది.



- చెన్నూరులో విచ్చలవిడిగా నల్ల బెల్లం అమ్మకాలు
- మద్యం ధరలు పెరగడంతో పెరిగిన డిమాండ్

**బెల్లం ధరల పరుగులు.....**
చెన్నూరు పట్టణ కేంద్రంలో జోరుగా బెల్లం పట్టిక వ్యాపారం విచ్చల విడిగా అమ్మకాలు జరుగుతున్నాయి. వెరసీ అధికారులు సైతం చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఎక్సైజ్ , పోలీస్ ఎవరూ దీనిపై దృష్టి సాధించకపోవడంతో జోరందుకున్న బెల్లం పట్టిక అక్రమ వ్యాపారం జోరుగా సాగుతుంది.రాష్ట్ర ప్రభుత్వం గుడుంబా, నాటు సారా పై నిషేధం విధించిన విషయం తెలిసిందే. అయితే చెన్నూర్ పట్టణ కేంద్రం నుంచి గ్రామాలకు నల్ల బెల్లం పటిక రాత్రి పగలు సమయాల్లో పెద్ద ఎత్తున తరలిపోతుంది. ఈ గుడుంబా తయారీకి పెద్దమొత్తం బెల్లం పటిక అవసరం ఉన్నందున దానిని ఆసరా చేసుకొని సరఫరా పెద్ద మొత్తంలో జరుగుతుంది. వీటి విక్రయాలను కట్టడి చేస్తున్నా ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఉపయోగించే బెల్లమును వాడడంతో. తయారీ దారులకు వరంగా మారింది. భక్తులు సమర్పించే బెల్లాన్ని పెద్ద మొత్తంలో నిలువ చేసి రవాణా చేస్తున్నారు.

**ఇక్కడి నుంచే సరఫరా..**
చెన్నూరు పట్టణ కేంద్రంలో ఓ ప్రముఖ కిరాణా షాపు వ్యాపారి బెల్లం సరఫరాలో ప్రముఖ పాత్ర వహిస్తు న్నాడు. కొన్ని కిరణా షాప్ యజమానులను తన పార్టనర్లుగా ఏర్పాటు చేసు కొని సుమారు 10 మంది వ్యాపారులతో పెద్ద ఎత్తున బెల్లం ను సరఫరా చేస్తున్నాడు. లారీలలో పట్టణ కేంద్రంలో తెప్పించి గుట్ట చప్పుడు కాకుండా రాత్రికి రాత్రే సరిహద్దు గ్రామాలు, మహారాష్ట్రకు సరఫరా చేస్తున్నట్టు సమాచారం. ఇంత పెద్ద మొత్తంలో బెల్లం రవాణా జరుగుతున్నా అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరించడంతో పాలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి బెల్లం విక్రయాలను కట్టడి చేసినప్పటికీ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఉపయోగించే బెల్లమును వాడడంతో. తయారీ దారులకు వరంగా మారింది. భక్తులు సమర్పించే బెల్లాన్ని పెద్ద మొత్తంలో నిలువ చేసి రవాణా చేస్తున్నారు. ఈ అక్రమ వ్యాపారం తో పల్లెలలో విచ్చలవిడిగా గుడుంబా తయారవు తున్నదని దానివల్ల యువత, గ్రామస్తులు మద్యానికి బానిసవుతున్నారాని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ అక్రమ బెల్లం వ్యాపారం పై ఉక్కు పాదం మోపాలని పట్టణ, పల్లె వాసులు కోరుతున్నారు

## కన్నుల పండువగా రాములోరి కల్యాణం



**పెద్దపల్లి,ఏప్రిల్ 06(నినాదం న్యూస్):**
శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు శ్రీ విశ్వావసు నామ సంవత్సరం శుక్లపక్షం నవమి తిథి ఆదివారం లోకకళ్యాణార్థం కనుల పండువ గా నిర్వహించారు.శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ వేడుకలకు తిలకిడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కళ్యాణ వేడుకలను చూసి పునీతులయ్యారు.పెద్దపల్లి జిల్లాలోని అన్ని నియోజకవర్గ పరిధిలో గల అన్ని గ్రామాల్లో గల శ్రీ అభయాంజనేయ స్వామి,శ్రీ సీతారాముల ఆలయల్లో సీతారాముల కళ్యాణ వేడుకలను కనుల పండుగగా నిర్వహించారు. శ్రీ సీతరామల కళ్యాణం చైత్రశుద్ధ నవమి సందర్భంగా నిర్వహించే కళ్యాణ వేడుకల్లో భక్తులు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉదయం ముహూర్త సమయానికి ప్రారంభమయ్యే కళ్యాణ వేడుకలు వేద పండితులు ఇందు శాస్త్రుత్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి వారికి విశేషంగా నిత్యపూజలు,అభిషేకం, అర్చనలు, హారతి, మంత్రపుష్పం తో ప్రారంభమై ఉదయం నుండి కళ్యాణ వేదికపై శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలకు నిర్వహించారు.పెద్దపల్లి పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం,శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు,స్థానిక స్టేషన్ రోడ్ లో గల అభయాంజనేయ స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే పెద్దపల్లి మండలంలోని రామాలయం,శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలలో కళ్యాణ వేడుకలు నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు పానకం, వడపప్పు మహాప్రసాదంగా అందజేశారు.భక్తులు అధికసంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమంలో స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## మతంమారితే హిందువులు మనుగడ సాధించడం అసాధ్యం

- తెలుగు రాష్ట్రాల్లో హిందుత్వంపై దాడి
- ప్రపంచవ్యాప్తంగా సనాతనధర్మం విస్తరిస్తోంది
- గోవులు, ఆలయాలు దేశ సాంస్కృతిక వారధులు
- రాధామనోహరదాస్, శివానందస్వామీజీ
- వైభవంగా హిందూవాహిని శ్రీరామ మహాశోభయాత్ర



**పెద్దపల్లి, ఏప్రిల్06(నినాదం న్యూస్):**
అత్యంత ప్రాచీన ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన భారతదేశానికి సకలదేవతలకు నిలయాలైన గోవులు, ఆలయాలు సాంస్కృతిక వారధులుగా నిలిచాయని ప్రముఖ భగవద్గీత ప్రచారకర్త రాధామనోహరదాస్, తెలాంగాణా ప్రాంత ధర్మాచార్యులు శివాశివానంద స్వామీజి అన్నారు. ఆదివారం శ్రీరామనవమిని పురస్కరించుకొని హిందువాహిని ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో చేపట్టిన మహా శోభయాత్ర కార్యక్రమానికి విచ్చేసిన ఇరువురు మాట్లాడుతూ, మతం మారితే హిందువులు మనుగడ సాధించడం అసాధ్యమన్నారు. ప్రస్తుతం విశ్వవ్యాప్తంగా సనాతనధర్మ ఆచరణ దిశగా అనేక దేశాల ప్రజలు ముందుకు వస్తున్నారని, అలాంటి సమయంలో హిందుత్వాన్ని వదిలివెళ్ళడం మూర?త్వమే అవుతుందని తెలిపారు. బలమైన ప్రాచీన హిందుత్వమూలాలే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. అనేక యేళ్ళపాటు హిందూధర్మం పట్ల విషాన్ని చిమ్మిన పాలకుల అసలు నిజస్వరూపం బయట పడుతోందన్నారు. హిందూ ధర్మాన్ని మరిన్ని తరాలకు అందించేలా తమ కార్యచరణ ఉండబోతుందన్నారు. ధర్మ రక్ష కొరకు ప్రతీ హిందువు శివాజీ మహరాజ్ వలే పోరాటం చేయవలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. హిందుత్వ వ్యతిరేక శక్తుల పీచమణచడంలో కీలకభూమిక పోషించాలని వారు సూచించారు.

**భారీగా తరలివచ్చిన కార్యకర్తలు..**
**హిందూవాహిని చేపట్టిన మహా శోభయాత్ర విజయవంతం...**
వేలాదిగా హిందూవాహిని కార్యకర్తలు, అభిమానులు, వివిధ సంఘాలకు చెందిన నాయకులు తరలిరావడంతో పట్టణ వీధులన్ని కాషాయవర్ణంతో నిండిపోయాయి. సీతాసమేత శ్రీరాములవారు, హనుమంతుడు, ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా జనం తరలిరావడం అన్ని వర్గాలను విస్మయానికి గురిచేసింది. అటు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శోభాయాత్ర సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ యాత్రలో హిందూవాహిని నాయకులు పూసాల శ్యాంసుందర్, విజయ్, సాయివెంకి, ప్రవీన్, క్రాంతి, మారుతి, నరేష్, వంశీ, బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి
- ఘనంగా భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సుల్తానాబాద్ , ఏప్రిల్ 06 (నినాదం న్యూస్):**
రానున్న స్థానిక సంస్థల ఎన్ని కల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయలని పెద్దపల్లి జి ల్లా బిజెపి అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి పిలుపు ని చ్చారు. ఆదివారం సుల్తా నాబాద్ మండల కేంద్రం లోభారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినో త్సవ వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు క ర్రె సంజీవ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, పార్టీ జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన జన సంగ్ నుంచి 1980, ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ము ఖర్జీ,దిందయాల్ ఉపాధ్యాయ,అటల్ బిహారి వాజ్ పేయి, ఎల్కే అద్వాని ఆధ్వర్యంలో బీజేపీగా అవ తరించిందన్నారు.అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొ దలైన బీజేపీ వరుసగా మూడవసారి అధికారం లోకి రావడం జరిగిందనీ, ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల ప్రతీ కార్యకర్త సైనికుల పనిచేసి కషాయజెండా ఎగరవేయలని పి లుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కా ర్యదర్శి కడారి అశోక్ రావు, కార్యదర్శి చౌదరి మ హేందర్ యాదవ్, బిజెపి యువ నాయకులు మిట్టపల్లి ప్రవీణ్,కొమ్ము తిరుపతి,లంక శంకర్, కోట నాగేశ్వర్, ఎస్ ఎన్ సి వనజ, నాగుల మల్యాల తి రుపతి, బుర్ర సతీష్, గుంటి కుమార్, పల్లె కుమా ర్, చిటవేణి సదయ్య,గజ బింకర్ పవన్, కందు నూరి కుమార్, గుడ్ల వెంకటేష్, సాయి కిరణ్, ఎ ల్లంకి రాజు, కాట్నపల్లి కిరణ్, దాసరి చందు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దండకారణ్యంలో ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):**
ఆపరేషన్ కగార్ పేరిట దండకారణ్యంలో ఆదివాసీ ప్రజలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న హత్యకాండను నిలిపివేయాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ములుగు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 8న హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించే ప్రజాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు గంగుల దయాకర్, ఎలకంటి రాజేందర్, రాచర్ల బాలరాజులు మాట్లాడుతూ ఆదివాసీ ప్రజలు జల్ జంగిల్ జమీన్ ఇజ్జత్ హమరా హై అంటూ అడవిని అడవిలోని సహజ సంపద ,ఖనిజ సంపద వనరులను కాపాడుకునేందుకు పోరాడుతున్న ఆదివాసీ సంఘాలను నిషేధించి ఆ సంఘ నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెడుతున్నారని వారు ఆరోపించారు. ఆదివాసి గిరిజన ప్రజల హక్కుల రక్షణ కోసం రాజ్యాంగంలోని ఐదు ఆరు షెడ్యూల్లో ఉన్న చట్టాలను మోడీ అమిత్ షా ల ప్రభుత్వం కాలరాస్తూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నదనీ విమర్శించారు. ప్రత్యేకించి చత్తీస్ గడ్ రాష్ట్రంలో ఆదివాసుల మీద పెద్ద ఎత్తున అణచివేత, నిర్బంధం, జాతిహననాన్ని కొనసాగిస్తుందని,ఇది సామ్రాజ్యవాద బహుళ జాతి సంస్థలకు ,దళారీ నిరంకుశ కార్పొరేట్ సంస్థలకు అటవీ సంపదను కట్టబెట్టేం దుకేనని అన్నారు. గత ఏడాది జనవరి నెల ప్రారంభం నుండి నేటి వరకు 400 లకు పైగా మంది ఆదివాసులను, మావోయిస్టు పార్టీ నాయకులను కార్యకర్తలను ఎన్కౌంటర్‌ల పేరుతో చంపేశాయన్నారు.

## ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపిన ఎదులా పురం వెంకటేష్..!!



**గోదావరిఖని ఏప్రిల్ 06 (నినాదం న్యూస్) :**
శ్రీరామనవమి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదులాపురం వెంకటేష్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ని కలిసి శ్రీరామ నమామి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.

## పేకాట స్థావరాలపై దాడి

**ధర్మారం మార్చి 6 (నినాదం న్యూస్):**
ఈ రోజున మధ్యాహ్నం సమయంలో దొంగతుర్తి గ్రామా శివారులో పేకాట ఆడుతున్న వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 11, 530/- రూపాయలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శీలం లక్ష్మణ్ తెలిపారు.

## సీతారాముల కళ్యాణంలో వాసవీ క్లబ్ మజ్జిగ పంపిణీ




**ధర్మారం మార్చి 6 (నినాదం న్యూస్) :** శ్రీరా మా నవమి సందర్భంగా ధర్మారం మండల కేంద్రంలో ఉన్న రామాలయంలో సీతారాముల కల్యాణ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఆఫ్ ధర్మారం వారు కళ్యాణానికి వచ్చిన భక్తులకు దాహం తీర్చడానికి మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. వాసవి క్లబ్ చేసిన మాజీగ పంపిణీ కార్యక్రమానికి పలువురు భక్తులు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జైన రాజమౌళి ఏం సి డైరెక్టర్ ఎలగందుల అశోక్ ఈగం ప్రసాద్ జైన చందు ఈశ్వర్ గోలి కృష్ణమూర్తి మల్యాల శివ జైన కార్తీక్ గోలి రాజేశం బొద్దుకూరి సత్యనారాయణ ఒ జ్జల వెంకన్న, నాగరాజు నలుమాసు భూషణం, సిరిపురం హనుమాన్లు మరియు వాసవి క్లబ్ ధర్మారం సభ్యులు పాల్గొన్నారు.

## మత్తు పదార్ధాలకు యువత దూరంగా ఉండాలి
### శివాజీ యూత్ క్లబ్ కన్వీనర్ పడాల రవీందర్ గౌడ్



**సుల్తానాబాద్, ఎప్రిల్ 06(నినాదం న్యూస్):**
దేశ భవిష్యత్తంతా యువత చేతుల్లోనే ఉందని, మత్తు పదార్థాలకు, మతోన్మాదానికీ యువత దూ రంగా ఉండాలని శివాజీ యూత్ క్లబ్ కన్వీనర్ ప డాల రవిందర్ గౌడ్ యువతకు పిలుపు నిచ్చారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి స్తానిక శివాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్ర మంలో పాల్గొని మతోన్మాదం, మత్తు పదార్థాల వినియోగం సామాజంపై వాటి దుష్పరిణామాలు, దుష్ప్రభావాలు అనే అంశంపై మాట్లాడారు, ప్రస్తు తం దేశంలో ప్రమాదకర స్తాయిలో మతోన్మాదంతో పాటుగా మత్తు పదార్థాల వినియోగం ఉన్నాయ ని చెప్పారు.యువత వీటికి వ్యతిరేకంగా పోరా డాలన్నారు.దేశ భవిష్యత్తంతా యువత చేతుల్లో నే ఉందని, దేశాన్ని పట్టి పీడీస్తున్న సమస్యలు అ వినీతి, లంచగొండితనం,నిరక్షరాస్యత నిరుద్యోగం,ఉగ్రవాదం,రాజకీ యం,మాదక ద్రవ్యాల విని యోగంతదితర అంశాలప్రభావం విపరీతంగా ఉం దని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రం లో మత్తు పదార్థాల వినియోగం ఎక్కువ గా ఉం దన్నారు.వీటి జోలికి వెళ్లి యువత తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పడాల రవిం దర్ గౌడ్ కోరారు.

## సీతారాముల కళ్యాణం అందరికి ఆదర్శం

**ములుగు ప్రతినిధి, (నినాదం):**
ప్రతి ఏటా గ్రామాల్లో అత్యంత వైభవంగా నిర్వహించే శ్రీ సీతారాముల వివాహ వేడుక అందరికి ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని రామాలయం, గొల్లవాడ రామాలయం, ఇంచెర్ల రామాలయం, గోవిందరావుపేట మండల కేంద్రంలోని గోవిందరావుపేట, చల్వాయి, పసర, దుంపెల్లిగూడెం, మచ్చాపూర్ గ్రామాల్లోని రామాలయాల్లో అత్యంత వైభవంగా జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొని కళ్యాణ తంతును తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకరిని ఒకరు అర్థం చేసుకుంటూ, ఒకరి మాటకు ఒకరు వింటూ, ఆది దంపతులుగా ప్రజలందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన దంపతులు సీతారాములు అని, సీతారాముల ఆశీర్వాదాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, జిల్లా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# యర్రా శ్రీకాంత్ మరణం పార్టీకి తీరనిలోటు

**- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**ఖమ్మం, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):** సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ యర్రా శ్రీకాంత్ ఆదివారం మధ్యాహ్నం తీవ్రమైన గుండెపోటుతో మధురైలో మరణించారు. పార్టీ అఖిల భారత మహాసభలలో పాల్గొనేందుకు ప్రతినిధిగా వెళ్ళిన శ్రీకాంత్ నిన్న మధ్యాహ్నం అస్వస్థతకు గురి కావడంతో మధురైలోని అపోలో ఆసుపత్రిలో జాయిన్ చేశారు. ఆదివారం మధ్యాహ్నం తీవ్రమైన గుండెపోటు రావడంతో ఆకస్మికంగా మరణించారు. వారి మరణం పార్టీకి తీరని లోటు. కామ్రేడ్ శ్రీకాంత్‌కు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. శ్రీకాంత్ ఖమ్మం పట్టణంలో ఒక సాధారణ కార్మిక కుటుంబంలో జన్మించి విద్యార్థి దశలో ఎస్.ఎఫ్.ఐ. వైపు ఆకర్షితుడ్కె విద్యార్థి, యువజన ఉద్యమాలలో చురుకుగా పాల్గొని కీలక పాత్ర పోషించారు. గత 37 సం.లుగా కార్మికోద్యమంలో పనిచేస్తూ అనేక ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారు. ఇంటర్మీడియెట్ వరకు చదివిన శ్రీకాంత్ 1980 సం.లో సిపిఎం పార్టీలో చేరి 1991 నుండి పూర్తికాలం కార్యకర్తగా పనిచేస్తున్నారు. శ్రీకాంత్ సతీమణి యర్రా సుకన్య కూడా ఖమ్మం పట్టణ ఐద్వా నాయకురాలిగా పనిచేస్తున్నారు. రెండు సార్లు కౌన్సిలర్‌గా ఎన్నికై భర్త బాటలో ప్రజా సేవలో ఉన్నారు.

**పార్టీలో బాధ్యతలు :** కామ్రేడ్ శ్రీకాంత్ 1982–84 వరకు ఎస్.ఎఫ్.ఐ.లో, 1991 నుండి సి.పి.ఎం. పూర్తికాలం కార్యకర్తగా, 1995లో సి.ఐ.టి.యు. ఖమ్మం పట్టణ కార్యదర్శిగా, 2002లో పార్టీ ఖమ్మం టౌన్ కార్యదర్శిగా, 2009లో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2011లో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా ఎన్నికై నేటికీ కొనసాగుతున్నారు. 2019లో పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులుగా మొదటిసారిగా తీసుకున్నారు. తిరిగి 2021, 2025 సం.లలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో కూడా రాష్ట్ర కమిటి సభ్యులుగా ఎన్నికైనారు.

**ఉద్యమ నేపథ్యం :** 14 సం.ల వయసులోనే ఉద్యమంలోకి రావడం జరిగింది. చంద్రబాబు ప్రభుత్వ కాలంలో అసంఘటితరంగ కార్మికులు 1300 మందిని సమీకరించి దీర్ఘకాలిక పోరాటం చేయటంవల్ల పి.ఎఫ్.లు, ఇతర సౌకర్యాలు సాధించటం జరిగింది. 2000 సం.లో జరిగిన విద్యుత్ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. ఖమ్మం గ్రైన్‌మార్కెట్‌లో కార్మికులను ఏకంచేయడంతోపాటు, వేతనాలు, ఇతర సమస్యలపై పోరాటాలు నిర్వహించి ఫలితాలు సాధించారు. పట్టణ ఇళ్ళ స్థలాల సమస్యపై 10 సం.లపాటు జరిగిన సుదీర్ఘపోరాటానికి నాయకత్వం వహించటం జరిగింది. పట్టణ పేదలకు వెంకటగిరి, కోటనారాయణపురం, సత్యనారాయణపురం తదితర ప్రాంతాల్లో ఇళ్ళ స్థలాలు, ఇళ్ల సి.పి.ఎం. పోరాట ఫలితంగా వచ్చాయి. ఆ పోరాటాలన్నింటిలో శ్రీకాంత్ పాల్గొన్నారు. 2007 భూపోరాటం, 2004లో ఖమ్మం ఎం.ఆర్.ఓ. కార్యాలయం ఎదురుగా జరిగిన 9 రోజుల ఆమరణ దీక్షలో పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం



ముందు ఇండ్ల స్థలాల కోసం 5 రోజుల పాటు దీక్షలో పాల్గొన్నారు. విద్యుత్ పోరాటంలో 21 రోజులు జైలు జీవితం గడిపారు. గ్రైన్ మార్కెట్ తంలింపును వ్యతిరేకిస్తూ అన్ని వర్గాల వారిని కలుపుకొని పోరాటాలు నిర్వహించడం ద్వా రా మార్కెట్ తరలిం పును తాత్కాలికంగా నిలుపుదలచేయడం జరిగింది. పట్టణంలో పార్టీ విస్తరణ, నిర్మాణంలో కీలకపాత్ర పోషించారు. శ్రీకాంత్ మరణం పార్టీకి, ప్రజా సంఘాలకు తీరని లోటని, ఆయన మరణానికి సంతాపం, కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నట్లు నున్నా తెలిపారు.

## కౌకూర్ దర్గాకు నిద్రచేయడానికి వచ్చి అనంతలోకాలకు..

- స్నానానికని చెరువులోకి దిగి మృత్యు ఒడికి చేరిన వ్యక్తి
- డీఆర్ఎఫ్, అగ్నిమాపక బృందాలు ముమ్మర గాలింపు దొరకిన మృతదేహం

**జవహర్ నగర్ ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** కౌకూర్ దర్గాకు నిద్రచేయడానికని కుటుంబ సమేతంగా వచ్చారు. దర్శనం కోసం వెళ్ళాలని స్నానానికని చెరువులోకి దిగిన ఓ వ్యక్తి లోతు తెలియక గల్లంతయ్యాడు. ఈ సంఘటన జవహర్నగర్ పోలీస్ స్టేషన్ పరిధి యాప్రాల్ కౌకూర్ ప్రాంతంలో చోటుచేసుకుంది ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన కథనం ప్రకారం జవహర్నగర్ పోలీస్ స్టేషన్ పరిధి యాప్రోల్ కౌకూర్ దర్గాకు ఫలక్ నుమాకు చెందిన మహ్మద్ గౌస్(35), భార్య ముంతాజ్ బేగం, ఇద్దరు పిల్లలతో కలిసి దర్శనానికి వచ్చారు మహ్మద్స్ సెంట్రింగ్ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు ఇటీవల తమ్ముడు కుమారుడు నిమోనియాతో చనిపోవడంతో రోజుల కార్యక్రమాల అనంతరం శనివారం కౌకూర్ దర్గాకు నిద్ర చేయాడానికి కుటుంబమంతా వచ్చారు స్నానం చేయడానికని మహ్మద్ గౌస్ చెరువులోకి దిగడంతో లోతు తెలియక ఈత రాక పోవడంతో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు గమనించిన కుటుంబసభ్యులు గౌస్ కోసం వెతకగా ఫలితం లేకుండా పోయింది కుటుంబసభ్యులు జవహర్ నగర్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు డీఆర్ఎఫ్ బృందాలు అగ్ని మాపక సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టి ఆదివారం సాయంత్రం మృతదేహాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ దవాఖానాకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సోదరుడు కుమారుడు చనిపోయడని పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబం నిద్రచేయడానికని దేవుడి వద్దకు వస్తే ఆ దేవుడే గౌస్ ను శాశ్వతంగా తీసుకెళ్ళాడని కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.



## బాబు జగ్జీవన్ రామ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

- బిజెపి మండల అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి
- ఘనంగా జయంతి వేడుకలు

**చేవెళ్ల ఏప్రిల్ 05(నినాదం న్యూస్):** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప రాజకీయవేత గొప్ప సంస్కర్త ఆయన జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి అన్నారు. శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో బీజేపీ దళిత మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రవల్లి అశోక్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న.. పీడిత దళిత దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు జగ్జీవన్ రామ్ అని, ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది పేర్కొన్నారు. భారతదేశంలో వలసవాదానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న స్వాతంత్రోద్యమ పోరాటంతో పాటు కుల



నిర్మూలన, సామాజిక సంస్కరణ ఉద్యమాల్లో కీలకంగా పనిచేశారని, భారత దేశ స్వరాజ్య ఉద్యమంతో పాటు తదనంతరం జరిగిన దేశ పునర్నిర్మాణంలో ఆయన పాత్ర కీలకమని అన్నారు. రాజకీయ, సామాజిక, చారిత్రక ప్రాధాన్యత కలిగి ఉన్నది. 1908 ఏప్రిల్ 5వ తేదీన జగ్జీవన్ రామ్ బీహార్‌లోని షాబాద్ జిల్లాలోని చిన్న గ్రామమైన చంద్వాలో వసంతా దేవి, శోభిరామ్ దంపతులకు జన్మించారు. దళిత కులంలో పుట్టిన ఆయన పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు చురుకైన విద్యార్థిగా రాణించారు. జగ్జీవన్ రామ్1922లో ఆరా పట్టణంలోని స్కూలులో చదువుతున్నప్పుడు కుండలో నీరు తాగడానికి వెళ్తే.. ఆధిపత్య కులాల విద్యార్థులు అడ్డుకున్నారు. అలా మొట్టమొదటి సారిగా ఆయన అవమానాన్ని ఎదుర్కొన్నారు. దళితులకు పాఠశాలల్లో ప్రత్యేక మంచి నీటి కుండను ఏర్పాటు చేయడాన్ని సహించలేక అక్కడున్న అన్ని కుండలను పగలగొట్టి నిరసన తెలిపారు. వివక్షను ఎదుర్కొంటూనే ఫస్టుక్లాసులో మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్య కొనసాగించారు. 1931లో కలకత్తా విశ్వ విద్యాలయం నుంచి బీఎస్సీలో పట్టా తీసుకున్నారు. జగ్జీవన్ రామ్ కలకత్తాకు వెళ్లిన ఆరునెలల్లోనే విల్లింగ్టన్ స్క్వేర్‌లో ముప్పై వేల మంది కార్మికులను కూడగట్టి భారీ ర్యాలీ తీసే స్థాయికి చేరుకున్నారు. దాంతో ఆయన సుభాష్ చంద్రబోస్, చంద్ర శేఖర్ ఆజాద్ వంటి చాలామంది జాతీయ నాయకుల దృష్టిని ఆకర్షించగలిగారు. కమ్యూనిస్టు మేనిఫెస్టో, పెట్టుబడిదారీ గ్రంథాలతో పాటు ఇతర సోషలిస్టు సాహిత్యం అధ్యయనం చేశారు. కులరహిత, వర్గరహిత భావజాలం కలిగిన జగ్జీవన్‌రామ్‌పై ఇవి ఎంతగానో ప్రభావం చూపాయి. బ్రిటిష్ వలసవాద సంకెళ్లు తెంపి, దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలని, సామాజిక సమానత్వం నిర్మించాలని ఆయనచేస్తుంది. అని విద్యార్థి దశలోనే భావించేవారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కుంచం శ్రీనివాస్, బండారి చంద్రశేఖర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, చాకలి శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్ ప్రకాష్ ,చేగూరు ప్రవీణ్ రెడ్డి,అభిలాష్ బాబు, గోవర్ధన్, జయసింహ మరియు బిజెఆర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక అంశాలపై పోలీస్ కళాబృందం అవగాహన

**ప్రజలతో పోలీసులు మమేకం కావాలి**

**సిఐ చరమందరాజు**

**హుజూర్‌నగర్ (మఠంపల్లి) ఏప్రిల్ 05(నినాదం న్యూస్):** ప్రజలతో పోలీసులు మమేకమై మైత్రీ పోలీసింగ్ ద్వారా పోలీస్ స్టేషన్‌కు వచ్చిన వారి సమస్యలను పరిష్కరించాలని హుజూర్ నగర్ సిఐ చరమందరాజు అన్నారు. ఎస్పీ కె.నరసింహ ఆదేశాల మేరకు హుజూర్నగర్ సిఐ ఆధ్వర్యంలో మఠంపల్లి ఎస్సై పెదపంగ బాబు ఆదివారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం కృష్ణ తండా గ్రామంలో సామాజిక అంశాలపై పోలీస్ కళాబృందంతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు,డయల్ 100, బాల్య వివాహాలు,సిసి కెమేరాలు గుట్క, గంజాయి డ్రగ్స్ వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని,మూఢ నమ్మకాలపై మేజిక్ షో,తల్లి తండ్రులను మంచిగా




చూసుకోవాలని,తదితర అంశాలపై పాటలు, సైబర్ క్రైమ్స్ కళాబృందం ద్వారా ప్రదర్శిస్తు 1930 సైబర్ టోల్ నంబర్ గురించి ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజల రక్షణ భద్రత కోసమే పోలీస్ ఉందని, సమస్యాత్మక గ్రామంగా పోలీసు రికార్డులో ఒకసారి నమోదు అయితే పేరు ఎప్పటికీ అలాగే నిలిచిపోతుందన్నారు. ఏదో ఒకసారి కేసుల్లో చిక్కుకుంటే భవిష్యత్తులో ఉద్యోగాలు కోసం విదేశాలకు వెళ్లే సమయంలో పాస్పోర్ట్,వీసా పొందే విషయంలో పోలీస్ అనుమతి ఇవ్వబడదన్నారు. మహిళలను పిల్లలను వేధిస్తే షీ టీం నెం. 8712686056కి ఫిర్యాదు చేయాలన్నారు. పిడిఎస్ బియ్యంతో అక్రమ వ్యాపారం చేయవద్దని,శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్న కాలంలో మూఢనమ్మకాలు నమ్మ వద్దన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ షీటీం %ూూ×% కృష్ణమూర్తి, కానిస్టేబుల్ నరసింహారావు, వెం కటేశ్వర్లు, లింగరాజు,విజయ్,వివేక్,పోలీస్ కళాబృందం ఇన్చార్జి యల్లయ్య, గోపయ్య, చారి, కృష్ణ, నాగార్జున, గ్రామ ప్రజలు ంపాల్గొన్నారు.

## కీసర కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు చెక్కులు పెండింగ్

**ఆర్డీఓ ఉపేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చిన నాగారం మున్సిపల్ మాజీ ఛైర్మన్ చంద్రారెడ్డి**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,ఏప్రిల్06,(నినాదం న్యూస్):** కీసర రెవెన్యూ డివిజన్ పరిధిలో రెండు వేలకు పైగా కళ్యాణ లక్ష్మి చెక్కులు పెండింగ్ ఉండడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కళ్యాణం చేసి నెలలు నెలలు అయినా కళ్యాణ లక్ష్మి చెక్కుల కోసం ఆర్డీఓ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి బిఆర్ఎస్ అయినప్పటికి మల్లారెడ్డి మాటను ఏ అధికారి కూడా లెక్క చేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి. కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రష్ యాదవ్ పట్టించుకోవడంలేదని బాధితులు వాపోతున్నారు. కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డికి కలిసి నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కులను విడుదల చేయాలని మెమోరాండం ద్వారా సమర్పించారు. కళ్యాణ్ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తామని కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి మీడియాకు వెల్లడించారు.

## పేదలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు అందజేయడమె కాంగ్రెస్ లక్ష్యం

**డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్**

**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 06(నినాదం న్యూస్):** పేదలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఆనేపురం గ్రామపంచాయతీలో జై బాపు,జై భీమ్,జై సంవిధన్ కార్యక్రమంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల నుండి పశువుల పాక నిర్మాణానికై లక్ష రూపాయల వ్యయంతో భూమి పూజ చేయడం జరిగింది.. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి సంక్షేమ,అభివృద్ధి పథకాలను అందజేస్తామని తెలిపారు..కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అక్కున చేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్,కాంగ్రెస్ నాయకులు అఫ్జల్, కాలం రవీందర్ రెడ్డి,అనేపురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మల్లికంటి యాకన్న, గ్రామ నాయకులు పఠాన్ మక్బూల్, మల్లికంటి రాజు,మాజీ సర్పంచ్ దామెర్ల వీరన్న,నవీన్,శ్రీశైలం,రంజు,రవి, వెంకన్న,ప్రవీణ్,కాంగ్రెస్ కార్యకర్తలు ఇంకా తదితరులు పాల్గొన్నారు...

**కార్యకర్తల అసహనం**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి అర్హులైన అందరికీ పశువుల పాక నిర్మాణం కోసం నిధులను మంజూరు చేయాలని కోరారు .లబ్దిదారునితో అనేపురం గ్రామంలో ఉన్న కొందరు వాగ్వాదానికి దిగారు..ప్రజా పాలనలో అందరికీ సమానంగా చూడాలని లబ్ధి పొందని వారు అసహనాన్ని వ్యక్తం చేశారు...

## అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న టాక్టర్ సీజ్



**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 6 ( నినాదం న్యూస్):** ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న టాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి ముత్తయ్య ఆదివారం తెలిపారు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఈ రోజు ఉదయం హుజూర్ నగర్ పట్టణానికి చెందిన ట్రాక్టర్ యజమాని బొడ్డు వెంకటేశ్వర్లు ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా మండలంలోని శ్రీనివాసపురం గ్రామశివారులో గల వేములూరి వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా పట్టణ పరిధిలో పట్టుకొని కేసునమోదుచేసిదర్యాప్తు చేస్తున్నామని తెలిపారు .

## వైభవంగా సీతారామ కళ్యాణం



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 6(నినాదం న్యూస్):** సీతారాముల కళ్యాణం ఆదివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గ్రీన్ సిటీ కాలనిలో మార్మోగిన రామ నామం , అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం జరిగింది.

వందలాది భక్తుల నామ స్మరణతో గ్రీన్ సిటీ కల్యాణ ప్రాంగణం మారుమోగిపోయింది. గ్రీన్ సిటీ సభ్యులు సకినవేటి శ్రీనివాస్ ఉత్సవ విగ్రహాలు అందించగా , శోభన్ రావు పట్టు వస్త్రాలు ,కాలనీ సభ్యులు తలంబ్రాలు సమర్పించారు. లికళ్యాణ తంతు ఇలా.. ముందు రోజు తలంబ్రాల కొరకు కాలనీ మహిళలు భక్తి శ్రద్దలతో పసుపు కొమ్ములు నొక్కించారు. సాంప్రదాయ ప్రకారంగా రోలు రోకలి,విసురు రాయి , కుందులను అతి సుందరంగా అలంకరించి సీతారాముల నామ జపంతో , శ్రీ రామ పాటలతో తలంబ్రాల పసుపుని సిద్ధం చేశారు .

ఉదయం 9 గంటలకు ఉత్సవ విగ్రహాలను మంగళ వాయిద్యాల మధ్య భక్త మహాశేయులు శోభాయాత్ర తో శ్రీరామ రమణీయ గీతాలతో గ్రీన్ సిటీ కల్యాణ మండపం దగ్గరికి తీసుకువచ్చారు . 10 గంటలకు కల్యాణ మహోత్సవానికి సంబందించిన గణపతి , గౌరీ పూజలతో ప్రారంభించారు . 11 : 51 నిముషాలకు సుముహూర్తమున లోకకల్యాణార్థం అంగరంఘ వైభవంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు అన్నవితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం ఆరుగంటలకు మంగళ వాయిద్యాల నడుమ , చిన్నారుల కోలాహలం ఆటపాటలతో వందల మంది భక్తులు సీతారాముల శోభాయాత్ర అత్యంత రమణీయంగా నిర్వహించారు .ఈ కార్యక్రవంలో గ్రీన్ సిటీ అసోసియేషన్ సభ్యులు శోభన్ రావు , సల్ల నరేష్ , అయిత శ్రీధర్ , దాసరి ఉమేష్ , సీదార్ల రాజన్న , సరోత్తం రెడ్డి , పెద్దపల్లి రామన్న , చిట్టంపల్లి వేణుమాధవ్ , శ్రీరామోజు ప్రశాంత్ , బాపు రావు , రమణ , మరియు కాలనీ , గ్రీన్ సిటీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆళ్లపల్లి, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం పురస్కరించుకొని మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో బిజెపి పార్టీ గద్దె వద్ద మండల అధ్యక్షులు తాటికొండ శ్రీనివాస చారి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జన సంగ్ నుంచి1980, ఏప్రిల్ 6న శ్యాం ప్రసాద్ ముఖర్జీ, దీందయాల్, ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్పేయి, ఎల్కే అద్వానీ ఆధ్వర్యంలో బిజెపిగా అవతరించిందన్నారు. అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బిజెపి వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందని ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా అధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొమరం లక్ష్మయ్య, కార్యదర్శి రాంబాబు, బొమ్మల రాంబాబు, పాయం ముత్తయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మృత దేహానికి నివాళులు

**తమ్మినేని, రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**



**ఖమ్మం, ఏప్రిల్06(నినాదం న్యూస్):** సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మరియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ యర్రా శ్రీకాంత్ (62 సం.లు) ఈరోజు అనగా ఆదివారం మధ్యాహ్నం తీవ్రమైన గుండెపోటుతో మధురైలో మరణించారు. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే పార్టీ కేంద్ర కమిటి సభ్యులు తమ్మినేని వీరభద్రం, పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.సుదర్శన్‌రావు మధురైలోని అపోలో హాస్పిటల్‌కి వెళ్ళి యర్రా శ్రీకాంత్ మృత దేహాన్ని సందర్శించి, పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు.శ్రీకాంత్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో పార్టీ కేంద్ర కమిటి సభ్యులు ఎం.సాయిబాబు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జ్యోతి, బండారు రవికుమార్, పాలడుగు భాస్కర్, ఎం.డి.జహంగీర్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ డి.జి.నర్సింహారావు, రాష్ట్ర కమిటి సభ్యులు మాదాల భారతి, సుధాకర్‌రెడ్డి, నల్గొండ జిల్లా సెక్రటరీ వీరారెడ్డి, సూర్యాపేట జిల్లా సెక్రటరీ నాగార్జునరెడ్డి, సిద్దిపేట జిల్లా కార్యదదర్శి మల్లారెడ్డి, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, కొత్తగూడెం జిల్లా కార్యదదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, ఎస్.ఎఫ్.ఐ. రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, నవ తెలంగాణ ఖమ్మం జిల్లా మేనేజర్ ఎస్.డి.జావీద్, ఖమ్మం జిల్లా నాయకులు దొంగల తిరుపతి రావు, నవీన్‌రెడ్డి, మడుపల్లి గోపాల్‌రావు, వూరడి సుదర్శన్‌రెడ్డి, నంద్ర ప్రసాద్, సీనియర్ నాయకులు చింతలచెర్వు కోటేశ్వరరావు, బోనకల్ పార్టీ కార్యదర్శి కిలారు సురేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జిన్నారం/ పటాన్ చెరు ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):** జిన్నారం మండలం లో బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ప్రసంగించారు బీజేపీ కార్యకర్తలకు ప్రజా ప్రతినిధులకు, నాయకులకు బీజేపీ పార్టీని ఆదరిస్తున్న ప్రజానీకానికి ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ రెండు ఎంపీ సీట్ల నుండి మొదలైన పార్టీ ప్రస్థానం 303 వరకు చేరుకుంది అంటే దానికి కారణం కార్యకర్తలు పార్టీ వ్యవస్థాపకులు అయినా అగ్ర నాయకుల కృషియే కారణం ఇదే స్ఫూర్తితో తెలంగాణ లో కూడా రాబోయే రోజుల్లో అధికారం ఛేజిక్కించుకునే విదంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమాలో సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాపరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వంగేటి రాజిరెడ్డి, సీనియర్ నాయకులు దోమడుగు రమేష్, నల్లగండ్ల అశోక్ కుమార్ , సుధాకర్ జిన్నారం మండల ప్రధాన కార్యదర్శి రాజు బూతు అధ్యక్షులు బిక్షపతి , నాయకులు సీత రాజు యాదవ్, ఎలేష్ యాదవ్, లక్ష్మణ్, రాము, మహేష్,అశోక్, రాజు, నర్సింహా పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు కాటారంలో ఉచిత కంటి చికిత్స శిబిరం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ఏప్రిల్ 06(నినాదం):** మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా ఈ నెల 07, 08న కాటారం మండల కేంద్రంలో ఉచిత కంటి చికిత్స శిభిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. పుష్పగిరి కంటి ఆస్పత్రి వారిచే కాటారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరం, ఉచిత కంటి అద్దాల పంపిణీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, మంత్రి సోదరులు దుద్దిళ్ళ శ్రీను బాబు హాజరవుతున్నట్లు తెలిపారు. ఉచిత కంటి చికిత్స శిభిరాన్ని కాటారం, మహముత్తారం, మహదేవ్ పూర్ ,పలిమెల మలహర్ రావు మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## ఘనంగా సీతారామచంద్ర స్వామి కళ్యాణం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06( నినాదం న్యూస్):** సూర్యాపేట పట్టణంలోని 44వ వార్డులో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సీతారామచంద్రస్వామి కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేదమంత్రాల నడుమ రాములోరి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాట్లాడుతూ రాముడి జీవితం మానవాళికి ఆదర్శప్రాయమని తెలిపారు. 11 వేల సంవత్సరాలు రామ రాజ్యాన్ని పరిపాలించి అయోధ్య రాముడు ఆదిపురుషుడయ్యారని అన్నారు. వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు.

# ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జాతీయ భావజాలం, సిద్ధాంత బలంతోనే బిజెపి ప్రపంచంలోనే నెంబర్ వన్ పార్టీగా అవతరించింది
- జిల్లా పార్టీ కార్యాలయంలో జెండా ఎగరవేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, ఏప్రిల్ 6(నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ 45వ వ్యవస్థాపక ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా చేపట్టారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో జరిగిన పార్టీ ఆవిర్భావ వేడుకల్లోబిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొని , పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కరీం నగర్లోని విద్యానగర్, 38వ డివిజన్ 361వ పోలింగ్ బూత్‌లలో జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొని పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలందరికీ ఆవి ర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్టు చె ప్పారు. భారతీయ జనతా పార్టీ 45 ఏళ్ల ప్రయాణం ఎన్నో ఒడిదుడుకులు , అవమానాలను ఎదుర్కొని నేడు ఈ స్థాయికి చేరుకుంద న్నారు. జాతీయ భావ జాలం , సిద్ధాంత బలంతో పార్టీ ప్రపంచంలోనే నెం బర్ వన్ స్థాయికి చేరుకుందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ బిజెపి యేనన్నారు. దేశం కోసం ధర్మ బద్దంగా పనిచేసే బిజెపి పాలన పట్ల ప్రజలంతా విశ్వాసంతో ఉన్నారని తెలిపారు దేశంలో రెండు ఎంపీ స్థానాలతో ప్రారం భమైన బీజేపీ ప్రస్థానం నేడు వరుసగా మూడుసార్లు దేశాన్ని ఏలే స్థితిలో ఉందని, 16రాష్ట్రాలలో బిజెపి స్వతహాగా అధికారంలో ఉండి, ఆరు రాష్ట్రాల్లో కూటమి ద్వారా ప్రభుత్వాలను కొనసాగిస్తుందన్నారు. కోట్లాదిమంది కార్యకర్తల నిబద్ధత, జాతీయ భావం కారణంగానే బిజెపి ముందుకెళ్తున్నదని, ప్రజల సేవయే ముఖ్యంగా, దేశాభివృద్ధి లక్ష్యంగా పార్టీ పని చేస్తున్నదని తెలిపారు. నగరంలోని ఆయా ప్రాం తాల్లో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బిజెపి నాయకులు నరహరి లక్ష్మారెడ్డి , జాడి బాల్ రెడ్డి, కోమల ఆంజనేయులు, ఏల్మపల్లి రమేష్ గుం దారపు సంపత్ ,రెడ్డి శ్రీనివాస్, శీతాల రమేష్ చంద్ర ,బండ రాకేష్, న్యాత ప్రవీణ్, భగత్ సేన, ఈశ్వర్, ఆంజనేయులు, మామిడి రమేష్,కొంగల రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ స్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు



**కరీంనగర్, ఏప్రిల్ 6(నినాదం న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని మంకమ్మ తోటలో గల శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో నగరం మాజీ డిప్యూటీ చల్ల స్వరూపారాణి హరిశంకర్ దంపతుల ఆధ్వర్యంలో కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఆల అర్చకులు బైరి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు కొనసాగాయి. స్వామివారి కల్యాణోత్సవానికి డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్ దంపతులు పట్టు వస్త్రాలను సమ ర్పించి కళ్యాణ క్రతువులో పాల్గొన్నారు. కన్యాదాత తరపున కల్వకుంట్ల సహజ ప్రమోదరావు దం పతులు పాల్గొన్నారు కన్యాదాత స్వీకర్తగా పాత మాలతి శేఖర్ దంపతులు పాల్గొన్నారు. కల్యాణో త్స వానికి కళ్యాణ వేడుకలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించి స్వామి వారి తీర్థ ప్రసాదా లను తీసుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చలకు అర్చకులు బైరి అనిల్ కుమార్ మాట్లాడుతూ, అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు అయినటువంటి శ్రీరామచంద్రమూర్తి స్వామి వారి కళ్యాణోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా ప్రతి ఏడు లాగే నిర్వహించినామని. ఆ స్వామి వారు చూపిన మార్గం ద్వారా ధర్మంతో ప్రజలు నడుచుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో నగర డిప్యూటీ మేయర్ చల్ల సరూప రాణి హరిశంకర్ తోపాటు, ఆలయ కమిటీ చైర్మన్ చల్ల హరికృష్ణ, ఆలయ గౌరవ అధ్యక్షులు మల్లికార్జున రాజేందర్, పెద్ద ఎత్తున భక్తులు ఆలయ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ చేసిన వివిఎన్ఆర్ ఫౌండేషన్

### వ్యవస్థాపకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 6(నినాదం న్యూస్):** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక కొత్తపల్లి (హవేలీ) లోని రామాలయం లో నిర్వహింపబడే,శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి విచ్చేస్తున్న భ క్తుల సౌకర్యార్థమై గౌరవనీయులు "అల్ఫోర్స్ డా.వి. నరేందర్ రెడ్డి వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సేవా భవాని కి మారుపేరైన శ్రీ సీతారామ చంద్రస్వామిని ప్రతి ఒక్కరు స్మరించుకుని స్వామివారి యొక్క అడుగుజాడల్లో నడిచి ధర్మ పరిపాలనకు చే యూతనిచ్చి ప్రజల శ్రేయస్సు కొరకు అను నిత్యం పాటుపడాలని కోరారు.ఈకార్యక్ర మం లో బండ గోపాల్ రెడ్డి, చింతల శ్రీని వాసరెడ్డి, సంధి తిరుపతిరెడ్డి, సుంకే సత్యం, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు కోరారు.

# నిస్వార్థ సేవకుడు ఎర్రం సతీష్ రెడ్డి

- 16 సంవత్సరాలుగా భక్తులకు మజ్జిగ పంపిణీ
- కాంగ్రెస్ పార్టీకి సేవ చేయడం నా అదృష్టం
- ఏఎంసి వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి



**జమ్మికుంట, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్) :** అపర భద్రాద్రిగా పేరు పొందిన ఇల్లంతకుంట లోని శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులకు తన స్వహస్తాలతో గత 16 సంవత్సరాలుగా మంత్రి పొన్నం ప్రభాకర్ అందిస్తున్న మజ్జిగను భక్తులకు అందిస్తూ నిస్వార్థం గా సేవ చేస్తున్న జమ్మికుంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి. ఈ సందర్భంగా నినాదం సతీష్ రెడ్డిని పలకరించగా, ఆయన మాట్లాడుతూ, నాకు ఊహ తెలిసినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా పార్టీ జెండా మోస్తూ వచ్చానని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రతి సంవత్సరం ఇల్లంతకుంట రాముల వారి కళ్యాణానికి వచ్చే భక్తులకు ఉచితంగా మజ్జిగ ట్యాంకర్‌ను పంపించి భక్తులకు అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆయన పంపించిన మజ్జిగను ఉదయం నుండి రాత్రి వరకు భక్తులకు స్వయంగా అందిస్తూ ఉండడం చాలా సంతోషంగా ఉన్నాను గత తొమ్మిది సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నా చేతుల మీదుగా నిర్వహిం చడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. నా గొంతులో ప్రాణం ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తానని ఆయన తెలిపారు. ఆ సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు సూచనలతో పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ అధిష్టానం ఆదేశాలను పాటిస్తూ ముందుకు కొనసాగుతానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## ఆవోప ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ



**జమ్మికుంట, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో జరిగిన సీతా రాముల కల్యాణ మహోత్సవానికి హాజరైన సుమారు 2000 మంది భక్తులకు జమ్మికుంట ఆవోప ఆధ్వర్యంలో చల్లటి మజ్జిగను అందించారు. సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం పురస్కరిం చుకొని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జమ్మికుంట మండల శాఖ ఆధ్వ ర్యంలో సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన సుమారు 2000 మంది భక్తులకు చల్లని మజ్జిగ వితరణ చేయడం జరిగింది... ఇట్టి కార్యక్రమంలో రామాలయ కమిటీ నిర్వాహకులు ఆర్యవైశ్య అఫీషియల్స్ %డ% ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జమ్మికుంట మండల శాఖ అధ్యక్ష.. ప్రధాన కార్యదర్శి ఆకినపల్లి శ్రీనివాస్.కొండ్ల నగేష్ మంచాల రాంబాబు అదనపు ప్రధాన కార్యదర్శి రావికంటి పవన్ కుమార్ ఆవోపా జిల్లా బాధ్యులు అయిత సుధాకర్ బాదం సురేష్ బాబు బాదం రమేష్ బాబు తంగళ్ళపల్లి రాజ భాస్కర్ ఆవోపా మండల ప్రతినిధులు ఎలుగూరి కృష్ణమూర్తి ఆకిన పల్లి కాశీ విశ్వనాథం బీరవెల్లి వేణుమాధవ్ గోలి సాంబశివుడు తాడిశెట్టి సురేష్ మాదూరి జగదీశ్వర్ బచ్చు అశోక్ కుమార్ సుద్దాల భాస్కర్ లింగం రామిని మనోహర్ చిటికేసి శివానందయ్య అనంతుల రమేష్ ఆవోపా సభ్యులు దాతలు తదితరులు పాల్గొన్నారు..

## పట్టు వస్త్రాలు సమర్పించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి దంపతులు



**కరీంనగర్, ఏప్రిల్ 6(నినాదం న్యూస్):** లోక కళ్యాణార్థమై స్థానిక వావిలాల పల్లిలోని గుండు హనుమాన్ దేవాలయంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వ హింపబడుతున్న శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలకు ప్రముఖ విద్యావేత్త, తెలంగాణ రాష్ట్ర విద్యారంగా మార్గదర్శకులు అల్ఫోర్స్ డా.వి. నరేందర్ రెడ్డి సతి సమే తంగా ఆలయ కమిటీ సభ్యులకు స్వామివారి కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు సమ ర్పించి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కాసర్ల మధుకర్ రెడ్డి ఉపాధ్యక్షుడు తుమ్మల రవీందర్ రెడ్డి సంపత్ రెడ్డి కిషన్ రావు శివకుమార్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి ఎం రవీందర్ రెడ్డి బి మహేందర్ రెడ్డి సంజీవరావు మునీందర్ మునిందర్, రాంచందర్ రెడ్డి మాధవరెడ్డి వెం కటేశ్వరరావు మాజీ కార్పొరేటర్ భూమా గౌడ్ వీర దేవేందర్ పటేల్ డా కిరణ్ డా రాజిరెడ్డి టీ రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నేషన్ ఫస్ట్ నినాదంతో దేశసేవకు అంకితమైన పార్టీ బిజెపి

### ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వగృహంపై పార్టీ జెండా ఎగరవేసిన బొంతల కళ్యాణ్ చంద్ర




**కరీంనగర్, ఏప్రిల్ 6(నినాదం న్యూస్):** నేషన్ ఫస్ట్ నినాదంతో దేశ సేవకు అంకితమైన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. 45వ వ్యవస్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ నగర పాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల తన స్వగృహంపై బొం తల కళ్యాణ్ చంద్ర పార్టీ పతాకాన్ని ఎగరవేసి, పార్టీ ఫౌండర్స్‌కు ఘన నివాళులు అర్పించారు. అనం తరం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ, 44 ఏళ్ల కఠోర శ్రమ, పోరాటం , త్యాగాలతో పార్టీ ఈ స్థాయికి ఎదిగిం దని, బిజెపిని ఈ స్థాయికి తీసుకు రావడానికి పార్టీలోని ఎంతోమంది మహానుభావులు విశేష కృషి చేశారని, పార్టీకి వారు చేసిన సేవలు మరువలేని వన్నారు . నేషన్ ఫస్ట్ అనే నినాదమే ఊపిరిగా జీవిస్తూ , దేశ ప్రజల ఆకాంక్షలను నెర వేర్చేందుకు పగలు రాత్రి శ్రమిస్తున్న కార్యకర్తలే బిజెపికి అతి పెద్ద బలమన్నారు. అలాంటి కార్యకర్తల బలంతోనే నేడు ప్రపంచంలోనే బిజెపి అతిపెద్ద పార్టీగా అవత రించిందన్నారు. దేశసేవ, ప్రజా సేవ కోసం పరి తపించే కార్యకర్తలు నాయకులు కేవలం బిజెపిలోనే ఉంటారని పేర్కొన్నారు. దశాబ్దాలుగా దేశాన్ని పరిపాలించిన పార్టీలు కేవలం రాజకీయాలే చేసి వారి ఎదుగుదల కోసమే ప్రయత్నం చేశాయని విమ ర్శించారు. బిజెపి అధికారంలో ఉన్నప్పుడు స్వా ర్థక ప్రయోజనాల కోసం పనిచేయలేదని, నిరంతరం దేశం సంక్షేమ అభివృద్ధి కోసం ఆలోచించి పని చేసిందన్నారు. స్వచ్ఛమైన, పారదర్శక పాలన కొన సాగిస్తూ, అభివృద్ధి ప్రయోజనాలు నేడు ఎటువంటి వివక్ష లేకుండా చివరి దశలో ఉన్న పేదలకు చేరే విధంగా జవాబు దారితనంతో బిజెపి ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా కొనసాగుతు న్నాయన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

### భక్తులతో కిటకిటలాడిన పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం



**జమ్మికుంట ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతీ నగర్లో గల పంచముఖ హనుమాన్ దేవాలయంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం ఆలయ అర్చకులు సముద్రాల ప్రసాదాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నవమి సందర్భంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ లో గల పంచముఖ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) చైర్మన్ పొనగంటి సంపత్ – శ్రీలత ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణం జరిపించడం జరిగింది. కళ్యాణం అనంతరం భక్తులందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆలయ అర్చకులు శ్రీధర్ శర్మ, కిషోర్ శర్మలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీరామ నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారు మోగింది. మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము, డాక్టర్ ఉడుగుల సురేష్, డాక్టర్ కంశెట్టి కిషోర్, మరి అవినాష్, ఊడుగుల సంపత్, వట్టేపల్లి ప్రకాష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.


## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**వెల్గటూర్,ఏప్రిల్06(నినాదం న్యూస్):** మండలంలో "శ్రీరామ నవమిని" పురస్కరిం చుకొని భక్తులు "శ్రీ సీతారాముల" కళ్యా ణాన్ని ఆదివారం కన్నుల పండుగగా నిర్వహిం చారు. వెల్గటూరు మండల కేంద్రంలో శ్రీ రామ భక్తాంజనేయ స్వామి ఆలయంలో సీతా రాముల కళ్యాణంను భక్తులు కన్నుల పండు గగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. అలాగే స్తంభంపల్లి, రాజక్కపల్లి, జగదేవపేట, పాసిగామ, వెల్గటూర్ గ్రామాలలో గల హను మాన్ దేవాలయాల వద్ద అందంగా అలం కరించిన పూల పందిరిలో సీతా, రామచం ద్రస్వామీ ఉత్సవ విగ్రహాలు ఉంచి వేద పం డితులు కళ్యాణాన్ని జరిపించారు.కాగా ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై సీతారాముల కళ్యాణం తిలకిం చారు. ఆయా ఆయాలాల్లో కమిటీ సభ్యులు, నిర్వాహ కులు భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు.

# ఇల్లంతకుంట ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

- పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ప్రణవ్
- జై శ్రీరామ్ నినాదాలతో మారు మ్రోగిన ఇల్లంతకుంట
- భక్తులకు మంత్రి పొన్నం ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ



**జమ్మికుంట, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):** అపర భద్రాద్రిగా పేరొందిన ఇల్లంతకుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో నిర్వ హించిన సీతారాముల కల్యాణ వేడుకకు హాజరైన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఈ సందర్భంగా ఆలయ అధికారు లు స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొని,కళ్యాణ మం డపంలో పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. జై శ్రీరామ్ నినాదాలతో ఆలయ ప్రాంగణం దద్దరిల్లింది. అశే షంగా హాజరైన భక్తుల మధ్య అభిజిత్ లగ్నంలో సీతమ్మ వారి మెడలోరామయ్య తాళి బొట్టు కట్టారు. హుజురాబాద్ప్రజలుసుఖసంతోషాలతో, అష్టైశ్వ ర్యాలు చేకూరాలని భగవంతున్ని కోరు కుంటున్నట్లు తెలిపారు.ఇళ్ళందకుంట ఆలయ అభి వృద్ధికి కట్టు బడి ఉన్నామని,త్వరలోనే ఆలయ కమిటీ తో చర్చిం చి తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, నిధులు కేటాయిస్తామని తెలిపారు.

**పొన్నం ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ..**

కళ్యాణానికి వచ్చే భక్తులకు రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో ప్రణవ్ బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా భక్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**అన్నదాన కార్యక్రమం గొప్ప కార్యక్రమం....**

కళ్యాణానికి వచ్చే భక్తులకు ఉచితంగా అన్న దానం చేయడం పట్ల జమ్మికుంట కు చెందిన రైస్, కాటన్ ఇండస్ట్రీస్,పార బాయిల్డ్ రైస్ మిల్లర్ల ను ఇతర దాతలను అభినందించారు ప్రణవ్.ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని కోరారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా భక్తులకు వడ్డించారు. ఇల్లంత కుంట దేవాలయ చైర్మన్ ఇంగిలే రామారావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఇల్లంతకుంట దేవాలయం మాజీ చైర్మన్ దేశిని కోటి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణం కమనీయం ఘనంగా సీతారాముల కళ్యాణం

### పట్టువస్త్రాలు,తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దంపతులు


### భక్తులతో కిటకిటలాడిన ఇల్లందకుంట రామాలయం



**జమ్మికుంట, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):** అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లందకుంట గ్రామంలోని శ్రీ సీతారాముల ఆలయంలో సీతారాముల కల్యాణం ఘనంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ జరిగిన ఈ కల్యాణ మహోత్సవం భక్తులను మంత్రముగ్ధులను చేసింది.

ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఆయన సతీమణి శాలిని రెడ్డి కలిసి స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అనంతరం కల్యాణ దృశ్యాన్ని భక్తులతో కలిసి తిలకించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "శ్రీరాముడు సత్యానికి, ధర్మానికి ప్రతీక. ఆయన్ను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలి. తల్లిదండ్రులకు గౌరవం ఇవ్వడంలో రాముని జీవితం మార్గదర్శకం" అని అన్నారు. అలాగే ఆలయ అభివృద్ధికి అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం ద్వారా అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి అన్ని వసతులతో తీర్చిదిద్దతామని తెలిపారు. మహోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా వేలాదిగా వచ్చిన భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతి, కరీంనగర్ సీపీ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్ లక్ష్మి కిరణ్ లు ఆలయ ఇంచార్జి ఈవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**అల్వాల్, ఏప్రిల్ 6( నినాదం న్యూస్) :** శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహిం చుకున్నారు. మల్కాజిగిరి ఆనంద్ బాగ్ శ్రీ వెం కటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు మాజీ ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆలయసిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



### జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి

**జమ్మికుంట, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఇల్లంతకుంట మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాలలో పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6 న స్థాపించబడిందని అన్నారు. రెండు ఎంపీ స్థానాలతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ ప్రస్థానం ప్రస్తుతం 303 స్థానాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ ఘనత మొత్తం ఎలాంటి ఆశ ఆకాంక్ష లేకుండా దేశం కోసం ధర్మం కోసం అంటూ పనిచేస్తున్న కార్యకర్తల కృషి అని ఈ సందర్భంగా తెలిపారు. "నేషన్ ఫస్ట్ పార్టీ నెక్స్ట్ సెల్ఫ్ లాస్ట్" అనే అనే నినాదాన్ని అనుసరిస్తూ నాయకులు కార్యకర్తలు పనిచేస్తున్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీ యొక్క క్రమశిక్షణ కర్తవ్యనిష్ట చూసి ప్రజలు మూడోసారి అధికారంలో కూర్చోబెట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాబోయే కాలంలో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రానున్నది అని ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని జెడ్పిటిసి స్థానాలు అన్ని ఎంపీటీసీ స్థానాలు అన్ని సర్పంచి స్థానాలు లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని తెలియజేశారు. ప్రజలు భారతీయ జనతా పార్టీ నాయకుల క్రమశిక్షణ వలన వారిని స్థానిక సంస్థల్లో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని, నాయకులను గెలిపించుకునే దిశలోనే పార్టీ సర్వదా పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గుత్తికొండ రాంబాబు,బూత్ అధ్యక్షుడు చిట్ల శ్రీనివాస్, బూత్ ప్రధానకార్యదర్శి చిట్ల తిరుపతి, చిట్ల రవి,కొలిపాక రాంబాబు, మూడేడ్ల రాజు, నెల్లి రవి, మూడేడ్ల సాయి, మూడేడ్ల సారయ్య, మారపెల్లి ప్రవీణ్, బుర్ర వేణు, దేవునిరి కుమార్, చిట్ల నర్సింగం, నెల్లి సుధాకర్,బుర్ర సుధాకర్, మూడేడ్ల రామస్వామి, తుడి శేఖర్,చిట్ల వెంకటేష్ పాల్గొన్నారు.

# చేపలను తరచూ తినడం లేదా.. ఈ లాభాలను కోల్పోయినట్లే..!





చేపల్లో అనేక పోషకాలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. చేపలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. చేపల్లో మన శరీరానికి కావల్సిన అనేక ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. చేపల్లో మనకు రెండు రకాలు లభిస్తుంటాయి. సముద్రపు చేపలు, స్థానికంగా లభించే చేపలు. సముద్రపు చేపల్లోనే అధికంగా పోషకాలు ఉంటాయి. వీటి ధర కూడా కాస్త ఎక్కువగానే ఉంటుంది. అయితే ఏ రకానికి చెందినవి అయినా సరే చేపలు మనకు ఆరోగ్య ప్రయోజనాలనే అందిస్తాయి. చేపల్లో అనేక పోషకాలు ఉంటాయి. విటమిన్ ఎ, ప్రోటీన్లు, విటమిన్ డి, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఎముకలు బలహీనంగా ఉన్నవారు తరచూ చేపలను తింటే ఎంతో మేలు జరుగుతుంది.

**గుండె జబ్బులు రావు..**

తర మాంసాహారాల కన్నా చేపల మాంసం చాలా తేలిగ్గా ఉంటుంది. త్వరగా ఉడకడమే కాదు, సులభంగా జీర్ణమవుతుంది కూడా. చేపలను పట్టిన తరువాత త్వరగా పాడవుతాయి. కనుక లైవ్ ఫిష్‌ను అప్పటికప్పుడు కట్ చేయించుకుని తింటే మంచిది. సముద్రపు చేపలను పట్టిన తరువాత చాలా సమయానికి వినియోగదారులకు విక్రయిస్తారు. కనుక వీటిని కొనేటప్పుడు జాగ్రత్తలు పాటించడం అవసరం. చేపలను కొందరు ఎండబెట్టి నిల్వ చేసి తింటుంటారు. ఇలా తీసుకున్నా కూడా పోషకాలు లభిస్తాయి. చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులు వచ్చే ముప్పును ఏకంగా 23 శాతం వరకు తగ్గిస్తాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. చేపలను వేయించి కాకుండా ఉడకబెట్టి లేదా పులుసు రూపంలో తింటేనే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**ఎముకల ఆరోగ్యానికి..**

చేపల్లో 18 నుంచి 20 శాతం మేర ప్రోటీన్లు ఉంటాయి. ఇవి మనకు శక్తిని అందించడమే కాదు కండరాల నిర్మాణానికి దోహదం చేస్తాయి. చేపల్లో మన శరీరానికి అవసరం అయ్యే సుమారు 8 రకాల అమైనో ఆమ్లాలు ఉంటాయి. లైసీన్, మిథియోనిన్, సిస్టీన్ అనే ముఖ్యమైన అమైనో ఆమ్లాలు లభిస్తాయి. చేపల్లో కొవ్వు చాలా తక్కువగా కేవలం 0.2 నుంచి 20 శాతం వరకు మాత్రమే ఉంటుంది. అయితే ఈ కొవ్వులో చాలా వరకు ఆరోగ్యకరమైన కొవ్వులే ఉంటాయి. కనుక చికెన్, మటన్ తినలేని వారు చేపలను నిర్భయంగా తినవచ్చు. చేపల్లో విటమిన్ డి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. షుగర్ లెవల్స్‌ను అదుపు చేస్తుంది. ఎముకలు బలంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది.

**గర్భిణీలకు..**

చేపల్లో అనేక బి విటమిన్లు కూడా ఉంటాయి. థయామిన్, రైబోఫ్లేవిన్, నియాసిన్ అధికంగా ఉంటాయి. ఇవి రోగాల నుంచి మనల్ని రక్షిస్తాయి. చేపల ద్వారా మనకు విటమిన్ ఎ సులభంగా లభిస్తుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్ల సమస్యలను తగ్గిస్తుంది. గర్భిణీలు చేపలను తింటే ఎంతో మేలు జరుగుతుంది. చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు పిండం ఎదుగుదలకు సహాయం చేస్తాయి. చేపలను తింటే విటమిన్ కె అధికంగా లభిస్తుంది. ఇది గాయాలు అయినప్పుడు రక్త స్రావం అధికంగా జరగకుండా త్వరగా రక్తం గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. సముద్రపు చేపల్లో అయోడిన్ పుష్కలంగా ఉంటుంది. థైరాయిడ్ సమస్యలతో బాధపడుతున్న వారికి ఇది ఎంతో మేలు.

## నినాదం అవని 10

## చెరుకు రసాన్ని సేవిస్తే ఎంతో రుచి



వేసవి కాలంలో సహజంగానే చాలా మంది చల్లని మార్గాలను ఆశ్రయిస్తుంటారు. వేసవి తాపం నుంచి తట్టుకునేందుకు కొబ్బరి బొండాలు, శీతల పానీయాలు, చల్లలని నీళ్లతోపాటు చెరుకు రసం కూడా ఎక్కువగానే తాగుతారు. చెరుకు రసాన్ని ఈ సీజన్‌లో సేవిస్తే ఎంతో రుచిగా ఉంటుంది. మండే ఎండల నుంచి ఉపశమనాన్ని అందించడంలో చెరుకు రసం ఎంతో మేలు చేస్తుంది. దీంట్లో శరీరానికి చలువ చేసే గుణాలు ఉంటాయి. అందువల్ల చెరుకు రసాన్ని సేవిస్తే శరీరం చల్లగా మారుతుంది. వేడి తగ్గిపోతుంది. వేసవి తాపం తగ్గుతుంది. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. 250 ఎంఎల్ చెరుకు రసాన్ని సేవిస్తే మనకు సుమారుగా 160 క్యాలరీల శక్తి లభిస్తుంది. అలాగే ఫైబర్, క్యాల్షియం, పొటాషియం, మెగ్నిషియం, ఐరన్, విటమిన్ సి, విటమిన్ బి6, విటమిన్ ఇ ఇందులో సమృద్ధిగా ఉంటాయి.

**శక్తికి, ఉత్సాహానికి..**

వేసవి కాలంలో సహజంగానే మనకు నీరసం అధికంగా వస్తుంది. చిన్న పనిచేసినా చాలు త్వరగా అలసిపోతుంటారు. అలాగే ఉదయం లేవగానే నిస్సత్తువగా కూడా ఉంటుంది. ఏ పని చేయాలనిపించదు. బద్దకంగా ఉంటుంది. ఈ లక్షణాల నుంచి బయట పడాలంటే అందుకు చెరుకు రసం ఎంతో మేలు చేస్తుంది. ఈ రసాన్ని సేవిస్తే శరీరానికి తక్షణమే శక్తి లభిస్తుంది. దీంతో ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. ఎంత పని చేసినా అలసట రాదు. చెరుకు రసంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. చెరుకు రసం తాగితే మలబద్దకం తగ్గుతుంది. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. శరీరంలో పీహెచ్ స్థాయిలు సక్రమంగా నిర్వహించబడతాయి. దీంతో రోగాలు రాకుండా ఉంటాయి.



**కొలెస్ట్రాల్ తగ్గేందుకు..**

అధ్యయనాలు చెబుతున్న ప్రకారం చెరుకు రసాన్ని తరచూ సేవిస్తుంటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. బరువు తగ్గాలనుకునే వారికి చెరుకు రసం ఎంతో మేలు చేస్తుంది. దీన్ని తాగితే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువును తగ్గించేందుకు సహాయం చేస్తుంది. కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచడంలోనూ చెరుకు రసం అద్భుతంగా పనిచేస్తుంది. చెరుకు రసాన్ని సేవిస్తుంటే కిడ్నీల్లో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు సులభంగా బయటకు పోతాయి. కిడ్నీలు క్లీన్ అవుతాయి. మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. మూత్రంలో మంట తగ్గిపోతుంది. మూత్రం సాఫీగా జారీ అవుతుంది.

**చర్మ సంరక్షణకు..**

చెరుకు రసంలో ఫ్లేవనాయిడ్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అలాగే ఈ రసంలో ఫినోలిక్ సమ్మేళనాలు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలు వయస్సు మీద పడడం ఆలస్యం అవుతుంది. దీని వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.

## దాల్చిన చెక్కతో ఇంటి చిట్కాలు



దాల్చిన. చెక్కను మనం సాధారణంగా మసాలా వంటల్లో వేస్తుంటాం. ఇది లేకుండా మసాలా వంటకాలు పూర్తి కావు. శాకాహారం లేదా మాంసాహారం ఏది వండినా మసాలా అంటే మనకు ముందుగా దాల్చిన చెక్క గుర్తుకు వస్తుంది. అయితే ఆయుర్వేద ప్రకారం దాల్చిన చెక్కలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. పలు అనారోగ్య సమస్యలను తగ్గించేందుకు గాను దాల్చిన చెక్కను భిన్న రకాలుగా తీసుకోవాల్సి ఉంటుంది. దాల్చిన చెక్కను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. దీంతో మంచి ఫలితాలు ఉంటాయి. వాత సంబంధిత వ్యాధుల్లో దాల్చిన చెక్క అద్భుతంగా పనిచేస్తుంది. దాల్చిన చెక్కను తీసుకుంటే వాతం తగ్గిపోతుంది. శరీరంలో అధికంగా ఉండే నీటిని తొలగించడంలోనూ దాల్చిన చెక్క బాగానే పనిచేస్తుంది. మైగ్రేన్ ఉన్నవారు దాల్చిన చెక్క నీళ్లను తాగుతుంటే ఉపశమనం లభిస్తుంది.

**మహిళల సమస్యలకు..**

స్వర పేటిక వాపు, గొంతు బొంగురు పోవడం వంటి సమస్యలు ఉన్నవారు దాల్చిన చెక్కను బుగ్గన పెట్టుకుని నమిలి రసాన్ని మింగుతుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. మహిళల్లో రుతు సమయంలో వచ్చే సమస్యలను తగ్గించడంలోనూ దాల్చిన చెక్క ప్రయోజనకారిగా ఉంటుంది. అధిక రక్త స్రావం అవకుండా నివారిస్తుంది. దాల్చిన చెక్కను తరచూ తింటే మహిళల్లో ఉండే గర్భ దోషాలు పోతాయి. గ్యాస్ సమస్య ఉన్నవారికి దాల్చిన చెక్క మంచి ఫలితాన్ని ఇస్తుంది. జిగట విరేచనాలను సైతం తగ్గిస్తుంది. దాల్చినచెక్కను కాస్త ఉడకబెట్టి అందులో నెయ్యి, పటిక బెల్లం కలిపి తీసుకోవాలి. దీంతో విరేచనాలు తగ్గుతాయి. దాల్చిన చెక్కలో ఉండే క్యాల్షియం, పీచు పదార్థం గుండెను సంరక్షిస్తాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి.

**ఇన్‌ఫెక్షన్లు తగ్గేందుకు..**


దాల్చిన చెక్కలో యాంటీ ఫంగల్ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్‌తో పోరాడుతాయి. ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. రక్తహీనతతో బాధపడేవారు దాల్చిన చెక్కను పొడిగా చేసి రోజూ తింటే మంచి ఫలితం ఉంటుంది. దాల్చిన చెక్క చర్మానికి మేలు చేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త దాల్చిన చెక్క పొడి, తేనె వేసి కలిపి రోజూ ఒకసారి సేవిస్తుంటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. దాల్చిన చెక్క పొడిని గంధం, రోజ్ వాటర్‌తో కలిపి ఫేస్ ప్యాక్‌లా చేయాలి. దీన్ని ముఖానికి రాసి 15 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. తరచూ ఇలా చేస్తుంటే ముఖం కాంతివంతంగా మారి మొటిమలు, మచ్చలు పోతాయి. దాల్చిన చెక్క పొడిని తేనెతో కలిపి రాత్రి పూట తింటున్నా కూడా చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.

**శ్వాసకోశ సమస్యలకు..**

దాల్చిన చెక్క పొడిలో కాస్త నిమ్మరసం కలిపి పేస్ట్‌లా చేసి రాస్తుంటే మొటిమలు, బ్లాక్ హెడ్స్ పోతాయి. రక్తహీనత తగ్గేందుకు దాల్చిన చెక్క పొడిలో దానిమ్మరసం, తేనె కలిపి తీసుకోవాలి. దాల్చిన చెక్క పొడి, శొంఠి పొడి, జీలకర్ర పొడిని సమాన భాగాల్లో తీసుకుని అర టీస్పూన్ తేనెతో కలిపి రోజుకు 2 పూటలా తింటే జీర్ణ శక్తి పెరుగుతుంది. విరేచనాలు తగ్గుతాయి. దాల్చిన చెక్క, మిరియాలు, యాలకులు, నల్ల జీలకర్రను సమానంగా తీసుకుని పొడి చేసి వాసన పీలుస్తుంటే కఫం కరిగిపోతుంది. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. శ్వాస నాళాల్లో ఉండే అడ్డంకులు పోయి గాలి బాగా ఆడుతుంది. దాల్చిన చెక్క, మిరియాలను కలిపి కషాయంలా చేసి తాగుతుంటే జలుబు త్వరగా తగ్గుతుంది. రాత్రి పూట ఒక కప్పు గోరు వెచ్చని నీటిలో కాస్త దాల్చిన చెక్క పొడి, తేనె కలిపి తాగుతుంటే మైండ్ రిలాక్స్ అయి నిద్ర చక్కగా పడుతుంది. ఇలా దాల్చిన చెక్కతో అనేక లాభాలను పొందవచ్చు.




# NINADAM MARKET





## వాహనదారులకు గుడ్‌న్యూస్..

**ఎలక్ట్రిక్ కార్ల కొనుగోలుపై రూ.19 లక్షల వరకు సబ్సిడీ!**

ప్రధానమంత్రి ఎలక్ట్రిక్-డ్రైవ్ వృద్ధి పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త సబ్సిడీ పథకాన్ని ప్రవేశపెట్టింది. దీని ద్వారా దేశవ్యాప్తంగా మూడు చక్రాల ట్రక్కులు, బస్సులు, ప్రజా రవాణాను విద్యుదీకరించడంతో పాటు, ఆ ట్రక్కులు, బస్సుల యజమానులకు ప్రభుత్వం 19 లక్షల రూపాయల వరకు సబ్సిడీని అందిస్తుంది మీ ఎలక్ట్రిక్ కారుకు కేంద్రం సబ్సిడీలు అందించనుంది. అయితే, ఈ సబ్సిడీ అన్ని కార్లపై అందుబాటులో ఉండదు. ఈ-ట్రక్కులు, బస్సులు వంటి వాహనాలలో మాత్రమే అందుబాటులో ఉంటుంది. ప్రాథమికంగా కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి కేంద్రం ఈ-ట్రక్కులు లేదా ఎలక్ట్రిక్ ట్రక్కులపై అదనపు ప్రాధాన్యత ఇస్తోంది. ఆ విషయంలో ప్రభుత్వం ఒక ప్రత్యేక ప్రాజెక్ట్ కింద కార్ల యజమానులకు 19 లక్షల రూపాయల వరకు సబ్సిడీలను కూడా అందిస్తుంది. ప్రధానమంత్రి ఎలక్ట్రిక్-డ్రైవ్ వృద్ధి పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త సబ్సిడీ పథకాన్ని ప్రవేశపెట్టింది. దీని ద్వారా దేశవ్యాప్తంగా మూడు చక్రాల ట్రక్కులు, బస్సులు, ప్రజా రవాణాను విద్యుదీకరించడంతో పాటు, ఆ ట్రక్కులు, బస్సుల యజమానులకు ప్రభుత్వం 19 లక్షల రూపాయల వరకు సబ్సిడీని అందిస్తుంది. ఆ సబ్సిడీని అందించడానికి కేంద్రం ఈ ప్రాజెక్టు కింద ఇప్పటికే 500 కోట్ల టాకా కేటాయించింది. ప్రభుత్వ ఈ చర్య రాబోయే రోజుల్లో పర్యావరణానికి మేలు చేస్తుందని నిపుణులు అంటున్నారు. కాలుష్యం, కార్బన్ దయాక్సైడ్ స్థాయిలు పెరుగుతున్నాయి.

## ఆ పథకాల్లో పెట్టుబడితో రాబడి వరద

**- పెట్టుబడికి బోలెడంత భరోసా..!**



భారతదేశంలోని ప్రజలు ఏళ్లుగా పొదుపు పథకాల్లో పెట్టుబడికి ఆసక్తి చూపుతూ ఉంటారు. కేంద్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిన స్థిర ఆదాయాన్ని ఇచ్చే చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో గ్రామీలు పెట్టుబడి పెడుతూ ఉంటారు. ముఖ్యంగా భవిష్యత్ అవసరాలను దృష్టి పెట్టుకుని ఎక్కువ మంది పెట్టుబడికి ముందుకు వస్తూ ఉంటారు. ప్రభుత్వం కూడా పెట్టుబడులను ప్రోత్సహించేందుకు ఆయా పెట్టుబడి పథకాలపై వివిధ రాయితీలను అందిస్తూ ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం మార్కెట్‌లో అందుబాటులో ఉన్న టాప్-5 పెట్టుబడి పథకాల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ దీర్ఘకాలిక పెట్టుబడిగా స్థిరమైన, హామీతో కూడిన రాబడిని అందిస్తుంది. దీంతో పెద్ద సంఖ్యలో ప్రజలు పీపీఎఫ్ పథకంలోపెట్టుబడికి ముందుకు వస్తున్నారు. దాదాపు 7 నుంచి 8 శాతం వడ్డీ రేటుతో, పన్ను రహిత రాబడిని అందిస్తుంది. ముఖ్యంగా 15 సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధితో అందుబాటులో ఉండడం వల్ల క్రమశిక్షణతో కూడిన పొదుపునకు మరోపేరుగా ఉంటుంది. ఐదు సంవత్సరాల తర్వాత చేసే పాక్షిక ఉపసంహరణలపై ఎలాంటి జరిమానాలు ఉండవు. అంతేకాకుండా పెట్టుబడులు సెక్షన్ 80సీ కింద పన్ను ప్రయోజనాలకు అర్హత ఉంటుంది. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ దీర్ఘకాలిక పెట్టుబడిగా స్థిరమైన, హామీతో కూడిన రాబడిని అందిస్తుంది. దీంతో పెద్ద సంఖ్యలో ప్రజలు పీపీఎఫ్ పథకంలోపెట్టుబడికి ముందుకు వస్తున్నారు. దాదాపు 7 నుంచి 8 శాతం వడ్డీ రేటుతో, పన్ను రహిత రాబడిని అందిస్తుంది. ముఖ్యంగా 15 సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధితో అందుబాటులో ఉండడం వల్ల క్రమశిక్షణతో కూడిన పొదుపునకు మరోపేరుగా ఉంటుంది. ఐదు సంవత్సరాల తర్వాత చేసే పాక్షిక ఉపసంహరణలపై ఎలాంటి జరిమానాలు ఉండవు. అంతేకాకుండా పెట్టుబడులు సెక్షన్ 80సీ కింద పన్ను ప్రయోజనాలకు అర్హత ఉంటుంది. సుకన్య సమృద్ధి యోజన కుమార్తె భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని పెట్టుబడి పెట్టే వారి మొదటి ఎంపికగా ఉంటుంది. సుకన్య సమృద్ధి యోజన పథకంలో ప్రస్తుతం 7.6% అత్యధిక వడ్డీ రేటును అందిస్తూ ఇతర చిన్న పొదుపు పథకాలలో ఒకటిగా నిలుస్తుంది. ఈ పథకంలో పెట్టుబడికి తల్లిదండ్రులు తమ కుమార్తెలకు 10 సంవత్సరాల వయస్సు వచ్చేలోపు ఖాతా తెరవాల్సి ఉంటుంది. అలాగే ఈ పథకంలో కూడా సెక్షన్ 80సీ కింద డిపాజిట్లు, ఉపసంహరణలపై పన్ను రహిత ప్రయోజనాలను అందిస్తాయి. సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ 60 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారికి సంవత్సరానికి 8.2 శాతం ఆకర్షణీయమైన వడ్డీ రేటును అందిస్తుంది. ఈ స్కీమ్ ద్వారా త్రైమాసిక వడ్డీ చెల్లింపులను పొందవచ్చు. ఈ స్కీమ్ పదవీ విరమణ చేసిన వారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ స్కీమ్ ఐదు సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధితో వస్తుంది. అలాగే మూడు సంవత్సరాల ఐచ్ఛిక పొడిగింపుతో సెక్షన్ 80 సీ కింద పన్ను ప్రయోజనాలు కూడా పొందవచ్చు. కిసాన్ వికాస్ పత్ర పథకంలో స్థిరమైన రాబడితో మీ పెట్టుబడిని రెట్టింపు చేసుకునే అవకాశం ఉంటుంది. 10 సంవత్సరాలలోపు పెట్టుబడిదారులకు వారి పెట్టుబడిపై 100 శాతం రాబడిని పెట్టుబడిదారులకు మంచి ఎంపికగా ఉంటుంది.

## ఆ జాగ్రత్తలతో రిటైర్‌మెంట్ తర్వాత ఆర్థిక భరోసా..

**- పెట్టుబడిపై నిపుణుల సూచనలివే..!**



భారతదేశంలో ఇటీవల కాలంలో ప్రైవేట్ రంగంలో పని చేసే ఉద్యోగుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అయితే ప్రైవేట్ రంగ ఉద్యోగస్తులకు పదవీ విరమణ తర్వాత ఆర్థిక భరోసా అనేది అందని ద్రాక్షగానే ఉంటుంది. ఈ నేపథ్యంలో దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే చందాన సంపాదన ఉన్నప్పుడే రిటైర్‌మెంట్ జీవితం గురించి ఆలోచించి పదవీ విరమణ పథకాల్లో పెట్టుబడి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రైవేట్ రంగ ఉద్యోగస్తులతో పాటు వ్యవస్థాపక సంస్థలలో ఉన్న వారికి హామీతో కూడా పెన్షన్లు కొరతగా మారుతున్నందున కచ్చితంగా పదవీ విరమణ పథకాల్లో పెట్టుబడి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. 2050 నాటికి భారతదేశంలో పురుషులు, మహిళలు 75 నుంచి 80 సంవత్సరాలకు పైబడే జీవిస్తారని పలు నివేదికలు సూచిస్తున్నాయి. అంటే మీరు రిటైర్ అయ్యాక కూడా 15 నుంచి 20 సంవత్సరాల ప్రణాళికతో పెట్టుబడులు పెట్టుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో పెట్టుబడిపై నిపుణుల సూచనలను ఓ సారి తెలుసుకుందాం. పదవీ విరమణ తర్వాత ఆదాయ వ్యూహానికి పునాదిగా పునరావృత ఖర్చులను అర్థం చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యమైన నెలవారీ ఖర్చులతో లెక్కలు వేయడంతో పాటు త్రైమాసిక, వార్షిక ఖర్చులు అంటే ఆరోగ్య పరీక్షలు, ఆస్తి పన్నులు, బీమా పునరుద్ధరణ వంటి ఖర్చులు పరిగణలోకి తీసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే ప్రయాణం, వినోదంతో పాటు గృహ పునరుద్ధరణలు వంటి ఖర్చులను బేరీజు వేసుకోవాలని సూచిస్తున్నారు. ఆయా ఖర్చులను పరిగణలోకి తీసుకున్న తర్వాత 20 ఏళ్ల రాబడిని దృష్టిలో పెట్టుకుని పెట్టుబడి పెట్టాలని సూచిస్తున్నారు. మీరు ఇప్పుడు ఉన్న జీవనశైలిని రిటైర్ అయ్యాక కూడా నిర్వహించాలంటే రిస్క్, రాబడిని సమతుల్యం చేసే స్మార్ట్ పెట్టుబడులతో సులభం అవుతుందని చెబుతున్నారు. ముఖ్యంగా ష్యూరిటీకి ప్రాధాన్యత ఇవ్వాలనుకునే పెట్టుబడిదారులకు ఫిక్సడ్ డిపాజిట్లు లేదా సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్‌లతో కలిపి యాన్యుటీల మిశ్రమానికి ప్రాధాన్యత ఇవ్వవచ్చని చెబుతున్నారు. అయితే ఈ ఎంపిక తక్కువ తులనాత్మక రాబడిని అందిస్తుందని, ప్రిన్సిపల్ పరిరక్షణకు గణనీయమైన ముప్పు కలిగించే రేట్ల వద్ద పరిపక్వ డిపాజిట్లను తిరిగి పెట్టుబడి పెట్టే ప్రమాదాన్ని కలిగి ఉంటుందని గమనించాలి. సిస్టమాటిక్ విత్‌డ్రాయల్ ప్లాన్‌లు అంటే డెట్ మ్యూచువల్ ఫండ్స్, ఆర్బిట్రేజ్ ఫండ్స్, మల్టీ అసెట్, హైబ్రిడ్ ఈక్విటీ పథకాల్లో పెట్టుబడితో తక్కువ రిస్క్‌తో ఎక్కువ రాబడిని పొందవచ్చని చెబుతున్నారు.

**అమెరికాకు ఎదురుదెబ్బ.. ఆ లగ్జరీ కార్ల సరఫరా నిలిపివేత!**

అలాగే పౌరులు పన్ను సమర్థవంతమైన ఉపసంహరణ విధానం ఎంచుకోవడం చాలా కీలకం అని నిపుణులు చెబుతున్నారు. ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్, ఎన్‌పీఎస్ నుంచి వరుసగా ఉపసంహరణలు పన్ను ప్రయోజనాలను విస్తరించడానికి సహాయపడవచ్చు. తక్కువ మూలధన లాభాల పన్ను ప్రయోజనాన్ని పొందడానికి నుంచి నిర్మాణ ఉపసంహరణలు సమర్థవంతంగా మీ ఆర్థిక భవిష్యత్తును సురక్షితం చేసుకోవాలని సూచిస్తున్నారు.

## భారత్ యూపీఐకి పెరుగుతున్న ఆదరణ..!

యూపీఐ ద్వారా జరిగే లావాదేవీల సంఖ్య గత సంవత్సరంతో పోలిస్తే 42 శాతం పెరిగి 93.23 బిలియన్లకు చేరుకుందని ఒక నివేదికలో పేర్కొన్నారు. వరల్డ్‌లైన్ 2024 ఇండియా డిజిటల్ చెల్లింపుల నివేదిక ప్రకారం, మూడు యూపీఐ ప్లాట్‌ఫారమ్‌లు భారతదేశ యూపీఐ ప్రపంచవ్యాప్తంగా తనదైన ముద్ర వేస్తోంది. భారతదేశ యూపీఐ కూడా అనేక దేశాలలో ఉపయోగించబడుతోంది. దీనికి సంబంధించి ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశ ఏకీకృత చెల్లింపుల ఇంటర్‌ఫేస్ వారి చెల్లింపు వ్యవస్థతో అనుసంధానించాలని దేశాలకు ప్రతిపాదించారు. ఈ చొరవ లక్ష్యం వ్యాపారం, పర్యాటకాన్ని ప్రోత్సహించడం. బిమ్స్‌టెక్‌లో బంగ్లాదేశ్, భూటాన్, ఇండియా, మయన్మార్, నేపాల్, శ్రీలంక, థాయిలాండ్ ఉన్నాయి. ఈ దేశాల చెల్లింపు వ్యవస్థలతో యూపీఐని అనుసంధానించడం వలన సరిహద్దు లావాదేవీలు సులభతరం అవుతాయి. తద్వారా వాణిజ్యం, పర్యాటకం వృద్ధి చెందుతుంది. ఈ చొరవ డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడంలో, ప్రాంతీయ ఆర్థిక సహకారాన్ని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. యూపీఐ కీర్తి నిరంతరం ప్రపంచవ్యాప్తంగా వ్యాపిస్తోంది. ప్రస్తుతం ఏడు దేశాలలో ఉంది. వీటిలో భూటాన్, మారిషస్, నేపాల్, సింగపూర్, శ్రీలంక, ఫ్రాన్స్ ఉన్నాయి. వంటి 20 యాప్‌లు ఈ అంతర్జాతీయ లావాదేవీలకు మద్దతు ఇస్తాయి. యూపీఐ ప్రారంభించిన దేశాలలో దాని వినియోగాన్ని విస్తరించడంపై దృష్టి సారిస్తోంది.

**యూపీఐ ద్వారా ఎంత లావాదేవీ జరిగింది?**

2024 ద్వితీయార్థంలో యూపీఐ ద్వారా జరిగే లావాదేవీల సంఖ్య గత సంవత్సరంతో పోలిస్తే 42 శాతం పెరిగి 93.23 బిలియన్లకు చేరుకుందని ఒక నివేదికలో పేర్కొన్నారు. వరల్డ్‌లైన్ %ఎ%2 2024 ఇండియా డిజిటల్ చెల్లింపుల నివేదిక ప్రకారం, మూడు యూపీఐ ప్లాట్‌ఫారమ్‌లు %ఖాష్ట్రశీఅవూవ, +శీశీస్త్రశ్రీవ,్ఖుఎ,్ఖువ్‌ఎ% వాల్యూమ్, విలువ పరంగా ఆధిపత్యం చెలాయిస్తూనే ఉన్నాయి.




లావాదేవీల పరిమాణం పరంగా, ఈ మూడు యాప్‌లు డిసెంబర్ 2024లో జరిగిన అన్ని లావాదేవీలలో 93 శాతం వాటాను కలిగి ఉన్నాయి. లావాదేవీ విలువ పరంగా, వాటా 92 శాతంగా ఉంది.

## కుంగ్-ఫూ నేర్చుకోవడంతో ఆత్మస్థైర్యం పెంపొందుతుంది



**ధర్మారం మార్చ్ 6, ( నినాదం న్యూస్):** కుంగ్-ఫూ నేర్చుకోవడం వల్ల ఆత్మస్థైర్యం పెంపొందడంతో పాటు, ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందని ధర్మారం ఎస్సై శీలం లక్ష్మణ్ అన్నారు. ఆదివారం ధర్మారంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో డ్రాగన్ స్వార్డ్ కుంగ్ -ఫూ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్టుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎస్సై లక్ష్మణ్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు,ఆత్మరక్షణ కోసం ప్రతిఒక్కరు మార్షల్ఆర్ట్స్ నేర్చుకోవాలన్నారు. కుంగ్ - ఫూ నేర్చుకోవడం వల్ల దేహ దారుద్యంతోపాటు,ఆత్మవిశ్వాసం పెరుగు తుందన్నారు. ఈ సందర్భంగా 120 మంది విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రుప్లా నాయక్,డ్రాగన్ స్వార్డ్ కుంగ్ - ఫూ అకాడమీ గ్రాండ్ మాస్టర్ రాజమల్లు,జనరల్ సెక్రటరీ కస్తూరి ప్రవీణ్,సీనియర్ మాస్టర్లు,శ్రీనివాస్,హరికృష్ణ, ప్రసాద్,చందు,లింగంపల్లి రమేష్,వెంకటస్వామి విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలపై సీతారాముల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి

- బిజెపి రామగుండం ఇన్చార్జి కందుల సంధ్యారాణి
- పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు



**గోదావరిఖని ఏప్రిల్ 06 (నినాదం న్యూస్) :** శ్రీరామనవమి సందర్భంగా రామగుండం నియోజకవర్గం లోని పలు ఆలయాలను సందర్శించిన రామగుండం బిజెపి ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి, ఈ సందర్భంగా వారు ఎన్టిపిసి, గోదావరిఖని, పాలకుర్తి, అంతర్గాం పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానాలు, వివిధ కార్యక్రమాలలో పాల్గొని రామగుండం నియోజకవర్గం ప్రజలు ఎల్లప్పుడూ, సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ శ్రీరామ నవమి రోజున రామ నామస్మరణ చేయడం వల్ల అనేక రెట్లు పుణ్య ఫలం లభిస్తుందని, చాలా మంది నమ్ముతారు. శ్రీ రామ నవమి రోజే సీతారాముల కళ్యాణం జరిగిందని, పట్టాభిషేకం కూడా ఇదే రోజు జరిగిందని చెబుతారు. అందుకని తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా సీతారాముల కళ్యాణం నిర్వహిస్తారని అన్నారు. ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గం లోని పలు ఆలయాలను సందర్శించి నియోజకవర్గ ప్రజల కోసం వారు ఎలాంటి బాధలు లేకుండా అష్టైశ్వర్యాలతో ఎల్లప్పుడూ ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

## రాములోరి కళ్యాణంలో మాజీ ఎమ్మెల్యే



**మంథని ఏప్రిల్ 6( నినాదం న్యూస్):** శ్రీరామనవమి సందర్భంగా మంథని నియోజకవర్గంలోని ఆయా ఆలయాల్లో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. మంథని మున్సిపల్ పరిధిలోని హనుమాన్ నగర్, శ్రీరామ్ నగర్ , మంథని మండలం మైదుపల్లి గ్రామంలో, ముత్తారం మండలం లక్కారం గ్రామంలో రామగిరి మండలం రామయ్య పల్లె గ్రామాల్లోని హనుమాన్, కోదండ రామాలయాల్లో సీతారాముల కళ్యాణం వేదపండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని సీతారాముల కళ్యాణం తిలకించారు.

## సీతారాముల కళ్యాణంలో అడ్లూరి



**ధర్మారం మార్చి 6 (నినాదం న్యూస్) :** శ్రీరామనవమి సందర్భంగా జరిగే సీతారాముల కళ్యాణానికి మండల కేంద్రంలో ఉన్న రామాలయంలో ఈరోజు ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరు కాగా ఆయనకు ధర్మారం మాజీ సర్పంచ్ మాజీ జెడ్పిటిసి దంపతులు పద్మజ జితేందర్ రావు, స్వాగతం పలికారు అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగిరెడ్డి తిరుపతిరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్ నాయకులు నర్సింహులు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**రాములోరి కళ్యాణంలో మాజీ మంత్రి....**

ధర్మారం మండల కేంద్రంలో ఉన్న రామాయణంలో సీతారాముల కళ్యాణానికి మాజీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజ రూ కాదా ఆయనకు మాజీ జెడ్పిటిసి పుష్కారి పద్మజ జితేందర్ రావు దంపతులు స్వాగతం పలికి కళ్యాణం అనంతరం స్వామివారి తీర్థప్రసాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పు సుకూరి పద్మజ జితేందర్రావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుచ్చిరెడ్డి బలరాం రెడ్డి టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజుల శ్రీధర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

- కన్నుల పండువగా సీతారాముల కల్యాణ మహోత్సవం
- పూజలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్



**సుల్తానాబాద్, ఎప్రిల్ 06 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండ లంలోని హనుమాన్, రామా లయాలు భక్తు లతో కిటకిటలాడా యి. ఆదివారం శ్రీ రామ నవమి ని పురస్కరించుకుని స్థానిక పెరిగి ద్ద హనుమాన్ ఆల యం, గర్రెపల్లి, ఐత రాజ్ పల్లి, రాముని పల్లె, చిన్న కల్వల, కందునూరిపల్లె గ్రా మాల్లోని హనుమాన్ ఆలయాల్లో శ్రీరామ జయ రామ జయ రామ అనే నామంతో మారు మోగిం ది. సీతారాములకళ్యాణం కన్నుల పండువగా జ రగడంతో భక్తులు భక్తి శ్రద్ధలతో కల్యాణంను తిలి కించారు. శివసత్తులు,మహిళ భక్తులు పెద్ద ఎత్తు న పాల్గొన్నారు. స్థానిక పెరిగిద్ద హనుమాన్ ఆల యం వద్ద జరిగిన రాములోరి కళ్యాణ మహోత్స వంలో గ్రంథాలయసంస్థ చైర్మన్అంతటి అన్నయ్య గౌడ్ దంపతులు, ఆలయ చైర్మన్ ఆకుల రామేశ్వ రరావు దంపతులు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ లు పాల్గొని వే ద పండితుల మంత్రాలతో కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం శ్రీరామ టాకీస్ నిర్వాహకులు దుగ్యాల సంతోషరావు, మిట్టపల్లి ప్రవీణ్, కడారిఅశోక్ రావు, కోదూరు సతీష్ ఆధ్వ ర్యం లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఆలయ చైర్మన్ రామేశ్వరరావు ఆధ్వర్యం లో భక్తులకు త్రాగునీరు,ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,యువసంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజకుమార్,చింతలరాజు,అమిరిశెట్టి రాజలింగం, కందునూరి కుమార్, తో పాటు స్థానిక ప్రజలు, మ హిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాలకు మేలు చేయాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం

- సన్న బియ్యం పంపిణీ పట్ల మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం
- మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్




**మంథని ఏప్రిల్ 6( నినాదం న్యూస్):** బడుగు, బలహీన వర్గాలకు మేలు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మంథని మండలం పుట్టపాక గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చాట్లపల్లి సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి, గ్రామస్తులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారు కూడా సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతోనే రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. ఇందులో భాగంగానే రేషన్ కార్డులో ఉన్న ఒక్కొక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సన్న బియ్యం పంపిణీ వల్ల ప్రభుత్వంపై 3వేల నుంచి 4 వేల కోట్ల అదనపు ఆర్థిక భారం పడుతున్నా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికే తమ ప్రభుత్వం ముందడుగు వేసిందని అన్నారు. పేదవారికి సన్న బియ్యం పంపిణీ చేసేందుకే రైతులకు 500 బోనస్ ఇచ్చి సన్నవడ్లు పండించడానికి వారిని ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఐలి శ్రీనివాస్, కల్వల రాజేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సవాయి గట్టయ్య, ఇల్లుటం వెంకటేశం, అవునూరి రాజేశం, కన్నూరి రవి, రాజబాబు, చంద్ర మూర్తి, కొత్త ప్రవీణ్, సిరిశెట్టి అశోక్, సదానందం, ముప్పిడి సురేష్, మరిశెట్టి కుమార్, మహిళా అధ్యక్షురాలు హుస్సేన్ బి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రంజిత్ ఆధ్వర్యంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గోదావరిఖని ఏప్రిల్ 06(నినాదం న్యూస్):** దేశం ధర్మం సిద్ధాంతమే ఊపిరిగా, నమ్ముకున్న జెండా కోసం ప్రాణాలైనా అర్పించే కార్యకర్తలే తన బలంగా, దేశంలో వారసత్వ రాజకీయాలకు చరమగీతం పాడిన నిప్పు కనిక భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని 32 వ డివిజన్ ఎల్బీనగర్లో కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు కోమల్ల మహేష్ బిజెపి జెండాను ఆవిష్కరించడం జరిగింది.నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా, దేశంలోని చిట్టచివరి పేదవారికి సైతం ప్రభుత్వ ఫలాలను అందించడమే ధ్యేయంగా నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ పథకాలను డివిజన్ పెద్దలకు వివరించడం జరిగింది. ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కన్వీనర్ బొడ్డుపల్లి రంజిత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బల్మూరి అమరేందర్ రావు భారతీయ జనతా పార్టీ శిశు మందిర్ మండల కన్వీనర్ ఆధ్వర్యం లో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు, దేశం ధర్మం సిద్ధాంతమే ఊపిరిగా,నమ్ముకున్న జెండా కోసం ప్రాణాలైనా అర్పించే కార్యకర్తలే తన బలంగా,దేశంలో వారసత్వ రాజకీయాలకు చరమగీతం పాడిన నిప్పు కనిక భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని 32 వ డివిజన్ ఎల్బీనగర్లో కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు కోమల్ల మహేష్ బిజెపి జెండాను ఆవిష్కరించడం జరిగింది. నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా, దేశంలోని చిట్టచివరి పేదవారికి సైతం ప్రభుత్వ ఫలాలను అందించడమే ధ్యేయంగా నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ పథకాలను డివిజన్ పెద్దలకు వివరించడం జరిగింది. ఇందులో భాగంగా శ్రీరామనవని పురస్కరించుకొని భక్తులకు ఎల్బీనగర్ పార్టీ ఆఫీస్ యందు నాయకులు ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.

## శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దడమే బిజెపి సిద్ధాంతం



**పెద్దపల్లి, ఏప్రిల్06(నినాదం న్యూస్):** అత్యంత శక్తివంతమైన దేశంగా భారత్ ను నిలిపేలా నరేంద్రమోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ అన్నారు. బిజెపి 45వ ఆవిర్భావ వేడుకలను పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్, మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్ ఆద్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. చందపల్లి, నిమ్మనపల్లి గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరించిన ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ,1980 ఏప్రిల్ 6న అటల్ బిహారీ వాజ్ పాయి, లాల్ క్రిష్ణ అద్వాని సారథ్యంలో ఏర్పడి, సాంస్కృతిక విలువల పరిరక్షణే ధ్యేయంగా రికార్డులను బద్దలు కొడుతూ అనేక రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉందని తెలిపారు. దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతావాదానికి కట్టుబడిన బిజెపి ప్రభుత్వం చివరిపంక్తిలో వ్యక్తికి సైతం తొలిపంక్తిలో ఉన్న వ్యక్తి పొందే ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ సిద్ధాంతాన్ని ఆచరణలో చూపించడం గొప్ప విషయమన్నారు. ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ ఎన్నికయ్యాక ప్రపంచంలోనే అగ్రగామిదేశంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు.జమ్మూ కాశ్మీరులో ఆర్టికల్ 37రద్దు,అయోధ్యలో బాలరాముడి అద్భుత మందిర నిర్మాణం,సిఏఏ,ఎన్ఆర్సి అమలు, పటిష్టమైన టాప్ 5వ ర్యాంకు ఆర్మీ ఏర్పాటులో ఏనలేని కృషి చేసిందన్నారు.

**పంటలకు రెండుతడులకు నీళ్ళివ్వాలి..**

ఎస్సారెస్పీ డి83, డి86 కాలువల ద్వారా జిల్లాకు రెండుతడులు సాగునీరు అందించాలని ప్రదీప్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు లక్షల ఎకరాలలో మొక్కజొన్న, వరి సాగుచేయడం జరిగిందన్నారు. నీళ్ళకోసం అధికారులను నిలదీస్తే, ఉన్నతాధికారులకు పైరవీలు చేసుకోవాలని సూచిస్తుండటం సిగ్గుచేటని విమర్శించారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని స్థానిక మంత్రి, ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి,నాయకులు తంగెడ రాజేశ్వరరావు,మేకల శ్రీనివాస్, పోల్సని సంపత్,ఈర్ల శంకర్,ఒల్లె తిరుపతి,రాజం మహంతకృష్ణ, కారెంగుల శ్రీనివాస్,మహేందర్ యాదవ్,కావేటి రాజగోపాల్, ఉప్పు కిరణ్,ముంజ రాజేందర్,ఎర్రోళ్ల శ్రీకాంత్,ఉప్పు హరీష్,గుడ్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామనవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని ఏప్రిల్ 06 (నినాదం న్యూస్):** పాలకుర్తి మండలంలోని బసంత్ నగర్, తక్కలపల్లి గ్రామాలలో ఘనంగా నిర్వహించిన శ్రీ రామనవమి వేడుకల్లో రామగుండం శాసనసభ్యులు శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో కూడిన ఈ వేడుకలు గ్రామస్థుల ఉత్సాహభరిత హాజరుతో విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరామ నవమి పురస్కరించుకొని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. "రాముని జీవితం మనకు ఆదర్శంగా మారాలని, ధర్మాన్ని కాపాడే విధంగా ప్రతి ఒక్కరూ నడవాలని" ఆయన ఉద్ఘాటించారు. నైతిక విలువలు, ధర్మం, నిజాయితీకి ప్రతీకగా శ్రీరాముడు నిలిచారని గుర్తుచేశారు. బసంత్ నగర్, తక్కలపల్లి గ్రామాల్లో నిర్వహించిన పల్లకీ సేవ, అన్నదాన కార్యక్రమాలు, మరియు సాంస్కృతిక ప్రదర్శనలు ప్రజల మనసులను హత్తుకున్నాయి. ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించిన గ్రామ ప్రజలకు, యువతకు ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రత్యేకంగా ఆయన మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పండుగలు సామాజిక సమైక్యతకు చిహ్నాలుగా నిలుస్తాయని, యువత పూర్వీకుల సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుతూ ముందుకు సాగాలనే సందేశం" ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళా సమాఖ్యలు భక్తులు భారీగా పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గోదావరిఖని ఏప్రిల్ 06 (నినాదం న్యూస్):** రామగుండం నియోజకవర్గంలోని బిజెపి పార్టీ ఆఫీస్ వద్ద బీజేపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది, ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మహావాది రామన్న బీజేపీ జెండ ఆవిష్కరించడం జరిగింది . తదంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ. బిజెపి పార్టీ అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్ కృష్ణ అద్వానీల నాయకత్వంలో 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ స్థాపించబడింది. అటల్ బిహారీ వాజ్‌పేయి భాజపా తొలి అధ్యక్షుడిగా నియమించబడ్డాడు. 1980లో ప్రారంభించిన బిజెపి పార్టీ దేశములోని సామాజిక సమరసత, సాంఘిక, సాంస్కృతిక విలువల పరిరక్షనే , దృఢమైన జాతీయరక్షణ ధ్యేయంగా మరియు ప్రతి పేద మధ్యతరగతి కుటుంబాలకు మరియు అట్టడుగు స్థాయి ప్రజలకు ప్రభుత్వ అందించే సంక్షేమ పలాలు అందాలని శ్యామాప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై నిర్మితమై,దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతావాదానికి కట్టుబడి, చివరి పంక్తిలో వ్యక్తికి తొలి పంక్తిలో ఉన్న వ్యక్తి పొందే ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ సిందతం ఆచరిస్తూ,అటల్, అద్వానీ తదితర అగ్రనేతల మార్గదర్శనంలో,అమిత్ షా , జేపీనాడ్డా గారి నాయకత్వంలో ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించి,నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రపంచంలో భరతమాతను విశ్వ గురువుగా నిలిపే యజ్ఞంలో భాగమైనది భారతీయ జనతా పార్టీ .దిన్ దయల్ ఉపాధ్యాయ సిద్ధాంతానికి అనుకూలంగా బిజెపి పార్టీ భారతదేశాన్ని శక్తివంతమైన, సౌభాగ్యకరమైన దేశంగా తీర్చిదిద్దడం, భారతదేశపు ఘనమైన ప్రాచీన సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడం, దేశాన్ని అభివృద్ధిపథంలోకి పయనింపజేయడం, ప్రపంచంలో భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్ది ప్రపంచశాంతి, అంతర్జాతీయ న్యాయంలో భారత పాత్రను పెంచడం మొదలగునవి బిజెపి పార్టీ బైలా లో ఉన్న కొన్ని విశాలమైన ఆశయాలు. అంతాకాకుండా దేశాన్ని శక్తివంతమైన ప్రజాస్వామిక రాజ్యంగా తీర్చిదిద్ది పౌరులందరికీ కుల, మత, లింగ భేదాలు లేకుండా రాజకీయ, ఆర్థిక, సాంఘిక న్యాయాన్ని, స్వేచ్ఛను కల్పించడం పార్టీ ఆశయాలుగా పెట్టుకుంది అన్నారు. జమ్ము కాశ్మీర్లో 37 ఆర్టికల్ రద్దు చేయడం గాని అయోధ్యలో రామ జన్మభూమి నిర్మించడం గాని సి ఏ ఎన్ ఆర్ సి బిల్లును తీసుకురావడంలో భారతదేశంలో సరిహద్దులో పటిష్టమైన ఆర్మీ ని తయారు చేయడంలో గాని, ఈరోజు ప్రపంచంలో భారత ఆర్మీ వ్యవస్థను టాప్ 5 లో ఉంచడంలో బిజెపి ఏనలేని కృషి చేయడం జరిగింది అన్నారు. నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే ఒక పటిష్టమైన దేశంగా తీర్చిదిద్దడమే కాకుండా ఈరోజు భారతదేశ ఆర్థిక వ్యవస్థ గత ప్రభుత్వాలు సాధించలేని విధంగా మెరుగుపడడం జరిగింది అన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు సోమారపు లావణ్య అరుణకుమార్ ,కాసిపేట శివాజీ, సుల్వా లక్ష్మీనారాయణ,పెద్దపల్లి రవీందర్, చంద్రశేఖర్ ,కోమల పురుషోత్తం,నవీన్ గౌడ్ పాల్గొన్నారు.


## పలు డివిజన్లలో బీజేపీ జెండా ఆవిష్కరణ



**8 ఇంక్లైన్ కాలనీ, (నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 8వ కాలనీలో 17,18 డివిజన్ లో బీజేపీ జెండా ఆవిష్కరణ చేసి స్వీట్స్ పంచి ఘనంగా సంబరాలు నిర్వహించారు అనంతరం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సులువ లక్ష్మి నర్సయ్య మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశాన్ని శరవేగంగా అభివృద్ధి బాటలో నడిపిస్తూ ఆర్థిక రంగంలో ప్రపంచ స్థాయిలో మూడవ స్థానానికి తీసుకుపోతున్నారని దేశ యువతలో నైపుణ్యాన్ని శాస్త్రీయతను పెంచుతు దేశాన్ని విశ్వగురు గా మార్చడంలో అహర్నిశలు పనిచేస్తు దేశాన్ని పట్టిపీడిస్తున్న అనేక ప్రధాన సమస్యలను ఆర్టికల్ 370 గానీ సిఏఏ గాని, వక్ఫ్ బిల్లు గాని, త్రిపుల్ తలాక్ గాని అయోధ్య శ్రీ రామ మందిరం నిర్మాణం లాంటి వాటిని సాహసోపేత నిర్ణయాలతో పరిష్కరించబడింది అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపుకి ప్రతీ కార్యకర్త పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ముకిరి రాజు మరియు మారేపెల్లి శ్రీనివాస్,ఆకుల శశి కుమార్ గోపగాని నవీన్,అనిల్ కుమార్,లింగం నాయక్,జంజర్ల శ్రీనివాస్,ఆకుల కుమార్, అంకం కుమార్,దూడపాక కుమార్,పోట్ల శశాంక్, బాధే క్రాంతి, లక్ష్మీనారాయణ,బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.


## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

- భక్తులతో కిటకిటలాడిన కళ్యాణ మండపాలు
- సీతారాముల కళ్యాణం తిలకించిన భక్తులు



**మంథని, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):** మంథని మండలంలో సీతారాముల కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ వేడుకలను తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కళ్యాణ వేడుకలను చూసి పునీతలయ్యారు . ఈ సందర్భంగా స్వామివారికి విశేషంగా అభిషేకం నిత్య పూజలు అర్చనలు హారతి మంత్రపుష్పంతో ప్రారంభించారు. మంథని పట్టణంలోని గోదావరి నది తీరమున గల సీతారామల ఆలయంలో సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవంనకు శాస్త్రోత్తంగా జరిపించారు. అలాగే పట్టణంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం, షిరిడి సాయిబాబా దేవాలయాల్లో కళ్యాణ మహోత్సవం చూడముచ్చటగా జరిగింది. మండలంలోని శ్రీ అయ్యప్ప స్వామిఆలయంలో, కన్నాలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, మైదుపల్లి, ఉప్పట్ల, విలోచవరం, శ్రీరామ నగర్ రామాలయంలో సూరయ్య పల్లి, ఖమ్మంపల్లి, రచ్చపల్లి తదితర గ్రామాల్లోని ఆలలయాల్లో శ్రీ సీతారాను చంద్రుల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిపించారు. కళ్యాణం అనంతరం అన్ని ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీల నిర్వాహకులు తెలిపారు,ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని సీతారాముల అక్షింతలతో దీవెనలు అందుకున్నారు. అనంతరం అన్నదాన. కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

**మంథని టౌన్ :** లోక కళ్యాణార్థం శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలను ఆదివారం మంథని పట్టణంలో కనుల



పండుగగా నిర్వహించారు. శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ వేడుకలకు తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి కళ్యాణ వేడుకలను చూసి పునీ తులయ్యారు. సీతరామల కళ్యాణం చైత్రశుద్ధ నవమి సందర్భంగా నిర్వహించే కల్యాణ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం ముహూర్త సమయానికి ప్రారంభమయ్యే కళ్యాణ వేడుకలు వేద పండితులు శాస్త్రృత్తంగా నిర్వహించారు. స్వామి వారికి విశేషంగా నిత్య పూజలు, అభిషేకం, అర్చనలు, హారతి, మంత్రపుష్పంతో ఉదయం 9-30 నుండి కళ్యాణ వేదికపై సీతారాముల కళ్యాణ వేడుకలకు నిర్వహించారు. మంథని పట్టణంలోని ల కోదండ రామాలయంలో, షిరిడి సాయి బాబా ఆలయంలో, శ్రీరామ్ నగర్‌లోని రామాలయంలో కళ్యాణ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులకు పానకం, వడపప్పు మహాప్రసాదంగా అందజేశారు.

# రాములోరి కల్యాణం.. ఇల్లంతకుంట వైభోగం







- **కలెక్టర్ పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాల సమర్పణ**
- **జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు**

**జమ్మికుంట, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగలా సాగింది. భద్రాచలం తర్వాత రెండవ అతిపెద్ద కళ్యాణ మహోత్సవం ఇల్లందకుంటలో జరుగుతుండడంతో జిల్లా నలుమూలల నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున కళ్యాణానికి తరలివచ్చారు. హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు పూలమాలలు సమర్పించారు. వేద మంత్రోచ్చారణ మధ్య ఇల్లంతకుంట దేవస్థానం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తదితరులు స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. దేవస్థానంలో ఈ నెల 4 నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు 16 వరకు కొనసాగ నున్నాయి. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాలతో జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తోంది. కళ్యాణం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా



అధికారులు ఏర్పాట్లు చేశారు. భక్తుల సౌకర్యార్థం షామియానాలు, చలువ పందిళ్ళు భారీకేడ్లు, కార్పెట్లు ఏర్పాటు చేశారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం, తాగునీటి వసతి కల్పించారు. స్వామి వారి కళ్యాణాన్ని జిల్లా వ్యాప్తంగా భక్తులు వీక్షించేందుకు లైవ్ టెలికాస్ట్ ఏర్పాటు చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. వివిధ మార్గాల ద్వారా కళ్యాణానికి హాజరయ్యే భక్తుల కోసం ఆరు ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ చేయించారు. సీసీ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మీ కిరణ్, ఆర్డీఓలు రమేష్, మహేష్ హుజరాబాద్ ఏసీపీ సిహెచ్ శ్రీనివాస్ జి, దేవస్థానం ఈవో కందుల సుధాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కమనీయం సీతారాముల కల్యాణం

- **పలు పూజ కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జ్ భీమ్ భరత్**

**చేవెళ్ల ఏప్రిల్06(నినాదం న్యూస్):** శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఆదివారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం కొమర బండ గ్రామంలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గం పామేన భీమ్ భరత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం షాబాద్ పట్టణంలో నీ శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్నారు. సర్దార్ నగర్ గ్రామంలో శ్రీ కోదండ రామ ఆంజనేయ స్వామి దేవస్థానము లో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.సీత రామ పురం గ్రామంలో రామాయలం దేవస్థానంలో ఘనంగా జరుగుతున్న రాముల వారి కళ్యాణా మహోత్సవం లో పాల్గొన్నారు. సీతారాముల ఆశీస్సులతో ప్రజలందరూ శుభసంతోషంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి గారు, టీ పి సి సి కార్యదర్శులు రామ్ రెడ్డి గారు, జిల్లా జనరల్ సెక్రటరీ భార్గవ్ రామ్ గారు , మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు నరసింహులు, చెన్నయ్య, మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య , సర్దార్ నగర్



మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ నర్సింలు , ,మేడి బావి బాలకృష్ణారెడ్డి యువజన కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిమండల అధ్యక్షులు సురేందర్ , మన్మర్రి మాజీ సర్పంచ్ సత్యం , సీనియర్ నాయకులు పురంపల్లి యాదయ్య సీనియర్ నాయకులు తొంట రామ్ చందర్ , అంతరం మాజీ సర్పంచ్ బుచ్చాన్న , వార్డ్ మెంబర్ రాములు , దర్శన్ , నందు , వెను , కిరణ్ , చేవెళ్ళ మహిళా కాంగ్రెస్ ఏ బ్లాక్ వైస్ ప్రెసిడెంట్ అశ్విని , , బోడం పాడు గ్రామ అధ్యక్షులు నవీన్ , సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు....

# ముదిరాజ్‌లను బీసీఏలోకి మార్చాలి

- **రేవంత్ ప్రభుత్వానికి ముదిరాజ్‌ల డిమాండ్**

**కొడంగల్, ఏప్రిల్ 06 (నినాదం న్యూస్) :** దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ముదిరాజ్ కమ్యూనిటీని బిసి-ఏ కి మార్చాలని ఆసంఘం రాష్ట్ర నాయకులు జగన్మోహన్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం కోడంగల్ మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజ్ లను బిసి ఏ కి మార్చుతామని వాగ్ధానం చేశారని, ఇచ్చిన హామీని త్వరగా అమలు చేయాలని అన్నారు. త్వరలో కొడంగల్ లో భారీఎత్తున ముదిరాజ్ ల బహిరంగ సమావేశం ఏర్పాటు చేసి, ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి ని ఆహ్వానిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కూరవెంకటయ్య, న్యాయవాది వెంకటయ్య, కోట్ల మైపాల్, మాటూరు హన్మంతు, శేఖర్, జయకృష్ణ, గోపాల్, నెల్లి రాములు తదితరులు పాల్గొన్నారు. ధీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ముదిరాజ్ కమ్యూనిటీని బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చే ప్రతిపాదనను వెంటనే అమలు చేయాలని కొడంగల్ మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముదిరాజ్ సంఘ రాష్ట్ర నాయకులు జగన్ మోహన్ ముదిరాజ్ గారు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారులి. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముదిరాజులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఇందుకు సంబంధించి త్వరలో కొడంగల్ నియోజకవర్గంలో పెద్దఎత్తున ముదిరాజుల భహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఇందుకు ముఖ్య అతిథితులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఆహ్వానిస్తామని వారు ఒప్పుకోకుంటే ప్రతిపక్ష నాయకులను ఆహ్వానించి పెద్దఎత్తున ముదిరాజుల సభ నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల ముదిరాజ్ సంఘ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారులి

NINADAM CINEMA

## బెటర్ అవుట్‌పుట్ కోసం అవన్నీ సహజంగా జరుగుతాయి..

సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా బొమ్మరిల్లు భాస్కర్ రూపొందించిన చిత్రం 'జాక్' వైష్ణవి చైతన్య కథానాయిక. ఇందులో హీరోయిన్‌గా మొదట పూజా హెగ్డేను అనుకున్నట్లు వస్తోన్న వార్తలపై తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో సిద్ధూ జొన్నలగడ్డ స్పందించారు. సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా బొమ్మరిల్లు భాస్కర్ రూపొందించిన చిత్రం 'జాక్' వైష్ణవి చైతన్య కథానాయిక. ఇందులో హీరోయిన్‌గా మొదట పూజా హెగ్డేను అనుకున్నట్లు వస్తోన్న వార్తలపై తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో సిద్ధూ జొన్నలగడ్డ స్పందించారు. ఆ వార్తలో నిజం లేదని స్పష్టం చేశారు. పూజాహెగ్డేను తీసుకోవాలనే ఆలోచన ఏమాత్రం లేదని చెప్పారు. తొలుత వైష్ణవి చైతన్య పేరేనని చెప్పారు. అంతే కాదు మరో విషయం గురించి కూడా క్లారిటీ ఇచ్చారు సిద్ధూ. దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్, సిద్ధూల మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ వచ్చాయన్న వార్తలపై కూడా మాట్లాడారు. సినిమాల విషయంలో అలాంటివి సహజం అన్నారు.'మా ఇద్దరి మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ తలెత్తిన మాట వాస్తవమే. మేము సినిమా కోసమే కొట్టుకున్నాం. తీవ్రంగా చర్చించుకున్నాం. సినిమా అన్నాక ఇలాంటివి సహజం.



# నిర్మాత మాటల్ని తప్పుపడుతున్న నెటిజన్స్

బాలీవుడ్‌లో కథానాయిక శ్రద్ధాకపూర్ ఇటీవల 'స్త్రీ 2'తో హిట్ అందుకున్నారు. ఈ సినిమాలో ఆమెను కథానాయికగా ఎంచుకోవడంపై దర్శకుడు అమర్ కౌశిక్ స్పందించారు. ఈ సినిమాలో ఆమెను కథానాయికగా ఎంచుకోవడంపై దర్శకుడు అమర్ కౌశిక్ స్పందించారు. 'స్త్రీ'2 సినిమా ప్లాన్ చేశాక కథానాయికగా ఎవరిని తీసుకుంటే బాగుంటుందా అని మేము ఎంతగానో ఆలోచించాం. అలాంటి సమయంలో శ్రద్ధా కపూర్ పేరును ప్రతిపాదించారు నిర్మాత దినేశ్ విజయ్. కాబట్టి ఆ క్రెడిట్ పూర్తిగా ఆయనకే దక్కుతుంది. ఆ పాత్ర కోసం ఆమెను ఎంచుకోవడానికి గల కారణాన్ని కూడా నాతో చెప్పారు. ఓసారి శ్రద్ధాకపూర్, దినేశ్ ఒకే ఫ్లైట్‌లో ప్రయాణించారు. చాలా సేపు సరదాగా మాట్లాడుకున్నారట. ఆమె అచ్చం దెయ్యంలా నవ్వుతుందని.. అందువల్ల ఈ పాత్రకు తను అయితే పూర్తి న్యాయం చేయగలదని ఆయన నాతో చెప్పారు" అని అమర్ కౌశిక్ అన్నారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. నిర్మాత తీరును శ్రద్ధా కపూర్ అభిమానులు తప్పుపడుతు న్నారు. ఆమెను హీరోయిన్‌గా పెట్టి మీరు డబ్బులు సంపాదించుకుని ఈ విధంగా మాట్లాడటం ఏమీ బాగోలేదని కామెంట్స్ చేస్తున్నారు.



# అభిమానులకు బంపర్ ఆఫర్



నాటకరంగంలో బాల బాలికల ప్రతిభను పెంపొందించేందుకు తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ సహకారంతో.. ప్రముఖ నటనా శిక్షణ సంస్థ 'నిశుంబితా స్కూల్ ఆఫ్ డ్రామా' హైదరాబాద్ లో మొట్టమొదటిసారిగా అంతర్జాతీయ బాలల నాటక ఉత్సవాన్ని నిర్వహించబోతోంది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా హీరోయిన్ ఫరియా అబ్దుల్లా ప్రముఖ నటుడు అనీష్ కురువిల్ల డైరెక్టర్లు వినయ్ వర్మ వెంకట్ గౌడ, రచయిత ఆకెళ్ళ శివ ప్రసాద్ హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో కోల్ కతా, భోపాల్, కేరళ ప్రాంతాల నుంచే కాకుండా నేపాల్, జపాన్ తదితర దేశాల్లోని కళాకారులు, నాటక బృందాలు సైతం పాల్గొంటున్నాయి. అయితే ఫరియాను కలుసుకోవాలనుకునే వారికి ఇది బంపర్ ఆఫర్ అని చెప్పవచ్చు. రవీంద్రభారతి ఆడిటోరియంలో ఏప్రిల్ 7 నుంచి 9 వరకు ఈ కార్యక్రమం జరగనుండగా.. థియేటర్, స్టోరీ టెల్లింగ్, నాటక ప్రదర్శనలతో చిన్నారులను అలరించే ఓ అద్భుతమైన వేదికను అందించేందుకు నిర్వాహకులు సంసిద్ధమయ్యారు. కొత్తతరం కళాకారుల్లో సృజనాత్మకత, సాంస్కృతిక విలువలను పెంపొందించే ఈ వేదికపై వీక్షకులను మంత్రముగ్ధులను చేసే నాటకాలు ప్రదర్శితం కానున్నాయి. నాటక ప్రదర్శన కళలను ప్రోత్సహించడంలో ఎల్లప్పుడూ ముందుండే నిశుంబితా స్కూల్ ఆఫ్ డ్రామా ఈ ఈవెంట్ ను మరింత విజయవంతం చేసేందుకు తనవంతు కృషి చేస్తోంది. 'స్వీయ వ్యక్తీకరణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడం, కళలపై పట్టు సాధించడానికి నాటక రంగం ఓ శక్తివంతమైన సాధనం. విభిన్న సంస్కృతుల నుంచి యువ కళాకారులను ఓ చోట చేర్చడం ద్వారా కొత్తతరం నాటక ప్రేమికులను ప్రోత్సహించాలని భావిస్తున్నాం.' అని నిర్వాహక బృందం ప్రతినిధి దేవికాదాస్ పేర్కొన్నారు.




## ఓదెల 2 ట్రైలర్‌పై క్రేజీ అప్డేట్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ తమన్నా భాటియా కీలక పాత్ర చేసిన సినిమా ఓదెల 2 ఈ సినిమా రిలీజ్ సమయం దగ్గర పడుతుంది. ఇలాంటి నేపథ్యంలోనే ఓదెల 2 సినిమా నుంచి రోజుకు అప్డేట్ వదులుతోంది చిత్ర బృందం. అయితే తాజాగా ఓదెల 2 సినిమా నుంచి మరో కొత్త అప్డేట్ వచ్చింది. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ చేయబోతున్నట్లు ప్రకటించింది చిత్ర బృందం. ఏప్రిల్ 8వ తేదీ అంటే మంగళవారం రోజున మధ్యాహ్నం 3 గంటల సమయానికి ఓదెల 2 సినిమా ట్రైలర్ రిలీజ్ చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటన చేసింది చిత్ర బృందం. ముంబైలోని బాంద్రా వెస్ట్ సమీపంలో ఉన్న గెలాక్సీ థియేటర్ లో ఈ ట్రైలర్ ఈవెంట్ జరగనుందని వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రైలర్ లాంచ్ చేయనున్నారు. ఇక ఈ ఈవెంట్ కు హీరోయిన్ తమన్నాతో పాటు చిత్ర బృంద సభ్యులు కూడా హాజరు కాబోతున్నట్లు తాజాగా ఓ పోస్టర్ ద్వారా ప్రకటన చేశారు. ఇది ఇలా ఉండగా హీరోయిన్ తమన్నా ప్రధాన పాత్ర లో కనిపిస్తున్న ఓదెల 2 సినిమాను అశోక్ తేజ డైరెక్ట్ చేస్తున్నాడు. అలాగే హెబ్బా పటేల్, వశిష్ట ఎం సింహ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఓదెల మొదటి భాగం సక్సెస్ కావడంతో... పార్ట్ 2 చేస్తున్నారు. ఇక ఓదెల 2 సినిమా ఏప్రిల్ 17వ తేదీన థియేటర్లలో గ్రాండ్ గా రిలీజ్ కానుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741